

ఖర్చులు తగ్గించుకొనేందుకు-
సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి







వర్షాధారపు వేరుశనగ పంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం

ఏ పంటకైనా ఎరువుల వాడకం ద్వారా ఒక క్వింటాలు దిగుబడి కయ్యే ఖర్చును తగ్గించవచ్చు వర్షాధారపు వేరుశనగకు, సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన ఒక క్వింటాలు వేరుశనగ పండించటానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది

వర్షాధారపు వేరుశనగ	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు 520/-లు	రు 680/-లు
ఎకరానికి దిగుబడి	3 క్వింటాళ్లు	6 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు 173/-లు	రు 113/-లు

పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి ఎరువుల వాడకంద్వారా పైరు బెట్ట పరిస్థితులను కూడా చాలావరకు తట్టుకొని, ఆశించిన ఫలితాన్ని యిస్తుంది

వర్షాధారపు వేరుశనగకు అనువైన ఎరువు విజయ్ 14-28-14 ఎకరానికి 45 కిలోల విజయ్ 14-28-14 ను 10 కిలోల మ్యురేట్ ఆఫ్ పొటాష్‌తో కలిపి దుక్కిలో విత్తేటప్పుడు విత్తనానికి 5 సెం మీ లోతుగాను, 5 సెం.మీ. ప్రక్కగాను వేయండి

ఇంకా వివరాలకు ఈ క్రింది చిరునామా నుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు
లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాద్-500 028

VIJAY
MADRAS FERTILIZERS



పైర్ల సరియైన పోషణకు విజయ్

విజయ్ 14-28-14 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	14
భాస్వరం	28
పొటాష్	14
నింపుడు పదార్థం (మెత్తటి ఇసుక లేదా డొలమైట్)	11.5

HTM-MFL-2771



ముఖచిత్రం

28.5.82 సంచికపై శాంతికృష్ణ ముఖచిత్రం భారతీయ సంస్కృతికి అద్దం పడుతూ సహజ సిద్ధమైన అందాలతో పత్రికకు, అనూహ్యమైన వింత శోభను చేకూర్చింది.

బచ్చు వీర్రాజు (రాజమండ్రి)

* * *

28.5.82 ముఖచిత్రం శాంతికృష్ణతో వెలువడిన మీ పత్రిక, నిజంగా చాలా బాగుంది. ముఖచిత్రం నిండుగా అందంగా ఉంది.

బి. ఎస్.ఆర్. మూర్తి (భువనేశ్వర్)

* * *

28.5.82 సంచిక ముఖచిత్రం శాంతికృష్ణ, ఆంధ్రుల ఆడపడుచులా ఎంతో ముగ్ధమనోహరంగా చాలా కలర్‌ఫుల్‌గా ఉంది.

ఎం. స్వప్న, చిన్నా, శ్రీదేవి (కొయ్యలగూడెం)

సీరియల్స్

శాంతికృష్ణ ముఖచిత్రంతో వెలువడ్డ 28 మే వారపత్రికలో 'తార' ముగింపు రమ్యంగా ఉంది. మా మనసులలో చెరగని ముద్ర వేసింది. రచయిత్రి 'తార పాత్రను మలచిన తీరు ప్రశంసనీయంగా ఉంది. రచయిత్రికి మా ధన్యవాదాలు.

సి. అరుణకుమారి, నాగేశ్వరరావు (కాశీబుగ్గ)

* * *

తార సీరియల్ ముగింపు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. రచయిత్రి నిజంగా చక్కని మలుపులతో పాత్రలకు జీవం పోశారు. రచయిత్రి హజరా గారికి మా అభినందనలు.

ఎం. పద్మావతి, ఎం. సాయిగణేష్, పి. వి. వరలక్ష్మి (సంపర)

* * *

'తార' సీరియల్ అత్యంతాసక్తిదాయకంగా చైతన్య ప్రవంతిలా, గంభీరంగా సాగిందనటం అత్యుక్తి కానేరదు. సమాజంలో జరిగే అవినీతిని, అరాచకాన్ని, 'కూకటి వేళ్లతో కూలద్రోసి, సామాజిక స్పృహ కల్గింపజేసే కమనీయమైన భావాలతో భాసించే వెంకట్‌ని మరువలేని మహనీయమైన మనిషిగా కాదు ... కాదు. మనిషిగా మలచటంలో శ్రీమతి హజరాగారు కృతకృత్యులయ్యారు. ఇకపోతే తార ఆయన మనోజ్ఞమైన భావాలకి ఆశయాలకి తగ్గ అర్ధాంగి. తార అస్తమయంతో గుండెల్లో విషాదం గూడు కట్టుకున్నా ముగింపు ముచ్చటగా ఉంది.

జి. విశ్వనాథం (ధనుపురం)

* * *

'తార' సీరియల్ ఆది నుండి అంతం వరకు చాల ఆసక్తిదాయకంగా ఉన్నది. రచయిత్రి శ్రీమతి హజరాగారికి మా అభినందనలు. మనసుకథ చాలా ఇంటరెస్ట్‌గా సాగుతోంది.

డి. పద్మ, విజయ, శేషు, తేజో (జమీగొల్వేపల్లి)

* * *

ముఖచిత్రం నటి 'శాంతికృష్ణ' (28 5.82) చాలా బాగుంది. ఈ సంచికతో సమాప్తమైన తార సీరియల్ నవలని ఎంతో ఉదాత్తంగా చిత్రీకరించారు. రచయిత్రి ముగింపు కూడా చక్కగా చేశారు ఏడడుగులు సీరియల్ చక్కగా నడుస్తోంది.

టి. ఎస్. చలపతిరావు (లక్నో)

* * *

28 5.82 పత్రిక యందు తార సీరియల్ ముగింపు చేసిన తీరు ఎంతో ఆసక్తిదాయకం.

పులపర్తి శ్రీరంగ (మొగల్తూరు)

మనసుకథ, ఏడడుగులు సీరియల్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి 28.5.82 సంచిక నటి శాంతికృష్ణ ముఖ చిత్రం చాలా నిండుగా ఆకర్షణీయంగా ఉంది.

వి. లక్ష్మి (కల్హారు)

* *

ఈ వారంతో ముగించిన తార సీరియల్ మమ్మల్నెంతో ఆకట్టుకున్నది వెంకట్ చనిపోయిన తరువాత ఆ ఉద్యమ నాయకత్వం తార వహించినట్లు కథ మలిచినచో ఇంకా రసవత్తరంగా ఉండేది. మొదట్లో వెంకట్‌తోపాటు తార కూడా కమ్యూనిస్టు పార్టీ మీటింగులకు వెళ్లినట్లు వ్రాశారు. కావున ఆ విధంగా తారను నాయకురాలినిగా చేస్తే బాగుండేదని నా అభిప్రాయం.

పోగుల పాండురంగారావు (వల్లభరావుపాలెం)

* * *

28.5 82 నాటి సంచిక శాంతికృష్ణ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక చూడ ముచ్చటగా ఉంది. 'ఏడడుగులు' సీరియల్ చాలా సస్పెన్సుగా సాగుతోంది. 'తార సీరియల్ ముగింపు చాలా బాగుంది.

వేదాల వెంకటరమణాచార్యులు, మూర్తి, శ్రీను, ప్రసాద్ (శ్రీకాకుళం)

* * *

మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వెలువడిన 'తార సీరియల్ ముగింపు ఊహించలేనంత బావుంది. రచయిత్రి శ్రీమతి హజారా గారికి వందనాలు.

డి. వెంకటరమణమూర్తి (ఇచ్ఛాపురం)

* * *

ఈ వారంతో ముగిసిన 'తార' మమ్మల నిరుత్సాహపరచింది. ఇంకా ఉంటే బాగుండుననిపించింది. ఎన్ని కష్టాలు, ఒడిదుడుకులు ఎదురైనా తన భర్త ఆదర్శాలనే తను కూడ విడవకుండా కడవరకూ నెరవేర్చి మా హృదయాకాశంలో 'తార'గా చిరస్థాయిగా నిలిచిపోయింది. రచయిత్రికి అభినందనలు.

ఎస్. ఇందుముఖి (హైదరాబాద్)

* * *

తార సీరియల్ ముగింపు అతి సహజంగా ఉంది. విప్లవ జ్యోతి వెంకట్‌ని కలుసుకోడానికి త్యాగ స్వరూపిణి తారాదేవి తారా పథానికి ఎగిరిపోయి శాశ్వతమయిన తారగా మెరుస్తూంది. శ్రీమతి హజరా స్వానుభవాన్ని తమ అద్భుత శైలితో మేళవించి మన మనస్సుమీద చెరగని ముద్ర వేశారు

ఆకెళ్ల సుబ్బారావు (కందికుప్ప)

* * *

తార సీరియల్ ముగింపు బాగున్నది. రచయిత్రి శ్రీమతి హజరా గారికి నా అభినందనలు ఏడడుగులు బాగా ఆకట్టుకుంటూంది.

మీర్జా నల్లపరాజు, బాలసరస్వతి (తుని)

(74 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 1972]
శుక్రవారం : 25-6-'82
దుందుభినామ సం. ఆషాఢ శు. చవితి
సంపుటము 75 సంచిక 42
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు 85 80
ఆరు మాసాల చందా రు. 42-90
విడి ప్రతి వెల రు 1-50
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 00


విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి రాధిక
(ఫొటో : వి. సత్యమూర్తి)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :



సీరియల్

హృదయగీతి

"విశాలి"

(గత సంచిక తరువాయి)

డాక్టరు రాజుగారి దగ్గరికి వచ్చిన ఏ పిల్లవాడు మరణించలేదన్న మాటని అబద్ధం చేస్తూ నర్సింగుహోములో చేర్చిన మూడో రోజున ఆ పిల్లవాడు భగవంతుడు దగ్గరకి వెళ్ళిపోయాడు.

వాళ్ళిద్దరూ కళ్ళ రోదించడం తప్ప వేరే ఏమీ చెయ్యలేక పోయారు. ఎంతగా మానవత ఎదిగినా, ఎంతగా నాగరికత వికసించినా, ఎంతగా విజ్ఞానం అభివృద్ధి చెందినా మా బాబుకి మరణం తప్పలేదే! డాక్టరుని బిడ్డని వాడిని బ్రతికించుకోలేక పోయానే అని ఏడ్చింది మాలిని. రోజులు గడుస్తున్నకొద్దీ బాబు మరణాన్ని మరువాలని చూసినా రంగనాథ్‌లోని బెంగని పోగొట్టటం చాలా కష్టమయింది ఆఖరికి సుశీలమ్మే అంది "ఒక పిల్లవాడు పోయేడని బెంగపడకయ్యా. మీ రిద్దరూ బాగున్నారు, అదిగో మాలినిని చూడు, అది పురుడు అయ్యి మామూలు మనిషయింది. అదిచాలదు మీరు బాగున్నారు కనుక పిల్లలకేం లోటువదులే. మీ రిద్దరూ ఆనందంగా ఉండండి నాకంతే చాలు." రంగనాథ్ తలూపేడేగానీ మానసికంగా బాగా దెబ్బతిన్నాడు. అసలే నెమ్మదైన మనిషి. దీనితోపాటు బాబు పోయిన బెంగతో మరీ నెమ్మదిగా అయ్యేడు. మాలినికి రంగనాథ్‌ని మామూలు మనిషిని చెయ్యటం ప్రథమ కర్తవ్యం అయింది. దాంతో బాబు పోయిన దుఃఖాన్ని కడుపులో అడుగుకి తోసేసుకుని ఎక్కువసేపు భర్తతోటే ఉంటూ ఒంటరిగా ఆట్టేసేపు ఉంచకుండా చూసుకుంటోంది.

లలిత భర్తకి తిరుచ్చీకి అయిందని వెళ్ళిపోతున్నానని చెప్పడానికని వచ్చింది. కూడా లలిత పిల్లలిద్దరూ వచ్చారు. చంటిపిల్లలిద్దరూ రంగనాథ్ ఒళ్ళో కూర్చుని అతని జేబులోని పెన్ను లాక్కుని, కళ్ళజోడు తీసుకొని ఒకటే హడావుడి. లలిత వచ్చివెళ్ళాక రంగనాథ్ "లావణ్య పాప ఎదిగి వుంటుంది కదూ!" అన్నాడు.

"ఊ..." అన్న మాలిని లావణ్య ఏం చేస్తోందోను, కృష్ణ మారాడో లేదోనని ఆలోచిస్తూ కూర్చుంది.

"లావణ్య మాట ఎత్తేసరికి ఆలోచనలో పడ్డావేమిటి?"

జరిగిన కథ — 6 : శోభనం రాత్రే భర్త రంగనాథ్ మూర్ఛ రోగగ్రస్తుడని గ్రహిస్తుంది డాక్టర్ మాలిని. తండ్రికి తెలియనివ్వక ట్రీట్‌మెంట్ కోసం అతనిని కలకత్తా తీసుకెళ్తుంది. రంగనాథ్‌కి వైవాహిక జీవితం పనికిరాదన్న డాక్టర్ ముఖర్జీ సలహాను తల్లిదండ్రులు త్రోసి పుచ్చారని ముఖర్జీ ద్వారానే తెలుస్తుంది రంగనాథ్, మాలినిలకు. స్నేహితురాలు వనజద్వారా డాక్టరు రుక్మిణికి అసిస్టెంటు కావాలని తెలుసుకొంటుంది మాలిని. మద్రాసులో ఉద్యోగం చేస్తూ భర్తకు మూర్ఛవ్యాధి ట్రీట్‌మెంట్ యిప్పిస్తూంటుంది. మామగారు కూడా ఆమె చేసే ప్రయత్నానికి సహకరిస్తుంటాడు. లావణ్య తల్లి కావడం ఇష్టంలేని కృష్ణ, అతని తల్లి ఆమెచే మాత్రలు మింగిస్తున్నారని మాలినికి ఉత్తరం ద్వారా తెలుస్తుంది. మాలినికి కొడుకు పుడతాడు. వాడికీ తండ్రిలాగే ఫిట్సు వస్తాయి. డా. రాజు నర్సింగ్ హోంలో చేరిస్తారు.

"అబ్బే ఏంలేదు ఒక్కారిగా పాపతో ఏం తిప్పలు పడుతోందోనని."

"దానికేంటి వాళ్ళింటిలో పనివాళ్ళు చాలానే ఉంటారు. లావణ్యకి పనివాళ్ళ చేత పని చేయించటం బాగావచ్చును కలకత్తాలో పనివాళ్ళందర్నీ అదే దారిలో పెడుతుంది తెలుసా?"

"టెలిగ్రామ్" అన్న కేకవిని మాలిని వెళ్ళింది. తండ్రికి జబ్బుచేసిందని ఆయ్య ఇచ్చిన టెలిగ్రాము బెంగగా భర్తచేతికిచ్చింది. "భయపడకు ఏమీ అవదు. మనం వెళ్దాం" అంటూ ధైర్యం చెప్పేడు మాలిని ఆశ్చర్యపోయింది ఇన్ని రోజులయి బాబు పోయినందుకు భర్తకి తను ఓదార్చాల్సివస్తే, ఇప్పుడు తనని భర్త ఓదారుస్తున్నాడు.

అత్తగారూ మావగారు సరేనన్నారు. రంగనాథ్, మాలినీ కల్సి విశాఖపట్నంకి వెళ్ళారు తండ్రిని కె. జి. హెచ్. లోనే చేర్చారు. ముసలితనం వల్ల వచ్చిన స్ట్రోకు. అంతేను. బాగా నిమ్మళంగా ఉండేటంత వరకూ కూడా ఉన్నారు. రాధ చదువు నిమిత్తమై అక్కడే వుంది. శ్యామలకి పెళ్ళి నిశ్చయం అయినందువల్ల మాలిని ఆగిపోయింది పెళ్ళి అయ్యాక రంగనాథ్ మాలిని మద్రాసుకి వచ్చేసేరు. రాధ తన తండ్రిని బాగా చూసుకుంటుందని మాలినికి నమ్మకం ఉన్నందున ధైర్యంగా తండ్రిని వదిలి మద్రాసుకి బయల్దేరింది.

19

శ్యామల భర్త రమేష్‌కి మద్రాసులో ఫ్యాక్టరీలో పని అయిందని, వాళ్ళకి ఇల్లు కావాలనీ వ్రాసిన ఉత్తరం మావగారి చేతికిచ్చింది మాలిని. వాళ్ళున్న ఆ యింటికి కొ

మేడంతా వేసేరు. తోటలో వున్న చిన్న అవుట్ హౌస్‌కి వంటిల్లు కట్టేరు. పిల్లల్ని చాలా మందిని కంటె కొడుకూ కోడలికి పెద్ద యింటిని పూర్తిగా ఇచ్చేసి, తామిద్దరూ ధర్మశాలలాగా అందులో ఉంటామని ఎప్పుడూ వేళాకోళం చేసే మావగార్కి ఆ అవుట్ హౌస్‌లో వేరే వాళ్ళని అద్దెకుంచమని అడిగే ధైర్యం మాలినికి లేదు కాని హడావుడి మనిషయిన శ్యామల వస్తే ఇంటలోని ఈ నిశ్శబ్దం తగ్గుతుందన్న ఆశ వుంది.

కోడలి ఉద్దేశం పసిగట్టినట్టు మావగారు "మన చిన్న యింటిలో ఉండమందాం సరేనా" అన్నారు.

శ్యామలా రమేష్ వచ్చి ఆ చిన్న ఇంటిలో కాపురం పెట్టేరు. రమేష్ అద్దె యిచ్చి తీరుతానని పట్టుబట్టి నెలనెలా రెండు వందలు బ్యాంకులో మాలిని పేర కట్టుతా నంటూ అడ్వాన్సుగా రెండు వందలు కట్టేసాడు.

శ్యామల రమేష్‌ల రాకతో ఇల్లు కొత్త హడావుడిగా ఉంది. బావగారితో కబుర్లు



చెప్పుకుండేది. మాలినికి కాని తోడు. ఈ మధ్యకాలం లావణ్య దగ్గర్నుంచేం ఉత్తరం లేదన్న దిగులు సుశీలమ్మనీ మాలినిని పీడిస్తూనే ఉంది రంగనాధ్‌కి తెలవకూడదని ఇద్దరూ దాన్ని గురించి చర్చించుకోనే లేదు రంగనాధ్ తనంతట తానుగానే లావణ్య గురించి ఎత్తినా 'అసలే అది తీరిక లేకుండా తిరుగుతుంది. దానికి సాయం ఒక పిల్లి. ఉత్తరాలు కూడా వ్రాస్తుందా' అంటూ ఆ మాటని మరో ప్రక్కకి దారి తప్పించేవారు.

సుశీలమ్మకి అన్ని ఏళ్ళు ఉన్న కలకత్తాని చూడలేకపోతే పుట్టింటికి వెళ్ళిన క్రొత్త కోడలు లాగా బెంగ పెట్టుకుంటుందని రాజేశ్వర్ వేళాకోళం చేస్తుంటే రంగనాధ్ "నాన్న అమ్మ కల్సి ఈసారి నవరాత్రులకి వెళ్ళిరండి. పూజా చూసినట్టూ ఉంటుంది ఫ్రెండ్సుని చూసినట్టూ ఉంటుంది ఛటర్జీ అంకుల్ ఇంట్లో ఉండి అందర్నీ చూడండి" అన్నాడు.

"నువ్వు ఒక్కడివే అవుతావు"

"ఒక్కడివే ఎలా అవుతాను పొద్దున్న నా రీడర్సుంటారు కదా. మాలినీ రమేష్ వచ్చేంతవరకూ శ్యామల కబుర్లకి ఉంటుంది మీరు వెళ్ళిరండి" అన్న రంగనాధ్ మాటలకి సరేనని దుర్గా పూజలు చూడ్డానికని పెద్ద వాళ్ళిద్దరూ వెళ్ళారు.

శ్యామలకి పుట్టబోయే వాడు బాబా పాపా అని రమేష్‌తో తర్కించి తర్కించి బావగార్ని నలాకి వచ్చింది.

"ఏం మరదలు పిల్లా పెళ్ళి యూనివర్సిటీకి పిల్లాడితో బయటకి వెళ్ళావేమిటి" అని వేళాకోళంగా అనేసరికి "చూసారా చూసారా బావగారుకూడా పిల్లాడు అన్నారు పిల్లాడు వెవ్వే" అంటూ రమేష్‌ని వెక్కిరించింది శ్యామల.

డ్యూటీ నుంచి వచ్చిన మాలిని అదిచూసి నవ్వుకుంటూ లోపలికి వచ్చింది టెలిఫోను అదేపనిగా మ్రోగటంతో వెళ్ళి తీసి హాలో అంది. బెంగుళూరు నుంచి. లావణ్య పోయిందని వెంటనే రమ్మనీను. మాలినికి కాళ్ళలోని సత్తువంతా ఎక్కడికో పోయింది అత్తగారూ మావగారూ ఇంట్లో లేరు ఇంకా కలకత్తాకి చేరి ఉండరు ఎలాగా ఈ కబురు వాళ్ళకి అందచెయ్యటం? భర్తతో ఇది ఎలా చెప్పటం అంటూ సోఫాలో కూలబడింది.

శ్యామలకి మాలినిని చూడగానే అర్థమయింది మెల్లగా ప్రశ్నలడిగి కనుక్కుంది రంగనాధ్ వింటూ కొయ్యబారిపోయాడు.

'హార్ట్ అటాకేమోను' అన్నాడు, మనం వెళదాం అన్నాడు. అంతలోనే తలకాయ పట్టుకుని దిగాలుగా కూర్చుండి పోయాడు. శ్యామలా రమేష్ కల్సి చకచకా పనులు చేసేసారు. డ్రయివరు ఇంటికి మనిషిని పంపేరు కారుని తీసుకెళ్ళి గాలి, పెట్రోలు అన్నీ చెక్ చేయించారు ఇంటిలో శ్యామల అక్కకీ బావకీ చిన్న సూటుకేసులో బట్టలు, బావ మందులు, అక్క మెడిసిన్ చెస్టు అన్నీ కారులో సర్దింది.

ఛటర్జీగారి అడ్రసు తీసుకుని సుశీలమ్మకి రాజేశ్వర్‌కి ఫోనోగ్రాము ఇప్పించింది. బెంగుళూరుకి వీళ్ళు వస్తున్నారని మెసేజ్ ఇచ్చింది.

రంగనాధ్ మాలిని దిగులుతో కారు ఎక్కారు జాగ్రత్తగా తోలితే తెల్లవారుతూంటే బెంగుళూరు చేరుకుంటారు కలకత్తాకి మెసేజ్ అందితే వాళ్ళు దిగిన వెంటనే ఫ్లైట్ ఏదైనా ఉంటే అంగలో బెంగుళూరు వచ్చునని ముందు జాగ్రత్తతో శ్యామల కలకత్తాకి వెంటనే మెసేజ్ ఇప్పించింది.

వీళ్ళు లావణ్య ఇంటికి చేరారు లావణ్య శవం మధ్య హాలో ఉంది మాలినికి చూస్తూనే తెలిసిపోయింది బలవంతపు చావని వాళ్ళెం దాన్ని గురించి అనటం లేదు తామగా ఎందుకనాలి అనుకుంటూ కూర్చుండి పోయింది కృష్ణ చాలా దుఃఖంలో ఉన్నట్టు నటిస్తున్నాడు కృష్ణ తల్లి ప్రక్కనే మరో అమ్మాయుంది ఎవరో తెలియదు లావణ్య పిల్లాడిని ఎత్తుకుని నిలబడింది రంగనాధ్ లావణ్యని చూస్తూనే కొయ్యబారిపోయాడు.

లావణ్యంటే ఇంట్లో అందరికీ అతి ప్రేమ చిన్న ఫేమిలీ దాంతో అన్నా చెల్లెళ్ళు కూడా కలిసి మెలిసి బాగా అతుక్కుపోయేరు ఇలాంటి కష్టాలు వస్తే రంగనాధ్ ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయమే మాలినికి గుర్తుకి రాలేదు అన్నాచెల్లెళ్ళు. చెల్లెలు పోతే తల్లిదండ్రీ ఊర్లో లేనప్పుడు రావటం తన కనీస ధర్మం అనే వచ్చింది

కృష్ణకి ఎంత త్వరగా శవాన్ని తీసేసి వీళ్ళని పంపేస్తామా అనే ఉందికానీ అక్కడ మాలిని కాస్త పట్టుబట్టింది మధ్యాహ్నం లోగా అత్తగారు మావగారు రాకపోతే తప్పని

చూశాం అంది. రంగనాధ్ లావణ్యా పక్క నుంచి లేవనేలేదు. చెల్లెలి ముఖంలోకి చూస్తూ కూరుండి పోయాడు తెలివిగా ఉన్నాడా మూర్ఛపోయాడా అనంత అనుమానం కలిగేటట్లుగా బొమ్మలా కూర్చుండి పోయాడు

మధ్యాహ్నానికి సుశీలమ్మా, రాజేశ్వర్ వచ్చారు. వాళిద్దరూ పైకి ఏడవలేదు కాని లోపల ఎంత బాధ పడుతున్నారో వాళ్ళ ముఖాలే చెప్పాయి.

అంతా అయ్యాక బయల్దేరుతూ మనవడి తమతో పంపమనారు పంపటం ఇష్టంలేనటుగా నటిస్తూనే ఇచ్చి పంపటానికి వప్పుకున్నా, వాళ్ళకి ఏలాగైనా పిల్లవాడి భారం తగ్గితే చాలని ఉన్నారని తెలిసింది. లావణ్యా సామానన్నీ నగలనీ అడుగుతారేమోనని "అది లేనేలేదు దాని సామనన్నా ఉండనివ్వండి" అంటూ మొసలి కన్నీరు వదలింది లావణ్య సవతి అత్తగారు. ఆవిడతో ఉన్న అమ్మాయి కట్టుకున్న చీర లావణ్య మెడాసుకి వచ్చినపుడు తాము పెట్టిన చీరగా మాలిని గుర్తించింది. ఛీ ఏం మనుష్యులని ఏవగించుకుంది.

రంగనాధ్ మాత్రం "లావణ్యా, నేనూ చిన్నపుడు తీసుకున్న ఫొటోలన్నీ ఆల్బమ్‌లో పెట్టుకుని లావణ్య తెచ్చేసుకుంది. అవి మాత్రం ఇవ్వండి" అని బ్రతిమలాడేడు. విసుక్కుంటూనే కృష్ణా అవి తెచ్చేడు. మొత్తం రెండు పెద్ద ఆల్బంలు, మూడు చిన్నవీను, దాంతోపాటే పెళ్ళి ఆల్బం కూడా కృష్ణ ఇచ్చేసాడు.

నలుగురూ ఇంక ఆ యింటితోనూ, ఇంటి మనుష్యులతోనూ ఋణం తీరిందనుకంటూ కారెక్కి మెడాసుకి బయలేరారు. పాపని మాలిని ఒడిలో కూర్చోపెట్టుకుంది. ఏడాది దాటిన బాబు నోట ఒక్క మాట కూడా రాలేదేమా అనుక్కుంటూ ఆలోచిస్తూ బాబుని గటిగా పట్టుకు కూర్చుంది.

ఇంటికి వచ్చాక నలుగురు నిస్త్రాణగా పడిపోయేరు. లావణ్య ఇంక లేదన్న దుఃఖం వాళ్ళని నీరసంగా చేసింది. బాబునే తీసుకురాకపోతే వాళ్ళలాగే పడి ఉండేవారే మోను బక్కగా పీలగా ఉన్న బాబునేచూస్తూ నలుగురూ ఈ ప్రపంచంలో పడ్డారు. బాబు ఏడుపు సమంగా గొంతుక దాటి రావడం లేదన్న సంగతి మాలిని గుర్తించింది వెంటనే డాక్టరు రాజుగార్కి ఫోన్ చేసింది.

అప్పాయింటు మెంటు ఫిక్స్ చేసుకుని పాపని తీసుకువెళింది డాక్టరు రాజుగారు పాపని పరిశీలించి "పియర్ నెగ్లిజన్స్ ఏవీలేదు. చిన్న ఆపరేషన్ చేసి సరిచేస్తాను బట్ డాక్టరువి ఇంటిలో ఉండీ ఇంత మాలెన్యూటీషన్ బేబీని ఎలా ఉంచుకున్నావు" అంటూ మాలినిని కోపడ్డారు కాస్త పికప్ చేయగానే ఆపరేషను చేస్తానని ఆరోగ్యానికి మందులు ఇచ్చారు.

బాబుని డాక్టరుకి చూపించి ఇంటికొచ్చాక అత్తగారికి చెప్పింది అతి జాగత్తగా టైముకి పాలు పటి పండురసం ఇచ్చి మందులిచ్చేసరికి బాబుకి పదిహేనురోజుల్లోనే బుగ్గలు, ముఖంలో కళా వచ్చాయి స్నోగానే

> ## మానవ శక్తి
>
> కొన్నాళ్ళు రాతిచప్పలు
> కొన్నాళ్ళు కత్తులు కటార్లు
> కొన్నాళ్ళ మందుగుళ్ళ తుపాకులు
> కొన్నాళ్ళు అణ్వాయుధాలు
> మానవుడికి తోడ్పడ్డాయి
> మారణాస్త్రాలుగా.
> మహిత మానవశక్తి
> మానవ వినాశానికి
> మారుపేరయింది.
> అయ్యో !
>
> – చల్లా రాధాకృష్ణ శర్మ

పాలు హెచ్చించింది మాలిని. డాక్టరు రాజుగారి నర్సింగు హోములో బాబుని చేర్పించి, ఆపరేషనయ్యాక పిల్లవాడు ఏడుపు బాగా గొంతు నించి బయటకి వచ్చిన తర్వాతే డాక్టరు రాజు పేషెంటుని డిస్చార్జి చేసారు. రుక్మిణికి సిక్ నుంచి నేరుగా బాబు దగ్గరకే వెళ్ళి కూర్చున్న మాలిని ఇంటి గొడవలు పట్టించుకోలేదు. అత్తగారూ, మావగారూ వస్తూ పోతూంటే మాలిని పూర్తిగా డాక్టరు రాజు నర్సింగుహోములోనే ఉండిపోయింది.

సంతోషంగా బాబుని తీసుకుని ఇంటికి వచ్చిన మాలిని బాబుని అత్తగారికిచ్చి తమ గదిలోకి వెళ్ళింది అక్కడ గదిలో ఒకచేతిలో లావణ్య, తనూ తీసుకున్న ఫోటో ఆల్బం, మరోపక్క కళ్ళజోడూ చేతిలో ఒక ఉత్తరంతో పడిపోయి ఉన్నాడు రంగనాధ్ మళ్ళీ ఫిట్సు వచ్చాయని అర్థం చేసుకోవడానికి డాక్టరు మాలినికి ఆట్టే సేపు పట్టలేదు భర్తకి చెయ్యవల్సిన ఫస్టు ఎయిడు చేసింది భర్తకి తెలివి వచ్చినట్టున్నాక అడిగిన మంచినీళ్ళిచ్చి గార్డినాల్ ఇంజక్షనిచ్చి మగతగా పడుకున్నాక భర్త చేతిలోని ఉత్తరాన్ని తీసి చదివింది అది లావణ్య తనకి వ్రాసినది.

"వదినా !


నీ కింతకు పూర్వమే వ్రాసాను కదా ! ఆ ధోరణి కృష్ణలో ఎక్కువయింది దీనికి సాయం వాళ్ళ చుట్టాలమ్మాయి ఒకర్తి ఇంట్లో వుండటం మొదలెట్టింది అన్నీ ఎందుకు చెప్పటంలే నా అదృష్టం అలా వుంది ఏది ఎలా వున్నా బాబు నన్నా సరిగ్గా చూసుకుంటే అన్నీ మర్చిపోయేదాన్ని వాడికి జ్వరం వచ్చినప్పుడు గొంతుక పూడుకుపోయినటయింది వాళు డాక్టరు దగ్గరకి కూడా తీసుకెళ్ళనియ్యలేదు దానికి పాలు కూడా సరిగ్గా లేవు వాడు ఏడిస్తే గొంతుకా బయటకి వినపడదు ఆకలికి సొమ్మసిల్లి పోయేది నా మనస్సు స్వాధీనం అన్నీ జీర్ణంచుకుని పోయేవి నన్ను బయటికి వెళ్ళనియ్యటం ఆపేసారు నా నగలేవీ నావికావు నా భర్త నా కళ్ళెదుటే ఛా. ఛా. నా తలిదండ్రుల్ని చూసుకోనేరను నా బాబుకి కడుపునిండా భోజనం లేదు ఇంకెందుకు వదినా నేను ప్రాణంతో ఉండటం నా చావుకెవరూ బాధ్యులు కారని వ్రాసి మరీ పోదల్చుకున్నాను నే వ్రాయకపోయినా వాళ్ళు చటానికేం చిక్కరు నాకు మతిలేదంటారు. అంతే. నే చనిపోయాక నా చీరలూ నగలూ ఏవీ మీకు ఇవ్వరు. కానీ అన్నయ్య తప్పకుండా ఈ ఆల్బంలు అడుగుతాడు వాళ్ళూ ఇస్తారన్న నమ్మకంతో ఈ ఉత్తరం పెట్టుతున్నాను ఎలాగైనా నా బాబుని నువ్వు పెంచుకో. మీ బాబుతోబాటే నా బాబు కూడాను.

లావణ్య."

బాబు విషయం వింటేనే ఎలాగో అయిపోయే భర్త, లావణ్యా కష్టపడుతోందన్నా తెలవని రంగనాధ్, లావణ్య చావు ఆత్మహత్య అని తెలిసేసరికి తట్టుకోలేక పోయాడులా వుంది అనుకుంది.

అత్తగార్ని పిలిచి, భర్త ప్రక్కన కూర్చోమని ఉత్తరాన్ని తీసుకెళ్ళి మావగారికి ఇచ్చింది. తాను వెళ్ళి స్నానంచేసి సావిట్లో వచ్చి మావగార్ని చూసింది. "లావణ్య చావుకి

స్వయంగా మీకు చాలినంత లభిస్తున్నదని నమ్మకంగా మీరు చెప్పుకోగలరా?



చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏది మంచిదో అది చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు.


అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్టయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

ఎందుచేతనంటే, చిక్కటి పాలు, మాల్టెడ్ బార్లీ గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి. అవే ప్రధాన పోషకాహారానికి మూలం

హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది. మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది.





"మా డాక్టరుగారు హార్లిక్స్‌ను సిఫారసు చేసినప్పటినించి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను

మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"

హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

HTD-HMM 7042

ఏడడుగులు

మనమూ బాధ్యులమేనమ్మా! ఆ రోజే మనం వెళ్ళి తీసుకొచ్చేసి ఉంటే... పిల్లయినా మనకు ఉండేది.''

అవునని పించినా లావణ్యకి అలా రావటం ఇష్టంలేదని మొదట్నుంచీ మనకి తెలుసు కదా? కలకత్తాలో అతి మాడర్న్‌గా మీరు పెంచినా లావణ్య మనస్సులోని ఉద్దేశాలు పూర్వపువేమ పెళ్ళయ్యాక తన స్థానం కృష్ణ ఇంట్లోనే అని నమ్మింది. లావణ్యకే బయటికి వచ్చేసే ఉద్దేశం ఉంటే బాబుతో పాటు యిట్టే వచ్చేసును. బెంగుళూరు అమెరికాలా దూరంకాదు. లావణ్యకి వచ్చేసే వుద్దేశం వుంటే వచ్చేసును కదూ!

అవునంటూ తలాడించారు రాజేశ్వర్.

''ఆయనకి మళ్ళీ ఫిట్సు ప్రారంభించాయి లావణ్య ఆల్బాలు పెట్టుకున్నప్పుని ఈ వారం రోజులూ మందుల్ని నెగ్లెక్ట్ చేసేరులా వుంది నేనూ బాబు ధోరణిలో ఆయనని చూసుకోలేదు రేపు మళ్ళీ డాక్టరు మూర్తిగారి దగ్గరకి మీరు తీసుకెళ్ళండి'' అంటున్న కోడల్ని చూస్తూ బొమ్మలా తలాడించారు అతను.

మళ్ళీ అన్ని మందుల డోసూ పెంచారు డాక్టరు మూర్తిగారు లావణ్య ఆల్బములన్నీ దాచేసారు ఇంట్లో. ఒకటే ఒక్క ఫోటో మాత్రం వుంచారు. పూర్తిగా జ్ఞాపకాల్ని తుడవనేరరు కదా! బాబు బాగా ఎదురుగా లావణ్య ప్రతిరూపంగా ఉందయినా!! శ్యామలే లేకపోతే మాలిని ఎమయ్యేదో చెప్పటం కష్టం. శ్యామలకి పెళ్ళి జరిగిన రాత్రి జరిగినదంతా చెప్పుకుని మాలిని ఏడ్చింది. ''అక్కా, ఎంతపొరబాటు. మాకివేం తెలవక నిన్నెంత విశాకోశం చేసాం'' అంటూ శ్యామల నొచ్చుకుంది

''పర్వాలేదులే దేముడే నాతో ఆటలాడుతున్నాడు కదా!'' అంటూన్న మాలినిని చూసి శ్యామల ఏడ్చేసింది. మాలిని రుక్మిణి క్లినిక్ నిపుడు పూర్తిగా చూసుకుంటూన్నందువలన పని కాస్త ఎక్కువగానే ఉంది ఇంటికొచ్చాక రంగనాథ్‌ని ఉల్లాసంగా ఉంచటం, బాబుకి మాటలు నేర్పటంతో ఎప్పుడూ విశ్రాంతి తీసుకోకుండా ఖాళీ అన్నది లేకుండా పని చేసి రాత్రి అలసటతో మంచం మీద వాలేది.

సామాన్యుడి కోరిక

అక్కర్లేదు అసెంబ్లీలో చోటు
అనవసరం నాకు పార్లమెంటు సీటు —
కావాలి సిటీబస్‌లో నుంచోవడానికి చోటు!
వీలయితే...'టుబ్రైత్రి' సీటు!!

స్త్రీ

స్త్రీ. హృదయం కొలిచావో...!
అనంతపు లోతైన గని!
ఆ గనిలోకి ప్రవేశించావో...
నీ బ్రతుకంతా ఆమని!

- ఎన్. సంజీవ

అలసటతో కూడా నిద్ర రాకపోతే ఒక వేళయంని తిని నిద్ర రప్పించుకునేది.

రంగనాథ్ మళ్ళీ లైబ్రరీ పనులని చూసుకోవటం ప్రారంభించినా ఫిట్సు రెగ్యులర్‌గా వసున్నాయి ఒకరోజున బాబుని తీసుకుని తల్లీనండ్రీ బీచికి వెళ్ళినపుడు మాలినితో రంగనాథ్ ఒంటరిగా ఉన్నపుడు మాటలు ప్రారంభించేడు మాలినికి ఏదో అనుమానంగానే ఉంది ఈసారి ఫిట్సు రావడం ప్రారంభించాక భర్త తనతో ఏదో చెప్పుదామని ప్రయత్నిస్తూ మానేస్తున్నట్టు గ్రహించింది. అందుకే భర్తకున్న ఆ బరువు కూడా దింపేద్దామనిపించింది

''మాలినీ, ఈ ఫిట్సు వస్తూన్నపుడు మనం భార్యాభర్తల్లా కాకుండా స్నేహితులంగానే ఉండాలి కదూ!''

''ఇప్పుడది ఎందుకు ?''

''ఉహూ ఫిట్సు జన్మం అంతా ఉంటే ఇంక నీకు జరిగిన అన్యాయం చాలుమ గాని మనం నిజంగానే స్నేహితులుగా మారిపోదాం. డాక్టరు శివరాం లాంటి వారి నెవరినైనా...''

అంటున్న భర్త మాటల్ని మాలిని పూర్తి చెయ్యనియ్యలేదు అలాంటి పరిస్థితిలో కూడా మాలిని నిదానం కోల్పోలేదు భర్తకి మానసిక ఆందోళన కలుగకూడదన్న విషయం మరువలేదు.

''చూడండి - మా మేనత్త చెప్పింది, పెళ్ళిలో మనం కలిసి ఏడడుగులు వేసేం దాని అర్థం చెప్పింది - కనుక ఇంక కష మెనా

వారఫలం

25 6 1982 శుక్రవారం మొదలు
1-7 1982 గురువారం వరకు

మేషం : గత వారానికన్నా భిన్నంగా, ఆదాయంలో అధికారుల అభిమానంతో, క్రయవిక్రయాలలో లాభదాయకంగా ఈ వారం జరిగిపోతుంది. కొందరకు అనుకోనిమార్గాన లాభదాయకం. స్త్రీలకు: లాభదాయకం సంతోషదాయకం, ఆరోగ్యదాయకం అయిన వారం.

వృషభం. అన్ని విధాలా జాగ్రత్తపడవలసిన వారం మీ తాలూకు వస్తువులు పోతాయేమో జాగ్రత్తపడదగిన వారం. మీకు సుఖ సంతోషాలు లోపించవచ్చు. చేతి కందవలసిన పైకం విషయంలో జాప్యం జరగవచ్చు. గ్రహించాలి. స్త్రీలకు: ఉద్యోగంలో ప్రకాశత, కించిత్తు ధనలబి గల వారం.

మిథునం. ధనలబ్ధికి, అధికారాభివృద్ధికి, వ్యాపారంలో చెప్పదగిన లాభదాయకమైనమార్పులకు ఈ వారం మీకు తోడుపడగలదు గ్రహించి, శ్రమించాలి నూతన విషయ సేకరణకు, నూతన వస్తు సంపాదనకు, అనుకూలత గల వారం. స్త్రీలకు: రాజకీయంగా అనుభవం ఉన్నవారికి మేలున్నది. ఆదాయం చేకూరే వారమే.

కర్కాటకం . ఎట్టి పరిస్థితులలో కూడా మీకు అపకారం జరగదు. చేతికి రావలసిన డబ్బు సమయానికి అందటం వలన, అనుకున్న పనులు నెరవేరగలవు. రచయితలకు, వైద్య వృత్తియందున్న వారికి, ఉపాధ్యాయ వృత్తియందున్న వారికి మేలైన వారం స్త్రీలకు : ఉద్యోగాభివృద్ధి, నానా విధానంగా సదవకాశాలు లభిస్తాయి.

సింహం : అధికారుల వల్ల జరగవలసిన పనులు ఏవైనా ఉంటే చక్కగా నెరవేరుతాయి. సులభంగా ధనాదాయానికి అవకాశం కల వారం. మీకు సంబంధించిన వాహనమో, విలువగల వస్తువులో పోయే ప్రమాదమున్నది. స్త్రీలకు సర్వరంగాలలో సదవకాశాలు లభించగలవు. గ్రహించాలి.

కన్య: భూముల విషయంలో ఏవయినా తగాదాలు చెలరేగే అవకాశమున్నది సులభంగా నెరవేరగలదన్న ఒకానొక విషయంలో ఎంతో ఆలస్యమయ్యే అవకాశం కూడా ఉన్నది వయసు మీరిన వారు ఆరోగ్య లోపం లేకుండా చూచుకోవాలి. స్త్రీలకు : రచనా విధానంలో, ఉద్యోగంలో చెప్పదగిన మార్పులుండగల వారం.

తుల: ఉత్సాహానికి, ధనరాబడికి, కుటుంబానందానికి లోపంరానివారం గతకొన్ని వారాలకన్నా సర్వ విధాలా లాభదాయకం. అనుకుంటున్న వ్యవహారం సఫలం కాగలదు. స్త్రీలకు : శుభ కార్య ప్రస్తావనలు, అనుకోకుండా కించిత్తు ఆదాయం కూడా లభ్యం కాగల వారం.

వృశ్చికం . ధనలబ్ధి, ఉద్యోగాభివృద్ధి, కొందరకు నూతన నోద్యోగావకాశాలు లభించటం, అప్రయత్నంగా ధనాదాయానికి కొరత రాని వారం. విలువ గల వస్తువులు కొనుగోలుచేయు ప్రయత్నంలో, కొందరు నిమగ్నులు కాగలరు. స్త్రీలకు : కుటుంబానందం చేతికి రావలసిన డబ్బు అందటం చెప్పదగిన అంశాలు.

ధనుస్సు : చాలాకాలంగా నెరవేరని ఒకానొక విషయం ఈ వారం నెరవేరగలదు. రాజకీయవాదులకు అనుకూలత చేకూరగలదు. వ్యాపారంలో అధిక లాభార్జనకు అవకాశమున్నది. వస్తుసేకరణ యందు జాగరూకత వహించాలి. స్త్రీలకు : ధనాదాయం, అభీష్టసిద్ధికి అవకాశం గలవారం.

మకరం: ఉద్యోగంలో అభివృద్ధి కొందరకు, నూతన నోద్యోగావకాశాలు కొందరకుచెప్పదగిన వారం. నూతన వ్యవహారాలు తెలిసికొనుటకు, నూతన వ్యక్తులకు కలిసికోవటం జరిగే వారం. స్త్రీలకు: అప్రయత్నంగా ధనరాబడి, ఆరోగ్యాభివృద్ధి గల వారం.

కుంభం : పత్రికారంగంలో పనిపాటలు చేసేవారికి, పత్రికా నిర్వాహకులకు, రచయితలకు సర్వానుకూలమైన వారం. చెప్పుకోదగినంత రాబడి కూడా ఆశింపవచ్చు. రాజకీయంగా కొందరకు మేలు చేకూరే వారం. స్త్రీలకు: ధనలబ్ధికి, కార్యానుకూలతకు అవకాశం గల వారం.

మీనం: మీ ప్రయత్నాలు చురుకుగా సాగించి అనుకున్న విధానంలో మేలు పొందనున్నారు. మీకు అప్రయత్నంగా రాబడి కూడా చెప్పదగిన వారమే. కుటుంబానందం చాలామంది విషయంలో చెప్పదగిన అంశం. స్త్రీలకు : ఆరోగ్యాభివృద్ధి, ఉద్యోగంలో అభివృద్ధికి అవకాశాలుంటాయి.

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి*

షష్టి మనం ఒక్కటే లావణ్యకి అలాంటి దుష్టుడు భర్తగా వచ్చినా ఎందుకు రాలేదు. మన దగ్గరకొస్తే మనం అతి జాగ్రత్తగా చూసుకునేవాళ్ళం కదా? అయినా ఎందుకు రాలేదు అలాంటి వాళ్ళి పెళ్ళి చేసుకున్న నేను అలా ఎలా చేస్తాననుకున్నారండీ మనకి పిల్లలు లేరు అనుకోవడం ఎందుకు? లావణ్య బాబు మనదేను, మనం కలిసి ఉంటేనే మీ అమ్మా నాన్నా సుఖంగాఉంటారు. అసలు నేను మిమ్మల్ని వదిలి ఉండగలను అని ఎలా అనుకున్నారు నేనేమైనా ఫారిన్ లేడీనా? ఎందుకండీ ఇలాంటి ఆలోచనలు, ఏ విధమైన ఆలోచనలు పెట్టుకోకండీ జీవితాంతం మీకు నేను నాకు మీరు అని ఉండాలి. పెళ్ళి అన్నది ఒక తోడు కోసరం అని మనం అనుకుంటే మంచిది మీ ఆరోగ్యం సరి అవాలంటే అది మీ చేతులో నే ఉంది మొన్న నర్సింగు హోములో మీ లాంటి పేషంటుకే పురుడు పోసాను. ఆ పిల్లకి మామూలు ఆరోగ్యం వచ్చాక కడుపుతో ఉంది. నిన్నడిగే వాళ్ళత్త గారు మా క్లినిక్‌లో చేర్పింది ఇప్పుడు. కులాసాగా ఉంది.

మీరు మనస్సులో అనవసరమైన ఆలోచనలు పెట్టుకోక అమ్మా నాన్నలతోటీ బాబు తోటి లైబరీతోటి కాలక్షేపం చేయండి ఏదో ఒకరోజున మన పిల్లలు మనకి కలుగకుండా ఉండరు మీ ఆరోగ్యం ప్రస్తుతానికి ముఖ్యం. సరేనా" అని భర్తకి నచ్చచెప్పింది.

కానీ తనని మళ్ళీ వేరొకరిని చేసుకుమన్న దాని కంటేను తనని అర్థం చేసుకోలేదన్న దుఃఖంతో భరించనేరక కూర్చుని వెక్కి వెక్కి ఏడ్చింది

రంగనాథ్‌కి తన తప్పు అర్థం అయింది. "మాలినీ చాలా సారీ మాలినీ ఏదీ నా కేసి చూసి ఒక్కసారి నవ్వవు ఇంక ఏ నాడు ఇలా అనను. మనస్సులోనూ అనుకోను. ప్లీజ్ ఆ నాడు నువ్వన్నట్టు కలిసి ఏడడుగులు వేసేం జన్మంతా కలిసి కష సుఖాల్ని పంచుకుందాం. నువ్వన్నట్టు నీకు నేను నాకు నువ్వు సరేనాం. మనిద్దరం నాన్నా అమ్మలని చూసుకుందాం" అంటూ మాలినిని తన చేతులోకి తీసుకున్నాడు ఆ చేతులలో ఇమిడి భర్త గుండెల మీద తలని ఉంచి తన జీవితం ఇలా గే నా వెళ్ళనియ్యమని భగవంతుడిని కోరుకుంది మాలిని

(అయిపోయింది)

కోరిక

చిన్నకోట సుశీలాదేవి





ఉదయం ఏడుగంటల వేళ!

సీతమ్మగారు నూతి గట్టుమీద కూర్చుని ముఖం కడుక్కుంటోంది. హఠాత్తుగా ఆవిడ దృష్టి ఎదుటి గోడమీద కూర్చున్న కాకి మీద పడింది.

కాకి రెండు కాళ్ళమధ్య ఒక గారెముక్కని ఇరికించుకుని కొద్ది కొద్దిగా కొరుక్కు తింటోంది. ఆ గారెని చూడగానే ఆవిడకి నోరూరింది.

ఎక్కడి నుండి తెచ్చుకుందో? ఎంతో తీరుబడిగా కూర్చుని తింటోంది. ప్చ్! 'నేను కూడా ఇవ్వాళ గారెలు తింటె బాగుణ్ణు' అనుకుంది ఆవిడ.

అంతేకాదు—ఆ కాకిని కొట్టేసి ఆ గారెని తెచ్చేసుకుందామా! అనే ఆవేశం కూడా కలిగింది. దాన్ని అతికష్టం మీద అణచుకుంది.

ఆవిడ నూతిగట్టు మీదే కూర్చుని గారెముక్కని తింటున్న కాకివేపు ఆశగా, ఆబగా చూడసాగింది.

సీతమ్మగారికి డెబ్బై ఏళ్ళుంటాయి. ఒంట్లో ఓపికలేకపోయినా, ఎవరి సహాయం లేకుండా తన పని మాత్రం ఎలాగో చేసుకోగలదు.

చిన్నప్పట్నుంచీ ఆవిడకి గారెలన్నా, ఇతర చిరుతిళ్ళన్నా చాలా ఇష్టం. తండ్రిది పెద్ద సంసారం! ఆయన స్కూలు టీచరు. ఇంట్లో అందరికి కడుపు నిండా తిండే పెట్టలేకుండా వుంటే, ఇంకా ఫలహారాలు ఎక్కడినుంచి వస్తాయి?


అందుకే పిల్లలు ఏదైనా చెయ్యమని అడిగితే ఇంట్లోని బాధలు చెప్పలేక తల్లి కన్నీరు కార్చేది.

కొంచెం పెద్దయ్యాక తమ ఇంటి పరిస్థితి తెలుసుకుని తన కోరికలను తనలోనే అణచుకుంది సీతమ్మ

తనకు తొందరగా పెళ్ళయితే, అప్పుడు తను ఏదికోరితే అది చేసుకు తినొచ్చని వూహాగానాలు చేసేది. తన భర్త తన కోరికలన్నీ తీరుస్తాడని మురిసిపోతుండేది.

తీరా పెళ్ళయి అత్తవారింటికి వచ్చాక గానీ, తనెలాంటి వూబిలోకి దిగబడిపోయిందో తెలీలేదు. అత్తవారిది వుమ్మడి కుటుంబం, భర్త శివరావు తాలూకాలో చిన్న గుమస్తా. ఆడబడుచులూ, తోడికోడళ్ళు, వాళ్ళ పిల్లలతో ఇల్లు ఎప్పుడూ రైల్వే ప్లాట్‌ఫామ్‌లా కిటకిటలాడుతూ వుండేది!

పొద్దున్న లేచిన దగ్గర్నుంచీ రాత్రి పడుకోబోయేంతవరకూ వూపిరి సలపని పని. ఇక అక్కడ కోరికలకి, ఆశలకి తావేలేదు. ఆ సందట్లోనే పిల్లలు కలిగారు. పుట్టడమైతే



బట్టలన్నీ
ఉతికేందుకు
కీ డిటర్జెంట్ పౌడర్ కన్న
మరింత
మంచిదేది?
కొత్తది! మెరుగు పరచ బడింది!
కీ
అంతేకాదు,
ఇంకా దీని ధర
యితర ప్రముఖ
డిటర్జెంట్ల కన్న
30% తక్కువే!
New Super Action
KEY
BLUE DETERGENT WASHING POWDER
NOW! IMPROVED FORMULATION
ఈ మెరుగుదలలు చూడండి!
ఇప్పుడు కీ మరింత సమృద్ధిగా నురగ నిస్తుంది.
ఇప్పుడు కీ బట్టలకు మరింత తెల్లదనాన్ని, తళతళను ఇస్తుంది.
గోద్రెజ్
ఉత్పాదన
అందరికీ కనిపించే ఆ అదనపు తెల్లదనం, తళతళ—కొత్త, మెరుగు పరచబడిన కీ లో
CHAITRA-G-167 TEL

కోరిక

ఆరడజను మంది పుట్టినా ఒక్క కొడుకూ, కూతురు మాత్రమే దక్కారు

కొడుక్కి ఏడేళ్ళ వయసప్పుడు శివరావు గుండె పోటుతో మరణించాడు సీతమ్మ కొడుకూ, కూతుర్నీ తీసుకుని పుట్టింటి కొచ్చింది. అప్పటికావిడ తండ్రి కూడా చనిపోయాడు

శివరావుకి పెన్షన్ వచ్చేది! ఆ డబ్బుతో వేరే ఇల్లు తీసుకుని గుట్టుగా రోజులు వెళ్ళదీయ సాగింది. అప్పడాలు వత్తడం, విస్తళ్ళు కుట్టడం, మొదలైన పనులు చేసి, తన కడుపుకి కూడా తినకుండా పిల్లలకోసం పైసా, పైసా కూడబెట్టసాగింది.

పిల్లలు పెద్దవాళ్ళయ్యారు కూతురికి గంతకుతగ్గ బొంతని చూసి ముడి పెట్టేంది. కొడుకు రామ్మూర్తి బికాం పాసయి, ఒక ప్రైవేటుకంపెనీలో అకౌంటెంట్‌గా చేరాడు.

సీతమ్మ సీతమ్మగారై కొడుకు పంచన చేరింది వయస్సు మీరుతోన్నకొద్దీ ఆవిడకి తిండి మీద కోరిక తగ్గాలిసింది పోయి, రోజు రోజుకీ ఎక్కువ కాసాగింది. పూర్వం ఏదైనా తినాలనే కోర్కె వున్నా, అది తీరే అవకాశం లేదని తెలిసి, దాన్ని మనసులోనే అణచుకునేది. కాని ఇప్పుడలా అణచుకొనే శక్తి పోయింది. ఏవేవో తినాలని ఆవిడ మనస్సెప్పుడూ కొట్టుకు పోతూ వుంటుంది.

ఇప్పుడు ఇంట్లో ఇదివరకులా అటువంటి ఇబ్బందులూ లేవు. రామ్మూర్తి బాగానే సంపాదిస్తున్నాడు అతడికి ఇదరు మొగపిల్లలు ఇద్దరూ కూడా ఇంకా చిన్నవాళ్ళే! కానీ వచ్చిన చిక్కల్లా కోడలు కాంతంతోనే.

సామాన్యంగా అందరి కోడళ్ళలానే కాంతానికి అత్తగారంటే పడదు. అత్తగారి మాటంటేనే చిరాకు. తనూ అందరిలా హాయిగా, స్వేచ్ఛగా వుండకుండా తన అత్తగారింకా బ్రతికుండి, తన మెడకు గుది బండలా తయారయిందని కాంతానికి కోపం! అందుకే పిల్లి మీదా, ఎలుక మీదా పెట్టి రోజూ ఆవిడని సాధిస్తూ వుంటుంది.

సీతమ్మగారు కోడలి సాధింపులు వింటూ తననింకా బతికుండినందుకు దేవుడిని మనసులో తిట్టుకుంటూ, దుఃఖిస్తూ వుంటుంది

రామ్మూర్తికి రోజంతా కంపెనీ పనితోనే సరిపోతుంది రోజూ వచ్చి తల్లి దగ్గర కాస్సేపు కూర్చుని, ఆవిడ బాగోగులు కనుక్కునే తీరిక అతడికి లేదు!

ఎప్పుడో బుద్ధిపుట్టినపుడు వచ్చి–

"అమ్మా! కులాసాగా వున్నావా?" అని అడుగుతాడు.

రాకరాక తన దగ్గరకొచ్చిన కొడుకుతో, కోడలి మీద నేరాలు చెప్పి అతన్ని బాధ పెట్టడం ఇష్టంలేక–

"బాగనే వున్నా!" అనేది ఆవిడ నవ్వుతూ!

కానీ రోజురోజుకీ సీతమ్మగారి జీవితం దుర్భరంగా తయారవసాగింది ఎప్పుడో తీరికున్నప్పుడు కోడలు ఇంత అన్నం విస్తట్లో పడేసి పిలుస్తుంది సీతమ్మగారు లేచి ఆ అన్నం తిని మళ్ళీ పడుకుంటుంది.

వెనకవేపు వసారాలో, ఒక మూలగా చాప మీద రోజల్లా అలా పడుకునే వుంటుంది ప్రేమగా మాట్లాడేవారు లేరు. కనీసం 'ఎలా వున్నావని' అడిగే వారు లేరు. దీనికి తోడు కోడలి విసుగులు, చిరాకులు వీటితో సీతమ్మగారు మానసికంగా క్రుంగిపో సాగింది.

* * *

"బామ్మా! నేను స్నానం చెయ్యాలి! నువ్వు లే! ఎండ పడతాయి" అంటూ మనవడు రాజా వచ్చి బాల్చీ మాతితో వేశాడు.

సీతమ్మగారు కళ్ళు విప్పి చూసింది ఎండ చిరచిరలాడుతోంది. కాకికోసం చూసింది. కానీ అది కన్పడలేదు. ఎగిరిపోయి వుంటుంది. చిన్నగా నిట్టూరుస్తూ అక్కడి నుంచి లేచి క్రరసాయంతో లోపలికొచ్చింది. వసారాలో దుప్పటి ముసుగేసుకుని పడుకుంది.

కానీ మనసంతా గారెలమీదే వుంది.ఇవ్వాళ ఎలాగైనా గారెలు తినాలి తన కోర్కె తీర్చు కోవాలి. కానీ ఎలా? కాంతం చెయ్యదు. ఇక రామ్మూర్తి చేతో, రాజా చేతో బయటి నుండి తెప్పించుకోవాలి" అనుకుంది.

పదకొండు ప్రాంతంలో కాంతం "వడ్డించాను!" అని పిలవగానే లేచి వెళ్ళి విస్తరిముందు కూర్చుంది. కానీ అన్నం సహించలేదు కళ్ళముందు కాకి తింటున్నగారె ముక్కే కదలాడింది. ఎలాగో భోజనం అయిం దన్పించి అక్కడి నుండి లేచి మళ్ళా చాపమీద ఒరిగింది.

మధ్యాహ్నం ఒంటిగంటకి ముందుగది లోంచి రామ్మూర్తి మాట విన్పించేసరికి చటుక్కున లేచి కూర్చుంది.

రోజూ పొద్దున్న వెళ్ళి సాయంత్రం వచ్చేవాడు ఇవ్వాళ మధ్యాహ్నం ఇంటికొచ్చా డెందుకో? "పోనీ ఇదీ మన మంచికే" అనుకుంటూ ఆవిడ లేచి ముందు వాకిట్లోకి వచ్చి కూర్చుంది

రామ్మూర్తి తిరిగి ఆఫీసుకెళ్ళబోతుంటే–

"నాయనా! రామ్మూర్తీ!" అని పిల్చింది

రామ్మూర్తి ఆగాడు

తల్లివేపుచూసి "ఏమిటమ్మా!"అన్నాడు.

"ఒక్క అర్ధరూపాయ ఇవ్వవూ!" అనడిగింది ఆవిడ.

రామ్మూర్తి జేబు చూసుకున్నాడు పావలా మాత్రం వుంది నెల రాగానే జీతం అంతా తెచ్చి కాంతం చేతికిస్తాడు ఆవిడే అతనికి నెలఖర్చులకింత అని ఇస్తూ వుంటుంది అది సరిపోయినా, లేకపోయినా ఎలాగో సర్దు కుంటాడు. అంతేకానీ, భార్యని మళ్ళీ అడగడు. అడగలేడు.

జేబులోవున్న పావలా కాసు తీసి తల్లి చేతి కిస్తూ "ఎందుకమ్మా?" అనడిగాడు.

"గారెలు తినాలని వుంది నాయనా! తెప్పించుకుంటాను!" అంది ఆవిడ.

"నేను తెచ్చిపెడతానమ్మా!" అని అంటాడేమోనని ఎదురుచూసింది

కానీ రామ్మూర్తి తల్లి కోరిక విని మనసులో నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

కొడుకు అలా వెళ్ళిపోయినందుకు ఆవిడ కాస్సేపు బాధ పడింది. ఇక చేసేది లేక ఆ పావలా పుచ్చుకుని పెద్ద మనవడు రాజా స్కూలు నుండి ఎప్పుడు వస్తాడా! అని ఎదురు చూస్తూ అక్కడే కూర్చుంది ఆవిడ.

నాలుగున్నరకి స్కూలు నుండి వచ్చాడు రాజా. పుస్తకాలు ఇంట్లో పారేసి ఆటలకు పరిగెత్తబోతుంటే సీతమ్మగారు వాడిని ఆపింది

"రాజా! ఇలారా! తండ్రీ!" అంటూ పిలిచింది.

రాజా ఆవిడ దగ్గరకొచ్చి "ఏమిటి బామ్మా!" అన్నాడు.

"ఈ పావలా పుచ్చుకుని ఓటేల్లో రెండు గారెలు తెచ్చిపెట్టు నాయనా!" అనడిగింది.

రాజా ముఖం చిట్లించాడు.

"ఇప్పుడా! నేను ఆటలకి పోవాలి బామ్మా! అన్నాడు చిరాగ్గా

"అలా అనకరా! తినాలని వుంది తెచ్చి పెట్టవ్! నా తండ్రివిగా! నా బాబువిగా!" ప్రతిమాలాడింది ఆవిడ

రాజా చివరికి "సరే ఇటివ్వు! ఆటలనుండి వచ్చేటప్పుడు తెస్తా!" అన్నాడు.

ఆవిడ సంతోషంతో కొంగున కట్టుకున్న పావలాకాసు వూడదీసి, మనవడి చేతిలో పెట్టింది వాడు దాన్ని పుచ్చుకుని పరుగు తీశాడు

ఆరు గంటల ప్రాంతంలో తిరిగొచ్చాడు రాజా అప్పటివరకూ సీతమ్మగారు మనవడి కోసం ఎదురుచూస్తూ ఆ అరుగుమీదే కూర్చుంది. రాజా వస్తూనే "ఇదిగో! బామ్మ!" అంటూ పొట్లం ఆవిడ చేతిలో పెట్టాడు

"మా నాయనే తెచ్చావా!" అంటూ ఆవిడ ఆ ఆంగా పొట్లం విప్పి గారెలు తుంచబోయింది కానీ అవి విరగలేదు. చేతో ఒకటి తీసుకుని పళ్ళ మధ్య పెట్టి కొరకబోయింది కాని అది కొరుక్కుడు పడలేదు. అవి గారెలో! కంకటిరాళ్ళో ఆవిడకర్థం కాలేదు

కానీ చూస్తూ, చూస్తూ వాటిని పారెయ్యలేకపోయింది. అలాగే చప్పరించబోయింది కానీ అవి ఏదో మట్టివాసన కొడ్తూ తింటుంటే కడుపులో త్రిప్పడం మొదలెట్టింది ఇక వాటిని తినలేక అవతల పారేసింది నిరాశతో అక్కడి నుండి లేచి, వసారాలోకి వచ్చి చాప మీద పడుకుని దుప్పటి ముసుగు పెట్టుకుంది.

కడుపులో వికారంగానూ, మంటగానూ వుంది రెండుసార్లు వాంతి చేసుకుంది ఆ రాత్రి అన్నం తినలేదు.

తెల్లవారింది.

రోజూ చీకటితోనే లేచి దుప్పటికప్పుకొని, కూర్చుని, ఏవేవో పాటలు పాడుకుంటూ వుండే ఆవిడ, ఆ రోజు పొద్దెక్కినా లేవలేకపోయింది.

పదిగంటలవుతుండగా ఎలాగో ఓపిక చేసుకుని, లేచి తన పనులు చూసుకొచ్చి మళ్ళా పడుకుంది కడుపులో వికారం, మంట తగ్గలేదు. తనకిష్టమైన గారెలు తినలేకపోయాననే దిగులు. దానికి తోడు ప్రొద్దుటి నుండి తను ఇలా పడుకుని వున్నా తనని పలకరించేవారు, 'ఏందుకిలా పడుకున్నావు?' అని అడిగేవారు లేరనే విచారం!

ఒకప్పుడు తనీ ఇంట్లో అందరికీ అవసరం అయ్యింది. "అమ్మా" అంటూ పిల్లలు; "సీతా" అంటూ ఆయన క్షణం స్థిమితంగా వుండనీయకుండా పిలిచేవారు

ఇప్పుడు ఆయన లేరు! పిల్లలు వున్నా వాళ్ళకి తను అక్కర్లేదు. తనతో వాళ్ళవసరం తీరిపోయింది వాళ్ళ ప్రపంచం వాళ్ళది. ఇక తను జీవించి వుండడ మెందుకు? ఇంకా ఏ సుఖాలు అనుభవించాలి?

ఇన్నాళ్ళ జీవితంలో తన కోరికా, ఆశా, ఒక్కటీ తీరలేదు. తన తండ్రి కానీ, భర్త కానీ, ఒక్క కోరికని తీర్చలేకపోయారు. చివరకు తన కొడుకు కూడా గారెలు తినాలనే చిన్న కోరికని తీర్చలేకపోయాడు. అయిపోయింది తన జీవితం! రేపో, మాపో చావడానికి సిద్ధంగా వుంది.

సీతమ్మగారు ఏడుస్తోంది, శరీరమంతా కదిలిపోయేట్టుగా ఏడుస్తోంది అలా ఏడుస్తూనే నిద్రపోయింది.

మధ్యాహ్నం కాంతం భోజనానికి పిలిచినా లేవలేదు కాంతమ్మ రెండుసార్లు పిలిచి 'ఆకలైతే ఆవిడే అడుగుతుందిలే' అనుకుని వూరుకుంది. నాలుగ్గంటల ప్రాంతంలో ప్రక్కింటి సరస్వతమ్మ వచ్చింది

"సీతమ్మగారూ! పురాణానికి వస్తారా?" అనడిగింది

సీతమ్మగారు దుప్పటి ముసుగులో నుండే 'ఊఁ' అంటూ మూలిగింది.

"అదేమిటండీ! అలా పడుకున్నారూ" అంటూ ఆవిడ దుప్పటి తొలగించి మీద చెయ్యేసింది సీతమ్మగారి ఒళ్ళు కాలిపోతోంది. "అరె! జ్వరం వచ్చినట్టుందే" అనుకుంది.

సీతమ్మగారు మూలుగుతోంది. సరస్వతమ్మ లోపలికెళ్ళి "కాంతమ్మా! మీ అత్తగార్కి జ్వరం వచ్చిందమ్మా" అంటూ చెప్పింది

కాంతమ్మ ముక్కూ, మూతీ విరుస్తూ "జ్వరం వచ్చిందీ! నాకు తెలుసు వస్తుందని. నానా గడ్డీ తింటే జ్వరం రాదూ? ఈవిడ మా ప్రాణాలు తీయడానికే ఇంకా బతికుంది! ఎప్పుడు ఈ పీడ విరగడవుతుందో గనీ!" అంటూ మొదలుపెట్టింది

సరస్వతమ్మ ఆవిడ ధోరణికి బాధపడుతూ అక్కడి నుండి వెళ్ళిపోయింది

సాయంత్రం రామ్మూర్తి ఆఫీసు నుండి వచ్చాడు!


రాగానే రాజా—"నాన్నా! బామ్మకి జ్వరం వచ్చింది!" అంటూ వార్త అందించాడు.

రామ్మూర్తి గబగబా తల్లి దగ్గరకు వచ్చి—

"అమ్మా! జ్వరంగా వుందా!" అన్నాడు. కానీ ఆవిడ పలకలేదు. మూలుగుతోంది. దుప్పటి కప్పుకున్నా గజ గజా వణికిపోతోంది.

రామ్మూర్తి ఆవిడని ఎత్తి మంచం మీద పడుకోబెట్టాడు డాక్టరుని తీసుకొచ్చి ఇంజక్షనిప్పించాడు

తెల్లవారింది ఆవిడ జ్వరం ఇంకా ఎక్కువైంది జ్వరంతోపాటు సంధి ప్రేలాపన కూడా మొదలైంది.



"నాయనా! రామ్మూర్తీ! ఒక్క గారె ముక్క తెచ్చిపెట్టరా! తినాలని వుంది!"

"కాంతం! గారెలకి పప్పు నానబొయ్యవే! రాజా! మళ్ళీనా విన్పించుకోరా! విన్న తెచ్చినవి బాగాలేదురా! ఇదుగో పావలా తీసుకుని మంచివి తెచ్చిపెట్టరా! తండ్రీ!" ఆ మాటలు వింటోంటే రామ్మూర్తి దుఃఖం ఆపుకోలేకపోయాడు.

"అమ్మా" అంటూ బావురుమన్నాడు. "అమ్మా! నే నెంత మూర్ఖుడిని! నువ్వు నోరు తెరిచి అడిగితే ఒక్క గారెముక్క కొని పెట్టలేకపోయాను! నీ కోరిక విని నవ్వుకున్నానేకాని, 'అమ్మా! నేను తెచ్చిపెడతాను' అని అనలేక పోయాను! నన్ను క్షమించమ్మా!"

రామ్మూర్తి మనసు మనసులో లేదు. ఏవేవో సంఘటనలు జ్ఞాపకం వస్తున్నాయి.

అమ్మ చిన్నప్పుడు తనని ఎంతో ప్రేమగా చూసేది. తండ్రి ఏదైనా తెచ్చినా, అమ్మ వంతు తనకి పెట్టేది.

ఒకసారి జామచెట్టెక్కి కాలు విరుచుకున్నాడు. చాలా రోజులవరకూ కాలు నికదలలేకపోయాడు అప్పుడు అమ్మ తనకెంత సేవో చేసింది. తన కాలు నయమయ్యేవరకూ తనని క్రిందకు దించలేదు.

కాలేజీలో చదివేటప్పుడు ఒకసారి ప్రైవేటు క్లాసు ఉండటంవల్ల మధ్యాహ్నం ఇంటికి భోజనానికి రాలేకపోయాడు. అప్పుడు

కోరిక

అమ్మ కారేజీలో అన్నం పెట్టుకుని ఎండలో నడిచి కాలేజీకి వచ్చింది ఆ తల్లి ప్రేమకి తన స్నేహితులు ఆశ్చర్యపోయారు అటువంటి తల్లి వున్నందుకు అతనిని అభినందించారు.

ఇంకా ఇటువంటి సంఘటన లెన్నో వున్నాయి. అవన్నీ గుర్తుకు తెచ్చుకుని రామ్మూర్తి దుఃఖపడుతున్నాడు.

కాంతం భర్త ఏడవటం చూసి ముఖం చిట్లించింది. "ఏవిటా ఏడుపు! చిన్న పిల్లాడిలా!" అంటూ విసుక్కుంది.

రామ్మూర్తి దాన్ని పట్టించుకోలేదు. తల్లినిగూర్చే బాధపడుతున్నాడు. తననంత ఆప్యాయంగా చూసిన తల్లిని ఈ వయసులో తనేం సుఖపెట్టాడు? తల్లిని భార్యకి అప్పజెప్పాడు ఆవిడ్ని ప్రేమతో పలకరించడానికి కూడా తనకి తీరికలేకపోయింది తన భార్య తల్లిని ఎలా చూస్తోందో తెలుసుకోలేకపోయాడు

"అమ్మా! నీకేవన్నా తినాలని వుందా! తెచ్చిపెట్టనా!" అని ఒక్కసారి కూడా అడగలేదు.

రామ్మూర్తి మనసులో పశ్చాత్తాపపడ సాగాడు "ఎంత పొరపాటు చేశాడు! తల్లినెంత నిర్లక్ష్యం చేశాడు. మళ్ళీ రోజులు వెనక్కి వెడితే ఎంత బాగుండును. అప్పుడు తను చేసిన పొరపాట్లని సరిదిద్దుకుంటాడు.

కానీ అది సాధ్యం కాదు గదా" బాధపడుతూ తల్లి మంచం ప్రక్కనే కూర్చున్నాడు.

సీతమ్మగారు అలా అపస్మారక స్థితిలోనే వుంది తల్లి ఒక్కసారి కళ్ళు విప్పిచూస్తే— "అమ్మా! నన్ను క్షమించమ్మా! నీ ఋణం తీర్చుకోలేకపోయాను" అంటూ ఆవిడ గుండెలమీద తల పెట్టుకుని ఏడ్వాలను కున్నాడు. తల్లి ప్రేమగా తన తల నిమురుతూంటే అన్నీ మర్చిపోదామనుకున్నాడు.

కానీ రామ్మూర్తి కోరిక తీరకుండానే ఆవిడ మళ్ళీ కళ్ళు తెరవకుండానే, శాశ్వతంగా కన్ను మూసింది.

రామ్మూర్తి ఏడ్వడానికి కూడా ఓపిక లేనటు సర్వం కోల్పోయినవ్యక్తిలా కూర్చుండిపోయాడు.


కానీ కాలం ఎవరికోసమూ ఆగదు యధావిధిగా కర్మకాండలు మొదలయ్యాయి. బంధువులతో, స్నేహితులతో ఇల్లు నిండిపోయింది.

మంత్రాల తంతు ముగిశాక భోజనాలు వడ్డించారు "ఆహా! ఎంత బాగున్నాయి ఈ గారెలు?"; "ఎవరు చేశారండీ" అంటూ మెచ్చుకుని— "ఇంకో రెండు గారెలు వెయ్యండి!" అని భోజనం చేస్తున్న వాళ్ళందరూ ఇంకా, ఇంకా గారెలు వేయించుకుని తింటున్నారు. అలా గారెల్ని తింటున్న వాళ్ళని చూడగానే రామ్మూర్తికి తన తల్లి, ఆవిడ కోరిక గుర్తుకువచ్చాయి.

"నాయనా! రామ్మూర్తీ! ఒక్క గారెముక్క కోసం నేనెంత తపించి పోయానురా. నాకు ఒక్క గారె ముక్క పెట్టలేకపోయావు. కానీ నేను చచ్చాక వీళందరికీ విస్తరి నిండా గారెలు వడ్డిస్తున్నావ్! అంతే నాయనా! మనుషులింతేరా తండ్రీ!" అని అడుగుతున్నట్లనిపించి ముఖానికి తువ్వాలు అడ్డుపెట్టుకుని బావురుమన్నాడు.

రామ్మూర్తి ప్రక్కన నిలబడ్డ వ్యక్తి— "వూర్కోండి! రామ్మూర్తిగారూ! పండుటాకు ఎంతకాలం వుంటుంది! ఆవిడ కోరికలన్నీ తీర్చుకుని హాయిగా వెళ్ళిపోయింది. ఇంకెందుకు విచారం" అన్నాడు.

అది విని రామ్మూర్తి— 'ఆవిడ కోరికలన్నీ తీరాయా! ఆవిడ హాయిగా ఏ చీకూ చింతా లేకుండా ప్రశాంతంగా చనిపోయిందా?' మనసులో బాధగా అనుకున్నాడు రామ్మూర్తి.



సినిమా



'టింగు రంగడు'లో చిరంజీవి, గీత

ఎ. ఎన్. ఆర్. చిత్రావళి

జూలై 15నుంచి 1983 ఏప్రిల్ 30వరకు ఎ. ఎన్. ఆర్ కాల్‌షీట్లు: సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించే జగన్మాతా ప్రొడక్షన్స్ చిత్రం, ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో చెరుకూరి ప్రకాశరావు నిర్మించే మహిజా ఫిలిమ్స్ "ముద్దుల మొగుడు", ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో భీమవరపు బుచ్చిరెడ్డి నిర్మించే జ్యోతీ ఆర్ట్ క్రియేషన్స్ కొత్త చిత్రం, దాసరి దర్శకత్వంలో చల్లా సీతారామయ్య నిర్మించే లక్ష్మీ చిత్రాలయ, గుడివాడ చలపతిరావు నిర్మించే ప్రగతి ఆర్ట్స్ చిత్రాలు. ఈ ఏడు జూలైలో సెట్స్‌కు వెళ్ళే అన్నపూర్ణా స్టూడియోస్ వారి చిత్రానికి దాసరి, 1983 జనవరిలో సెట్స్‌కు వెళ్ళే చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకులు.

"గోపాలకృష్ణుడు" చిత్రం జూన్ 11న విడుదలవుతుంది. దాసరి రచన – దర్శకత్వంలో లక్ష్మీ ఫిలిమ్ కంబైన్స్ "రాముడుకాదు కృష్ణుడు" జూన్, జూలై నెలల్లో పూర్తవుతుంది. కోటగిరి ఫిలిమ్స్ "ఊరంతా సంక్రాంతి" త్వరలో పూర్తవుతుంది.

అమృతా ఫిలిమ్స్

కృష్ణంరాజు హీరోగా నటుడు ఎం. బాలయ్య కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తూ సమర్పించే చిత్రం షూటింగ్ జూన్ 9న ప్రారంభం. జయప్రద నాయిక. నూతన్ ప్రసాద్, రావు గోపాలరావు, మిక్కిలినేని, నిర్మల ఇతర పాత్రధారులు. డి. వి. నరసరాజు సంభాషణలు, ఎం ఎస్. విశ్వనాథం సంగీతం, ఎం. జి. ఆర్. మణి ఛాయ, సి. నారాయణరెడ్డి గీతాలు, వీరప్ప కూర్పుతో అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు ఈ చిత్ర నిర్మాతలు.



'పూల పల్లకీ'లో ముచ్చర్ల అరుణ, నళినీకాంత్

విశేషాలు

-జి. వి. జి.



రేలంగి దర్శకత్వంలో మరో చిత్రం

"షూటింగ్ జూన్ 15 నుంచి," అన్నారు డైరెక్టర్ రేలంగి నరసింహారావు. చంద్రమోహన్, ముచ్చెర్ల అరుణ, శుభ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, నిర్మల, అత్తిలి లక్ష్మి పాల్గొనే శ్రీ కామాక్షి క్రియేషన్స్‌వారి చిత్రానికి కాశీ విశ్వనాథ్ కథ, మాటలు రాశారు. కృష్ణ – చక్ర సంగీతం, కోటేశ్వరరావు ఛాయ, రాజగోపాల్ కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే రామారెడ్డి "ఫస్ట్ షెడ్యూల్ జూన్ నెలాఖరు వరకు జరుగుతుంది. జూలై 15 నుండి మాసాంతంవరకు జరిగే రెండో షెడ్యూల్‌తోనే షూటింగ్ ముగుస్తుంది," అన్నారు.

"పండంటి కాపురానికి పన్నెండు సూత్రాలు"


"ఇది కూడా హాస్యరస ప్రధాన చిత్రం," అన్నారు రేలంగి నరసింహారావు. పై పేరున శ్రీదేవి ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్ ఆగస్టున ప్రారంభించే తొలి చిత్రంలో చంద్రమోహన్ హీరో.

'ఇద్దరు కిలాడీలు'లో భానుచందర్, విజయలలిత

తారకప్రభు మ్యూజికల్స్

"పశ్చిమ జర్మనీ సాంకేతిక నిపుణులతో తిరుపతిలో 'తారకప్రభు మ్యూజికల్స్' పేరున గ్రామఫోన్ రికార్డ్స్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించాము. ఈ ఫ్యాక్టరీ 1984 మార్చి నెలకు పని చేయడం ప్రారంభిస్తుంది," అన్నారు దాసరి నారాయణరావు మే 4న తన 35 జన్మదినోత్సవ సందర్భాన. తన జన్మస్థలమైన పాలకొల్లులో మహిళా కళాశాల నిర్మాణానికి రెండు లక్షల రూపాయల విరాళాన్ని కూడా ప్రకటించారు. "1983 మే నెల నుంచి ఏటా ఆరు చిత్రాలకు మాత్రమే పని చేయాలనే నిర్ణయం తీసుకున్నాను," అన్నారు దాసరి. ఈయనకు తమిళనాడు సమాచార శాఖామాత్యులు దుశ్శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు అందజేశారు.

'ఇల్లాలి కోరికలు'లో శోభన్‌బాబు, జయసుధ



టింగురంగడులో రామచంద్రుడు

గదిలో ప్రవేశించిన రామచంద్ర (జగ్గయ్య) చిక్కుచిక్కుమంటూ కూర్చొనున్న భార్య జానకి (షావుకారు జానకి) వంక చూశాడు. "వాట్, జానీ? లైటు వేసుకోకుండా చీకట్లో పడుకున్నావేంటి? ఆర్ యు ఆల్ రైట్? మరి, మనసులో బాగా లేదా? అలా అయితే—ఏ సినిమాకో, షికారుకో..." అని రామచంద్ర చెప్పేలోగా "నేనో విషయం అడుగుతాను. నిజం చెప్తారా? నేను ఇరవై ఏళ్ళక్రితం అమెరికా వెళ్లాను. గుర్తుందా?" అంది జానకి.

"ఎందుకు గుర్తులేదూ? మనకు పిల్లలు పుట్టరని డాక్టర్లు చెప్తే, టెస్ట్‌కోసం నేనే కదా పంపించాను?"

"అప్పుడు మీరు నాతో రాలేదు."

"నేనొస్తానంటే—నా పనులన్నీ పాడైపోతాయని నువ్వేగా రావద్దన్నావ్?"

"మగవాళ్ళు కోరికలు అణచుకోలేక మరో స్త్రీని కోరుకోవడం సహజమే అనుకోండి. కాని, అలాంటిమానసికదౌర్బల్యం మీలోనూ ఉందంటే..."

"ఒయ్! ఒయ్! దౌర్బల్యాలూ, దుర్మార్గాలూ అంటూ ఇవ్వాళ ఏమిటో కొత్త కొత్తగా మాట్లాడుతున్నావ్? ఏం జరిగిందోయ్?"

"రంగడు మంచివాడో—చెడ్డవాడో నాకుతెలీదు. కాని, 'మీరే నా తండ్రి' అంటూ అతను మీ దగ్గరికొచ్చాడంటే..."

"వాడొక బరితెగించిన రాస్కెల్. బ్లాక్ మెయిల్ చేసి నా దగ్గర డబ్బు కాజేయాలని ఒక కట్టుకథ కల్పించి, దానికి సపోర్ట్‌గా ఒక ఉత్తరం చూపించాడు. అంతే కాని, వాడు చెప్పిందాంట్లో ఏమాత్రం నిజంలేదు. ఆ చంద్రునిలోనైనా మచ్చ ఉంటుందేమోగాని, ఈ రామచంద్రునిలో మాత్రం ఏమాత్రం ఏ మచ్చా ఉండదు."



"ఈ సినిమాకు పంపించేదాకా
మా ఆవిడ ఏడుపు మానలేదు!"

"అనే ఇన్నాళ్ళూ అనుకున్నాను... కాని, రంగడు ఈ విషయం చెప్పాక..."

"ఓ స్టాప్ దట్ నాన్సెన్స్! డబ్బుకోసం వచ్చిన ఆ దొంగ వెధవని తన్ని తగిలెయ్యడం మానేసి—"

"వాడు డబ్బుకోసం వచ్చుంటే ఆ పని నేనే చేసుండేదాన్నండీ. కాని"...అంటూ జానకిఅంతటితో ఆగిపోయింది.

రామచంద్ర మారు మాటాడలేదు.

అనిల్ ప్రొడక్షన్స్ "టింగురంగడు" చిత్రాన్ని తాతినేని ప్రసాద్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తాతినేని ప్రకాశరావు నిర్మించారు. ఇటీవల ఈ చిత్రానికి పతాక సన్నివేశాలను పాండిచ్చేరి ఎర్రకొండల్లో చిత్రీకరించారు.



మాదాల రంగారావు సారథ్యంలో డైరెక్టర్ పి. పి. రెడ్డి చిత్రం "నవోదయం"

"తొలి భారతీయ మహిళా విప్లవ చిత్రం. మన జాతిపిత బాపూజీకి అంకితమిస్తున్నాం," అన్నారు మాదాల రంగారావు. ఈయన కథ, నిర్మాణ సారధ్యంలో చైతన్య ఆర్ట్ పిక్చర్స్ "నవోదయం" ప్రతి అబల సబలగా మారినప్పుడే నవోదయం సిద్ధిస్తుందని నిరూపించే చిత్రం. "మహిళ ఏలుతూన్న మన దేశంలో మగువల మాన ప్రాణాలకు అంతగా రక్షణ ఉండడంలేదు. మహిళలలో ఉన్న శక్తి మేల్కొనాలని ప్రబోధించే ఈ చిత్రం ఎందరికో కనువిప్పు కలిగిస్తుంది," అన్నారు ఈ చిత్రానికి దర్శకత్వం వహించే పి. చంద్రశేఖరరెడ్డి. చక్రవర్తి స్వరకల్పనలో త్వరలో పాటలు రికార్డవుతాయి. "ఆగస్ట్ 15న షూటింగ్ మొదలెడుతున్నాం," అని తెలియజేశారు నిర్మాత పి. లలిత.


పూల పల్లకీలో ముళ్ళబాట

జ్యోతి (దేవికారాణి) హడావిడిగా సూట్‌కేస్ సర్దుకొని బాధతో తన రూమ్‌మేట్ ఉష (ఫణి) వంక తిరిగింది. "ఉషా! అందం, ఆశ, డబ్బు — ఏ పజిల్ని వేసేప్పుడూ మర్చిపోలేను. ఆ పజిల్ తప్పింది కదూ? ఆ పజిల్ని వేసే... అవును. అందం మనకు తెలియకుండా మననుంచి వెళ్లిపోతుంది; అణగారిపోతుంది. ఆశ ఉన్నా — తీరటం మన చేతుల్లో లేదు. కాని, డబ్బు... అవును డబ్బే... నిజంగా డబ్బే — అదే అన్నిటికీ మూలం..." అంటూ అప్పుడే వచ్చిన స్వప్న (అరుణ)ను చూస్తూ, "ఎస్, స్వప్నా! డబ్బు పరువుని, ప్రతిష్టను కొనగలుగుతుంది. శీలాన్ని రక్షించగలుగుతుంది. కనుక, మనలాంటివాళ్ళు ఏమీ చెయ్యలేరు. కాని, నేను చిన్న పిట్టను. గాలివాటుకి కొట్టుకుపోతాను... అలాగే కొట్టుకు పోతూనే ఉన్నాను." అంటూ జ్యోతి ఏకాయెకీన బయలుదేరింది. స్వప్న, ఉష నిర్ఘాంతపోయి అలాగే చూస్తూండిపోయారు. గేటు దగ్గర, జ్యోతికి అప్పలకొండ ఎదురై, "అమ్మా, యెళ్లిపోతున్నావా, తల్లీ! సూడమ్మా... నీ దగ్గర ఎన్నోసార్లు డబ్బు తీసుకున్నాను. అమ్మా, ఈ పది రూపాయలు ఉంచుకో. ఇది కేష్ కాదమ్మా. ఈ ముసలి తాత యిచ్చే పసుపు కుంకుమ. తీసుకోమ్మా—తీసుకో!" అని గద్గద స్వరంతో అంటే — జ్యోతికి ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది.

జూన్ మొదటి వారంలో రీరికార్డింగ్ పూర్తి చేసుకుని, జూన్ మూడవ వారంలో విడుదలయ్యే శ్రీ దుర్గా మూవీ ఎంటర్‌ప్రైసెస్ "పూలపల్లకి" చిత్రంలో శ్రీధర్, ప్రతాప్‌పోతన్, నూతన్‌ప్రసాద్, ఈశ్వరరావు, పి. ఎల్. నారాయణ, భానుచందర్, వశీకాంత్, రాఘవేంద్రరావు, లక్ష్మీచిత్ర ఇతర పాత్రధారులు. తోటకూర ఆశాలత కథకు చిట్టిబాబు, పి. ఉమామహేశ్వరరావు సంభాషణలు రాశారు. ఇళయరాజా స్వరకల్పనలో శ్రీశ్రీ, వాగ్భైరవ, కె. రాజేశ్వరరావు గీతాలు రాశారు. పి. ఉమామహేశ్వరరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కోనేరు అమ్మాజీ నిర్మాత.

'ఏటవాలో' భువన





'చలాకీ చెల్లెమ్మ'లో హలం

"ఇంటికొక చరిత్ర"

"చంద్రమోహన్ సరసన శశిపూర్ణిమ అనే కొత్త అమ్మాయిని పరిచయం చేస్తున్నాం," అన్నారు ఆదిత్య ఆర్ట్స్‌వారి పై చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కట్టా సుబ్బారావు. ఏడిద గోపాలరావు నిర్వహణలో తాడి సత్యానందం, పుప్పల ఆదినారాయణ నిర్మించే ఈ చిత్రానికి డి. వి. నరసరాజు, వేటూరి, చక్రవర్తి, రాజారాం, కృష్ణమోహనరావు, శంకరరావు, నరసింహారావు, కనకారావు తెరవెనుక కృషి చేస్తారు. జులై నుంచి సెప్టెంబర్‌లోగా షూటింగ్ ముగుస్తుంది.

దీపక్‌రాజ్ పిక్చర్స్ తొలి చిత్రం

"మే 18 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్ పూర్తిచేశాం. మలి షెడ్యూల్ జూన్ 5 నుంచి నెలాఖరు వరకు జరుగుతుంది," అన్నారు దీపక్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రాంముదిరాజ్, వీరాస్వామి యాక్స్ నిర్మించే తొలి చిత్రంలో చిరంజీవి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, సాక్షిరంగారావు, అరుణకుమార్, జయంతి, గౌరి, భానుచందర్, నూతన నాయిక సితార పాత్రధారులు. మద్దిపట్ల సూరి సంభాషణల కర్త. సి. నారాయణరెడ్డి, గోపి గీతాలకు రమేష్ నాయుడు స్వరకర్త. సత్తిబాబు ఛాయ, జోగారావు శిల్పం, మార్తాండ్ కూర్పు నిర్వహిస్తున్నారు. గాదిరాజు కేశవరావు, పి. ఎల్. శ్రీనివాసరావు, ఎ. సుధాకర్ సహకార దర్శకులు.

సినిమా

మొండి ఘటంలో వెర్రి నాగన్న

ప్లీడరు రామానందం (రావి కొండలరావు) వద్దకు నాగన్న (రాళ్ళపల్లి)ఏడ్పుముఖంతో వచ్చాడు. "ప్లీడరుగారండీ ... ప్లీడరు అయ్యబాబోయ్ ! రచ్చించండి బాబోయ్, రచ్చించండి ! ఏడుపు ఆపమని చెప్పరేటండీ ?"

"చెబితే ఎక్కువ చేస్తావేమోనని. కానిచ్చేయ్— ఓ పని అయిపోతుంది," అన్నాడు రామానందం తాపీగా.

నాగన్న ఏడ్పు ఆపి, నొసలు చిట్లించాడు. "కనీసం ఏం జరిగిందని కూడా అడగరేటండీ ?"

"ఏడుపు ఆపాక ఎలాగూ చెప్తావు గదా ? సరే ... ఇప్పుడేం జరిగింది ?"

"అయ్యబాబో ... అయ్యబాబో ... అది మాత్రం అడక్కండి."

రామానందంకు విసుగొచ్చింది. "సరే ... చెప్పకు – వెళ్ళు !"

"అయ్యబాబో — నిజంగా అడగొద్దని కాదండి ... అది గుర్తొస్తే నాకంత బాధగా వుంటుందండి. అసలేటంటేనండీ — ఆ సుబ్బిడి కాలు నేను యిరగ్గొట్టిన మాట నిజమేనండి. మా తిలకం కూడా చూసిందండి."

"ఆగాగు. ముందా సుబ్బడెవడు ? తిలకం అనబడే ఆ నారీ తిలకం ఎవరు ? వివరంగా చెప్పవయ్యా !"

"అయ్ ... సుబ్బడంటే నా బామ్మర్దండి."

"మరి ... తిలకం ?"

"అయ్ ... అది సాయానా ఆడి అక్కేనండి."

"అంటే, నీ భార్యా ?"

"కాదండి. ఆడు నా బామ్మర్దే కానీండి — అది నా బార్య కాదండి." దాంతో రామానందం బుర్ర వేడెక్కిపోయింది.

రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో దగ్గుబాటి భాస్కరరావు నిర్మించే అనంతలక్ష్మి ఇంటర్నేషనల్‌వారి "మొండి ఘటం" చిత్రంలో చిరంజీవి, సత్యనారాయణ, గుమ్మడి, ప్రసాద్‌బాబు, రాధిక, అన్నపూర్ణ వగైరా తారాగణం.



'ప్రేమ సంకెళ్లు' లో శ్యామల

"ముమ్మిడివరం బాలయోగీశ్వర చరిత్ర"


ముమ్మిడివరం బాలయోగీశ్వరుల చరిత్రను కూలంకషంగా తెలియజేసే రెండురీళ్ళ డాకుమెంటరీ వర్ణచిత్రాన్ని సర్దార్ వేగి నారాయణమూర్తి సమర్పణలో స్వాతిచిత్ర నిర్మించింది. ఆ పవిత్రమైన క్షేత్రాన్ని దర్శించనివారు ఈ చిత్రంలో పెదబాల యోగీశ్వరుల సాక్షాత్కారాన్ని పొంది తరించవచ్చు. వ్యాఖ్యానకర్త : కృష్ణమోహన్. వ్యాఖ్యాత : భూసారపు. సంగీతం : ఎస్. రాజేశ్వరరావు. ఛాయ : రామారావు. కూర్పు : పి. వెంకటేశ్వరరావు. త్వరలో విడుదలయ్యే ఈ చిత్రాన్ని విజయప్రకాష్ దర్శకత్వంలో డాక్టర్ వేగి నాగేశ్వరరావు, మోరం వెంకటలక్ష్మి నిర్మించారు.

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో భార్గవ విఠల్ కంబైన్స్ చిత్రం

"మా పిక్చర్‌లో ఇద్దరు హీరోలున్నారు," అన్నారు డాక్టర్ టి. కె. ఎం. ఛటర్జీ. ఈయన సమర్పణలో భార్గవ విఠల్ కంబైన్స్‌వారి చిత్రంలో చంద్రమోహన్, మురళీమోహన్, ప్రభ, సుహాసిని, రావు గోపాలరావు, కొత్త నటి కమలా కామేష్ ప్రధాన భూమికలు నిర్వహిస్తారు. గణేశ్‌పాత్రో సంభాషణలు, ఉదయరాజ్ ఛాయ, చక్రవర్తి సంగీతం, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, కె. సత్యం కూర్పు, గూనా సహదర్శకత్వంతో కె. సత్యనారాయణ, ఎస్. గోపాలరెడ్డి నిర్మాతలు. "మొదటి షెడ్యూల్‌ను జూన్ 9 నుంచి 15 వరకు ప్లాన్ చేశాం" అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే తాతినేని ప్రసాద్.

"అమ్మాయి మనసు"

"జూన్ 11న ఫస్ట్ సాంగ్ రికార్డ్ చేస్తాం. సెప్టెంబర్–నవంబర్ మధ్యలో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు చేకూరి కృష్ణారావు. ఈయన తొలిసారిగా దర్శకత్వం నెఱపే శ్రీనివాస చక్రవర్తి ఫిలివ్స్ వారి పై చిత్రంలో చంద్రమోహన్, శరత్‌బాబు, జయసుధ ముఖ్యభూమికలు నిర్వహిస్తారు. రాజన్–నాగేంద్ర సంగీత దర్శకులు.



The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును 1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు:
శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్
కొల్లం-కేరళ
ఫోన్: ఆఫీస్: 2244, 4484 మిల్లు: 2266, 4611
Trade Enquiries Solicited from wholesale dealers only

సినిమా

డైరెక్టర్ పి. సాంబశివరావు చిత్రాలు

"ప్రేమ నక్షత్రం" చిత్రం జూన్ విడుదల. "ఎంత ఘాటు ప్రేమయో" చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. పద్మాలయవారి "ఈనాడు", జూలై 10వ శ్రీ సారథీ స్టూడియోస్‌వారి చిత్రం, సెప్టెంబర్‌లో సురేష్ ప్రొడక్షన్స్ చిత్రం ప్రారంభమవుతాయని డైరెక్టర్ పర్వతనేని సాంబశివరావు తెలియజేశారు.

విజయనిర్మల దర్శకత్వంలో కొత్త చిత్రం

"పరుచూరి బ్రదర్స్ కథ,మాటలు రాశారు", అన్నారు విజయనిర్మల ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కృష్ణ హీరోగా ఎస్. మోషే సమర్పించే శ్రీ విజయరామ పిక్చర్స్ తొలి చిత్రానికి చక్రవర్తి సంగీత దర్శకుడు. "షూటింగ్ ఆగస్టు నుంచి," అన్నారు నిర్మాత అట్లూరి తులసీదాస్.



'కలలు కనే కళ్ళు'లో ప్రతాప్‌పోతన్, అరుణ

హిందీ చిత్ర విచిత్రాలు

★ షేక్స్‌పియర్ "కామెడీ ఆఫ్ ఎర్రర్స్" ఆధారంగా పదేళ్ళ క్రితం కిశోర్‌కుమార్ "దో దూని చార్" చిత్రాన్ని ద్విపాత్రాభినయం చేస్తూ నిర్మించాడు. ఫ్లాప్ అయింది. అదే కథను "అంగూర్" పేరున గుల్జార్ ఇటీవల రూపొందిస్తే హిట్ అయింది.

★ "సెవెన్ బ్రైడ్స్ ఫర్ సెవెన్ బ్రదర్స్" ఆంగ్ల చిత్రం మూలంగా కొన్నేళ్ళ క్రితం ఐ.ఎస్. జోహార్ "కిత్నా బదల్‌గయా ఇన్సాన్" తీశాడు. పరాజయం పొందింది. దాని ఆధారంగా ఇటీవల తెరకెక్కిన "సత్తే పె సత్తా" హిట్ అయింది.

★ పదేళ్ళ క్రితం రామ్‌దయాళ్ "దోరహా" అనే చిత్రాన్ని తయారుచేశాడు. ఇటీవల ఆ చిత్రం రీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు పెట్టాడు. సాధారణంగా రీ సర్టిఫికేట్‌ను చిత్రాన్ని రెండోసారి చూడకుండానే ఇవ్వడం రివాజు. కాని, ఈ చిత్రాన్ని సెన్సార్‌వారు మళ్ళీ చూసి, ఆరుచోట్ల కత్తిరింపులు సూచించారు.

★ 30 ఏళ్ళ క్రితం హిట్ అయిన ఫిల్మిస్తాన్‌వారి "నాగిన్" సంగీత ప్రధాన చిత్రానికి అప్పుడు 'ట్రెయిలర్' తయారు చేయలేదుగాని, ఇటీవల కొన్ని కేంద్రాలలో విడుదలకు ముందు 'ట్రెయిలర్'ను తయారుచేశారు.

★ "మై ఇన్తకామ్ లూంగ" అనే చిత్రంలో ధర్మేంద్ర షూటింగ్‌ను ఆయిదురోజులలో పూర్తి చేయడమే కాకుండా తన డబ్బింగ్ వర్క్‌ను పూర్తిగా 24 గంటలలో నిర్విరామంతో పూర్తి చేసేశాడు.

హైదరాబాద్‌లో మరో కలర్ లాబ్

శ్రీ సారథీ స్టూడియో ఆవరణలో వెలకొల్పబడే జెమినీ కలర్ లేబరేటరీ కాక కోటి రూపాయల వ్యయంతో అత్యాధునికంగా ఎల్. వి. ప్రసాద్ నిర్మించే ప్రసాద్ కలర్ లేబరేటరీ దసరానుండి ప్రాసెసింగ్ మొదలెట్టుతుంది. ఇందులో 8, 16, 35, 70 ఎం. ఎం. ప్రింట్ల ప్రాసెసింగ్ వీలుంది.

రాఘవేంద్రరావు దర్శకత్వం వహించే పద్మాలయా హిందీ చిత్రంలో శ్రీదేవి నాయిక

"ఊరుకి మొనగాడు – చిత్రాన్ని హిందీలో తీస్తున్నాం" అన్నారు జి. ఆదిశేషగిరిరావు. ఈయన జూన్‌నుంచి నిర్మించే పద్మాలయావారి హిందీచిత్రంలో జితేంద్ర, శ్రీదేవి, అమ్జాద్‌ఖాన్, ప్రేమ్‌చోప్రా, అస్రానీ, శక్తికపూర్ ముఖ్యభూమికలు నిర్వహిస్తారు. కాదర్‌ఖాన్ మాటలు, ఇందీవర్ గీతాలు, బప్పీలహరి సంగీతంతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు. ★


"రెడ్ అండ్ వైట్
తాగే మాలాంటి
వారి మాటే వేరు!"
RED & WHITE
KINGS
STATUTORY WARNING
CIGARETTE
SMOKING IS INJURIOUS TO HEALTH

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

"తీరా అక్కడి కెళ్ళాక తను ఒడ్డున నిలబడి భార్యను నదిలోకి దిగి స్నానం చెయ్యమన్నాడు. ఆ నీటిలో నాలుగడుగులు వెయ్యగానే సుడిగుండంలో చిక్కుకుపోయింది. అప్పటినుంచే అతను ఈ మానసిక సంక్షోభంలో పడ్డాడు." ఓ క్షణం ఆగి సుజాత ముఖంలోకి చూస్తూ మళ్ళీ ప్రారంభించాడు.

"అదే ఆలోచన. అదే మరో వ్యాధిగా ముదిరి పోయింది. అతను నీతో చెప్పిన వాస్తవాలు చాలా ఉన్నాయి. అయితే తిరగేసి చెప్పాడు. తేడా అదే! మేమిద్దరం చదువుకొనే రోజుల్లో కాలవలో ఈత వెయ్యడం అంటే నాకు సరదా ఉండేది. వీడేమో నీళ్ళు చూస్తే పారిపోయేవాడు.

బాగా చిన్నప్పుడు ఎప్పుడో కాలుజారి ఊరి బయట చెరువులో పడ్డాడట. అక్కడే ఉన్న జీతగాడు బయటికి లాగాడు. అప్పట్నుంచీ వాళ్ళమ్మగారు వీడిని నీళ్ళ దరిదాపులకు పోనిచ్చేదికాదట.

భార్య నీళ్ళల్లోపడి మునుగుతూ, తేలుతూ ఉంటే ఒడ్డున నిలబడి నిస్సహాయంగా చూడాల్సి వచ్చింది. అది ఎంత మానసిక వ్యధను కలుగ జేస్తుందో వేరే చెప్పక్కర్లేదు. దరిదాపుల్లో జనం కూడా లేరు. ఆమె అలాపోయింది.

వాడికి మతి చలించింది.

వ్యాధి ముదిరింది.

నేను మద్రాసు తీసుకెళ్ళి మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాను. కాని వాడి మానసిక ఆరోగ్యంతోపాటు శరీరం కూడా కృశించిపోసాగింది.

ఇంటికి తీసుకెళ్ళాను.

నాదగ్గరే పెట్టుకున్నాను.

ప్రసాద్ నీతో చెప్పింది నిజమే. మా ఇల్లు అడయార్ బీచ్ దగ్గరలో ఉన్నది. కన్సల్టేషన్ క్లినిక్ కూడా ఇంట్లోనే పెట్టాను. నా దగ్గర ఒక యువతి అసిస్టెంట్‌గా పనిచేస్తున్నది. ఆమెకు కూడా ఆ ఇంట్లోనే ఉండటానికి ఓ గది ఏర్పాటు చేశాను. ఆమె రోజూ సముద్రంలో ఈతకొడ్తూ ఉంటుంది.

ఆమె ప్రోత్సాహంతో నేనూ అప్పుడప్పుడు స్విమ్మింగ్‌కు వెళ్తూ ఉంటాను.

"ఆమెను మీరు ప్రేమిస్తున్నారా ?"

"లేదు. ఆమె అంటే నాకు ఇష్టమే. షి ఈజ్ ఎ గుడ్ డాక్టర్. అంతవరకే! నిజం చెప్పాలంటే ఆమెను ప్రేమిస్తున్నానో లేదో నాకేం తెలియదు."

"ఆయన మీ దగ్గర ఎంతకాలం ఉన్నారూ?" ఏదో ఆలోచిస్తూ అడిగింది సుజాత.

"పిచ్చాసుపత్రిలో నాలుగు నెలలూ, ఆ తర్వాత నా దగ్గిర పది నెలలూ ఉన్నాడు."

"పూర్తిగా నయం కాకుండానే ఎందుకు పంపించివేశారూ ?"

"నేను పంపించలేదు."

"మరి ?"

"పారిపోయాడు. ఇంకో ఐదారు నెలలు ట్రీట్‌మెంటు తీసుకుంటే పూర్తిగా స్వస్థత చేకూరేది. అర్థాంతరంగా వెళ్ళిపోయాడు. వాడి కోసం ఎంతో వెదికాను. వాళ్ళ స్వగ్రామం తూర్పు గోదావరిజిల్లా, కోనసీమలో, కొత్తపేట తాలూకాలో ఉన్నది. ఆ గ్రామం పేరు అడివి. అక్కడికి వెళ్ళి విచారించాను. అంతకు ముందే ఆ ఊళ్లో ఉన్న ఆస్తినంతా అమ్ముకొని వెళ్ళిపోయాడని తెలిసింది. విజయవాడ దగ్గర్లో వాళ్ల అత్తవారి ఊరుంది. అక్కడా వాకబు చేశాను. వైజాగ్ వెళ్ళి చూశాను. అక్కడా అతని ఆచూకీ తెలియలేదు. నాలుగు రోజుల్నాడు హఠాత్తుగా అదృష్టంకొద్దీ ఎయిర్ పోర్టులో కన్పించాడు. కొద్ది నిముషాలు అటూ ఇటూ అయినా తప్పించుకుపోయేవాడే !"

"డాక్టర్ మీరు హైదరాబాద్ ఎందు కొచ్చారు ?"

"ప్రసాదు కోసమే. వాడిక్కడున్నట్లు తెలిసింది."

"ఎలా తెలిసింది ?"

"నా కొలీగ్ డాక్టర్ ప్రసాదును ఓసారి నా క్లినిక్‌లో చూశాడు. వీడి కేసు అంతా అతనికీ తెలుసు. అతను ఇప్పుడు ఇక్కడే ఉంటున్నాడు. మీ ఇద్దర్నీ సూపర్ బజార్లో ఓ రోజు చూశాడట. గతవారం మద్రాసు వచ్చినప్పుడు చెప్పాడు. ప్రసాదు మళ్ళీ పెళ్లి చేసుకున్నాడనేసరికి నిజంగానే నాకు చాలా బాధ కలిగింది. అతని మానసిక స్థితి తెలిసిన వాళ్ళెవరూ అతనికి పిల్లనివ్వరు.

తెలిస్తే ఏ స్త్రీ వాడిని వివాహం చేసుకోవ డానికి ఇష్టపడుతుంది ?

వీడి పిచ్చి చేష్టలకు ఏ అమాయకురాలు బలైపోయిందోనని బాధపడ్డాను" కొంచెం ఆగి మళ్ళీ అన్నాడు.

"ప్రసాదును మద్రాసు తీసుకెళ్ళి ట్రీట్‌మెంటు ఇవ్వాలనుకున్నాను. ఇప్పుడు అతని జీవితంతోపాటు మరో అమాయకురాలి జీవితం కూడా ముడిపడి ఉంది. అందుకే హైదరాబాద్‌కు వచ్చాను. వచ్చే, ముందు నా కొలీగ్ అన్నానే ఆ డాక్టరుకు ఫోన్‌చేసి చెప్పాను.

నేను వచ్చినరోజే గుర్తించాను ప్రసాదు ప్రవర్తనమీద నీకు ఎలాంటి అనుమానం రాలేదని. నువ్వు మా దగ్గరకు వచ్చినప్పుడల్లా, మేము మాట్లాడటం మానెయ్యడాన్ని, నువ్వూ గమనించే ఉంటావనుకుంటాను. నిన్ను చూడగానే మాటలు మార్చేసేవాళ్ళం. వాడి మానసిక స్థితిని నీకు తెలియకుండా ఉంచి, అతడ్ని ఆరోగ్యవంతుడ్ని చెయ్యాలని ప్రయత్నించాను. కాని వాడు మొండి కేశాడు. ఒక పట్టాన లొంగిరావడంలేదు. మనిషిలో వ్యాధి ముదిరిన లక్షణాలు కన్పిస్తున్నాయి. చివరకు ఏం జరిగిందో నువ్వే చూశావు.

ఈ నాలుగురోజులుగ ప్రసాదు మానసిక స్థితిని పరిశీలించి, విశ్లేషణ చేశాను. దానికి అనుగుణంగానే చికిత్స జరగాలి. అందుకే ఈ నాటకం ఆడాలి. నీకు మతి చలించినట్లు అతన్ని నమ్మించాలి."

జరిగిన కథ - 17 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వట్టి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్లయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానికి కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది. శరత్ భార్య సునంద తనలాగే ఉంటుందనీ, ఈత నేర్చుకొంటూ నీళ్ళల్లోపడి మరణించిందనీ భర్త ద్వారా విన్న సుజాత శరత్తే ఆమెని చంపి వుంటాడని అనుకొంటుంది. సుజాత ఏవేవో పీడ కలలు కంటుంది. శివప్రసాద్ ఢిల్లీ వెళ్లటానికి టికెట్ బుక్ చేసుకొంటాడు. సుజాత శరత్‌ని ఇంకా అనుమానిస్తూనే వుంటుంది. సుజాతకు పసుపు కొమ్ముమ్మ, పసుపుతాడుతో తన పెళ్లైన వైనం గుర్తొస్తుంది. క్యారియర్ మీల్స్ తెచ్చిన శరత్‌ను చూసి విస్తుపోతుంది. ఆ రాత్రి తనకు కాపలా పెట్టుకున్న పనిచేసే నర్సమ్మ కూతురు సుజాతని శరత్‌బాబే నీళ్లల్లో పడేసివుంటాడని అనుమానిస్తుంది సుజాత. ఇంతకీ అసలు పిచ్చివాడు శివప్రసాదేననీ, అతను తనకు స్నేహితుడేకాక పేషెంట్‌కూడానని సుజాతకు చెప్తాడు శరత్‌బాబు. సుజాత సహకారంతో అతన్ని మార్చటానికి ప్రయత్నిస్తుంటాడు. శివప్రసాద్‌కి ఇంతకుముందే పెళ్లయిపోయిందనీ, ఆమె పేరు సునందనీ, పుష్కర స్నానాలకు వెళ్లి కృష్ణానదిలో మునిగిపోయిందనీ చెప్తాడు శరత్ సుజాతకు. తనకింకా పెళ్లి కాలేదనికూడా చెప్తాడు.

"అనార్డు సంగతి అలా ఉంచి ఇప్పుడాయన మానసికస్థితి ఎలా ఉందో చెప్పండి. నన్ను పిచ్చి దాన్నిలా నటించమన్నారు. మీరు చెప్పినట్టే చేశాను. ఆయన నిజంగానే నాకు పిచ్చి అని నమ్ముతున్నారు. నేను పిచ్చిదాన్నయిపోతే ఆయన పిచ్చి తగ్గిపోతుం న్నారు. నాకంతా ఏదో గందరగోళంగా ఉంది. ఇది ఏ రకమైన చికిత్సో నాకు అర్థం కావడంలేదు. నాకంతా అయోమయంగా ఉంది."

"తొందరపడకండి. అప్పుడే అంత ఖంగారుపడి పోతే ఎలా? మీరిలావచ్చి కూర్చోండి. మాట్లాడాల్సింది చాలా ఉంది."

"ఆయన వచ్చేస్తారేమో?"

"ప్రసాదు తోటలో ఉన్నాడు. నేనూ వస్తున్నానని చెప్పాను. నేను వెళ్ళేంతవరకూ అక్కడే కూర్చుంటాడు. మీరిలా వచ్చి కూర్చోండి త్వరగా."

సుజాత శరత్‌బాబు ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చున్నది.

"మీకు మతి భ్రమించిందని అతనికి నమ్మకం కలిగించడం ట్రీట్‌మెంటులో మొదటి భాగం మాత్రమే. ఇప్పుడు ప్రసాదు కాన్‌సన్‌ట్రేషన్‌అంతా మీమీదనే ఉంది. మీ గురించే ఆలోచిస్తున్నాడు. అతని కాన్‌షస్ మైండులో మీ గురించిన ఆలోచన తప్ప మరొకటిలేదు. అది మెల్ల మెల్లగా అతనికి తెలియకుండానే సబ్‌కాన్‌షస్‌లోకి ఇంకిపోతుంది. ఆ దశను చేరుకోవడానికి కొంతకాలం పడుతుంది."

"అంటే? అంతవరకూ నేను ఈ పిచ్చివేషాలు వేస్తూనే ఉండాలా? నా వల్లకాదు. నా కేదో భయం భయంగా ఉంది. ఇహ నేనీ నాటకం ఆడలేను. ఇలా కొన్నాళ్ళపోతే నేను నిజంగానే పిచ్చిదాన్ని అయిపోవచ్చు" సుజాత కంఠం కంపించింది.


"నేను ముందే చెప్పాను. హెచ్చరించాను. మధ్యలో ఆపేస్తే అసలుకే మోసం వస్తుందని. బెడిసికొట్టే ప్రమాదం ఉందని."

"మీకు పుణ్యం ఉంటుంది నాకేదైనా మందిచ్చి పిచ్చిదాన్ని చెయ్యండి. నాకు ఈ బాధ తప్పుతుంది. నేను భరించలేను."

సుజాత ముఖంలోకి చూస్తూనే గాభరా పడిపోయాడు శరత్‌బాబు.

"కొద్దిరోజులు ఓపిక పట్టండి. ఓర్చుకోండి. మీ భర్త కోసం ఆ మాత్రం త్యాగం చెయ్యలేరా?"

"ఆయన కోసం ఏమైనా చేస్తాను. కాని



"సుజాతమ్మగారూ? దొడ్డితలుపు తెరవండమ్మా?" అంటూ నర్సమ్మ తోటలోకి వచ్చింది. పొద్దువాలిపోతూ ఉంది. రివ్వున గాలి వీస్తున్నది. క్రితంరోజు విచ్చి వాడిన మల్లెలు గాలికి రాలి నేలంతా పరుచుకుంటున్నాయి.

"ఆఁ వస్తున్నా పద."సుజాత లేచి నిలబడింది.

"ప్రసాదెలా ఉన్నాడో చూసొస్తా!" అంటూ శరత్‌బాబు కూడా లేచాడు.

24

"ఆయనగారిప్పుడు నన్ను పూర్తిగా పిచ్చిదాననే నమ్ముతున్నాడు.'!

"అయితే బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు ఈ సంవత్సరం మీకే రావాలి!" నవ్వుతూ అన్నాడు శరత్‌బాబు.

ఇలా పిచ్చిదానిలా...'' ఆమె గొంతు పూడిపోయింది. దుఃఖం ముంచుకొస్తున్నది.

''మనం రేపు మద్రాసు వెళ్ళిపోతున్నాం. ప్రసాదు మీకింకా చెప్పలేదా ?''

''లేదు. ఎందుకూ ?'' ఆమె ఆశ్చర్యానికి అవధుల్లేవు.

''మీకు ట్రీట్‌మెంటు ఇప్పించడానికి.''

''నాకా ?'' ఆమె మనసులో చీకటి తెరలు కమ్మాయి. ఆమె మెదడు శూన్యం అయిపోయింది.

''అవును మీకే ! మతి స్థిమితంలేని మనిషికి చికిత్స అవసరంగదా?''

''డాక్టర్ !'' సుజాత వెర్రిగా అరిచింది.

''నీకు పిచ్చిపట్టింది. అందర్నీ పిచ్చివాళ్ళను చేస్తున్నావ్. అసలు పిచ్చివాడివి నువ్వే ! నువ్వే !''

''కరెక్ట్ మాడ్యులేషన్. ఆ మూడ్‌లో నువ్వు డైలాగులు చెప్పాలి ! దాని ఎఫెక్టు ప్రసాదుమీద బాగా పనిచేస్తుంది. అయితే మీరు ఆడుతున్నది నాటకం అని మర్చిపోకూడదు. పాత్రలో లీనం కాకూడదని ముందే చెప్పాను.''

సుజాతలో పెల్లుబికిన ఉద్రేకం నీళ్ళుపోసిన కుంపటి నిప్పులా చల్లారిపోయింది.

''మద్రాసు ఎందుకో సరిగా చెప్పండి'' కుదుట పడి నిర్లిప్తంగా అన్నది సుజాత.

''నేను మీచేత ఈ నాటకం అంతా ఆడించింది ఎందుకో తెలుసా? ఎలా అయినా ప్రసాదును నాతో మద్రాసు తీసుకెళ్ళాలని. మళ్ళీ నా దగ్గిరే అట్టే పెట్టుకొని పూర్తిగా స్వస్థత చేకూరేదాకా చికిత్స చేయాలని మధ్యలో పారిపోయాడని మీకు చెప్పాను గదా? అలా నా దగ్గిరనుంచి పారిపోయాక ఏంచేశాడో మీకూ తెలుసు. అసలు నేను ఇక్కడకు వచ్చింది అందుకేనని మీకు చెప్పాను, వాన్ని ఎలాగయినా నాతో తీసుకెళ్ళి క్లినిక్‌లో చేర్పించాలని. ఈ వారం రోజుల నుంచీ నేను చేస్తున్న ప్రయత్నం ఒదే. ఎన్నో రకాలుగా మాయచేసి తీసుకెళ్ళాలని చూశాను. కాని నా ప్రయత్నం ఫలించలేదు. బలవంతంచేసి తీసుకెళ్తానేమోనని వాడికి అనుమానంవచ్చినప్పుడల్లా ఇల్లు వదిలి పారిపోతున్నాడు. మీరు ఉన్నారు కనకనే తిరిగి వస్తున్నాడు. అందుకే మిమ్మల్ని ఈ నాటకం ఆడమన్నాను. మీ కోసం అయినా వస్తాడేమోనని ఈ ప్రయత్నం చేశాను. నా ప్రయత్నం ఫలించింది. మిమ్మల్ని మద్రాసు తీసుకెళ్ళి నా క్లినిక్‌లో చేర్పించి ట్రీట్‌మెంటు ఇప్పించాలనే అభిప్రాయాన్ని వాడి మనసులో నాటుకొనేట్టు చేయగలిగాను. నా ఉద్దేశ్యం నెరవేరింది. మీతోపాటు వాడూ ఉంటాడు నా క్లినిక్‌లోనే. మళ్ళీ వాడికి నా ట్రీట్‌మెంటు కొనసాగించే అవకాశం దొరుకుతుంది.

ఇప్పుడు అర్థం అయిందా ? ఈ నాటకం ఎందుకు ఆడానో ?''

''అయితే బెస్టు డైరెక్టర్ అవార్డు మీకే ఇవ్వాలి'' సుజాత పెదవులపై చిరునవ్వు చిందింది.

''ఈ రాత్రే ప్రసాదు మీతో చెప్పొచ్చు ! ఏదో సాకుపెట్టి చెప్తాడు. 'మద్రాసు వెళ్ళి సర్దాగా నాలుగురోజులు గడిపి, అక్కడనుంచి ఊటీ వెళ్ళి బెంగుళూరుమీదగా హైదరాబాద్ తిరిగి వద్దా'మని చెప్పొచ్చు. ప్రసాదు మాటలు మీరు నమ్మినట్టే నటించాలి.''

''వండర్‌ఫుల్ ! హనీమూన్ ! హనీమూన్ !'' చప్పట్లుకొడ్తూ బిగ్గరగా నవ్వసాగింది సుజాత.

''సుబర్బ్ ! అట్లాగే యాక్ట్‌చెయ్యాలి.''

''పెళ్ళయిన సంవత్సరానికి హనీమూన్ !''

''నో ! నో ! అది ఆర్టిస్టు స్వంత డైలాగ్. స్క్రిప్టులో లేదు'' ఆమె నవ్వులో నవ్వు కలిపి నవ్వుతూ అన్నాడు శరత్‌బాబు.

''ఒకవేళ పిచ్చాసుపత్రిలో చేర్పించడానికి తీసుకెళ్తున్నానని చెప్తేనో ?'' చిలిపిగా చూస్తూ అన్నది సుజాత.

''ఊఁ ఊఁహూఁ! అలా చెప్పడు.''

''ఎందుకని ?''

''పిచ్చివాళ్ళను పిచ్చి ఆసుపత్రిలో చేర్పిస్తున్నా మని మతి ఉన్నవాడెవడూ చెప్పడు.''

''మతిపోయిన వాళ్ళగురించి ఇప్పుడు మనం మాట్లాడుతున్నది.''

శరత్‌బాబు ఓక్షణం గాలి పీల్చడం మానేశాడు!

''ఓహో మీరనేది అదా ? పూర్తిగా పిచ్చి వాళ్ళయిపోయిన వాళ్ళతో ఇలాంటి ఇబ్బందులు ఏమీ ఉండవు. వాళ్ళను పిచ్చాసుపత్రిలో ఉంచినా వాళ్ళెక్కడ ఉందీ వాళ్ళకు తెలియదు. ఎటొచ్చీ మధ్యస్థస్థితి ఉన్నవాళ్ళతోనే ఈ ఇబ్బందులన్నీ. వాళ్ళతో చాలా సున్నితంగా, జాగ్రత్తగా మసులు కోవాలి. ఇప్పుడు ప్రసాదు సరిగా అదేమానసికస్థితిలో ఉన్నాడు. నిన్ను మాయమాటలు చెప్పి మద్రాసు తీసుకెళ్ళాలనే ఆలోచనలో ఉన్నాడు. నాతో అలా చెప్తానని కూడా చెప్పాడు. రాత్రికి మరి మీతో ఎలా చెప్తాడో? ఏం చెప్తాడో? మీరుమాత్రం ప్రసాదు చెప్పింది నమ్మినట్టే ప్రవర్తించండి.''

శరత్‌బాబు క్షణం ఆగి ''అదుగో ప్రసాదు ఇటే వస్తున్నాడు'' అంటూ శరత్‌బాబు లేచి నిలబడ్డాడు.

''నేను తోటలోకి వెళ్తున్నాను, కొంచెం ఆగి మీరూ రండి. నేను చెప్పింది మర్చిపోవద్దు.''

సుజాతను హెచ్చరించి శరత్‌బాబు గబగబా తోటలోకి వెళ్ళిపోయాడు.

25

''లేడీస్ అండ్ జంటిల్ మెన్'' ఎయిర్ హోస్టెస్ ఎనౌన్సు చేస్తున్నది.

ఐదునిముషాల్లో మీనంబాకం రన్‌వేమీద ఢిల్లీ–హైదరాబాద్–మద్రాసు ఫ్లైట్ బోయింగ్ దిగింది.

సుజాత సేఫ్టీ బెల్టు విప్పుకొని భర్తకేసి చూసింది.

ప్రసాదు హితంగా కిటికీ అద్దంలోనించి బయటికి చూస్తూ కూర్చున్నాడు.

సుజాత అతని సేఫ్టీ బెల్టు ఊడదీయడానికి చేతులు ముందుకు చాచింది.

ముందు సీట్లోనుంచి లేచి తనవైపు వంగి చూస్తున్న శరత్‌బాబును చూసి, మళ్ళీ అంతలోనే ఆగిపోయింది.

నాటకం పూర్తికాలేదు.

తన పాత్ర ఇ జీమీదే ఉంది.


మరో గంటలో తెరపడుతుంది.


ఈ లోపల తను ఏ పొరపాటు చేసినా నాటకం రసాభా అవుతుంది.

ఆ సుజాత విప్పుకున్న బెల్టును మళ్లీ ఓ ర్చుంది.


ఆ ఎ తన స్వంత ఇల్లు అయినట్టు కూర్చుంది.

ప్రసాద్ ! ఇంకా అలాగే కూర్చున్నావేం ?






మహాబలుడు దారాసింగ్ అంటున్నారు:
"బలంగా ఎదగండి, న్యూట్రముల్ మొనగాడవండి."





ప్రసిద్ధ మల్లయుద్ధ వీరుడు దారాసింగ్ అభిమానాన్ని న్యూట్రముల్ చూరగొందంటే ఆశ్చర్యం ఏముంది? అముల్ వారి న్యూట్రముల్‌లో శరీర ఆరోగ్యానికీ, బలానికీ కావలసిన ఎన్నో పోషక తత్వాలు పుష్కలంగా ఉన్నాయి—అతి శ్రేష్ఠమైన మాల్ట్, రుచికరమైన కోకో, మీగడ కట్టిన అముల్ పాలు, శక్తితో నిండిన ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు. పైగా, న్యూట్రముల్ రుచి కూడా అద్వితీయం! ఇవన్నీ కూడా బోర్న్‌విటా, బూస్ట్, మాల్టోవాల కంటే ఎంతో తక్కువ ధరకే!



మార్కెట్ చేయువారు:
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లి.
ఆనంద్ 388 001 గుజరాత్

daCunha/GCM/43/TL/82





సుజాతా లేవండి. ఊఁ త్వరగా! అందరూ దిగిపోయారు'' అన్నాడు శరత్‌బాబు.

ప్రసాదు ఉలిక్కిపడి చూశాడు.

అంతా చూడనట్టే చూస్తున్న సుజాత తన సేఫ్టీ బెల్టు విప్పుకున్నది.

ప్రసాదు లేచి, సుజాత భుజంమీద చెయ్యివేసి ''సుజా! ఇంకా గంటన్నా కాలేదు. అప్పుడే వచ్చేశాం చూశావా ?'' అన్నాడు.

ఆమె లేచి నిలబడింది.

శరత్‌బాబు ముందూ, తర్వాత సుజాతా, ఆ వెనగ్గా ప్రసాదూ ప్లేన్ దిగారు.

మరో గంటలో అడయార్ బీచ్ ఒడ్డున ఉన్న ''ఆనంద నిలయం'' బంగళా ముందు టాక్సీవచ్చి ఆగింది.

ముందు సీట్లోనుంచి శరత్‌బాబు దిగాడు.

వెనక సీట్లోనుంచి సుజాతా, ప్రసాదూ దిగారు.

ఇద్దరు కుర్రవాళ్ళు ఎదురొచ్చి సామాన్లు అందుకున్నారు.

తెల్లటి ముతక ప్యాంట్లూ, పొడుగు చేతుల చొక్కాలూ, గుళ్ళమీద బ్యాడ్జీలూ చూసి ''పిల్లు ఆసుపత్రి వార్డుబాయస్ అయి ఉంటా''రనుకొన్నది సుజాత.

విశాలమైన పెద్ద ఆవరణ. పెద్ద ఇల్లు. ఇంటి ముందుగా గార్డెన్. గార్డెన్ వెనగ్గా కింద భాగమంతా ఆసుపత్రి కోసం ప్రత్యేకించి ఉన్నది. రిసెప్షన్‌హాలు చాలా పెద్దదిగా ఉంది. అందులో నుంచి మేడమీదకు విశాలమైన పాలరాతి మెట్లున్నాయి.

అంతా కుతూహలంగా చూస్తూ శరత్‌బాబు వెనకే నడుస్తున్నది సుజాత.

ఆమె వెనకే ప్రసాదు వస్తున్నాడు.

ఒక్కొక్క మెట్టే ఎక్కుతున్న సుజాత మనసు ఎటో పరుగు తియ్యసాగింది. అంతా కొత్తగా వింతగా ఉన్నది.

''ఇది మీ గది. ఎటాచ్‌డ్ బాత్‌రూం ఉన్నది'' శరత్‌బాబు గదిముందుకు వచ్చాక ఆగి చెప్పాడు.

మ న సు క థ

కుర్రాళ్ళు సామాను గదిలోపెట్టి వెళ్ళిపోయారు.

''మీరు సామాను సర్దుకొని, స్నానాలు ముగించి ఉండండి. అరగంటలో వస్తాను'' అని చెప్పి శరత్‌బాబు ఎదురుగా ఉన్న గదిలోకి వెళ్ళిపోయాడు.

వార్డ్‌రోబ్స్‌లో బట్టలు సర్ది ఖాళీ పెట్టెలు మంచంకింద పెట్టి —''మీరు కాసేపు విశ్రాంతి తీసుకోండి. ఈలోపల నేను స్నానంచేసి వస్తాను'' భర్తను చూస్తూ అన్నది సుజాత.

''విశ్రాంతా ? ఎందుకూ ? నేనేం కష్ట పడ్డాననీ ?''

''తెల్లవారగట్లే లేచారుగా ? విమానంలో ప్రయాణం గంటే అయినా, అక్కడా ఇక్కడా కలిసి మూడుగంటలపైనే పట్టింది. అయితే ముందు మీరు స్నానం చేస్తారా?''

> ## కంప్యూటరు థర్మోగ్రఫీ
>
> మానవదేహంలో వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రతా వ్యత్యాసాలను కనుగొనేందుకు పశ్చిమ జర్మనీ గీసెన్ విశ్వవిద్యాలయంలో కంప్యూటరు థర్మోగ్రఫీని అభివృద్ధి చేశారు. థర్మోగ్రఫీవలన దేహంలోని ఉష్ణప్రాంతాలను తెలుసుకొనవచ్చు. ఈ భాగాలలోనే కురుపులు, వాపులు యితర వ్యాధులు ఏర్పడటానికి అవకాశం వున్నది. అయితే కంప్యూటరు థర్మోగ్రఫీ ఉష్ణప్రాంతాలు ఎక్కడ వున్నవో చెప్పగలవు కానీ, అవి ఏమిటో చెప్పలేవు. రొమ్ము కేన్సరు చికిత్సలో యీ కంప్యూటరు థర్మోగ్రఫీ ''టిష్యూ శాంపిల్ ఎనాలిసిస్'' కంటే మరింత ఖచ్చితమైన వివరాలను అందచేయగలదని ఋజువైంది.

''నువ్వు చెయ్యి! తర్వాత చేస్తాను.''

సుజాత టవల్ భుజాన వేసుకొని బాత్‌రూం లోకి వెళ్ళింది.

స్నానంచేస్తూ, ఏదో పెద్ద బరువు తలమీది నుంచి దిగిపోయినట్టు దీర్ఘంగా నిట్టూర్చింది.

అనుకొన్న పని పూర్తి అయింది.

భర్తను మద్రాసు తీసుకు రాగలిగింది.

ఇక బాధ్యతంతా డాక్టర్‌గారిదే.

మూడు రోజులుగ పిచ్చిదానిగా భర్తముందు నటించలేక నానా అవస్థపడింది.

ఇక ఈ నాటకానికి తెర దించవచ్చు!

ట్రీట్‌మెంట్ ఎన్నాళ్ళు పడుతుందో ?

నాన్నకు ఉత్తరం రాస్తే వస్తాడు. వస్తాడా ?

ఆఁ ఎందుకూ! ఆయన వచ్చి ఇక్కడ చేసేదేముంది ?

ఈ పదినెలల్లో ఒక్కసారి కూడా తనను చూడటానికి రాలేదు. పెళ్ళిచేసి పీడ వదిలించు కున్నట్టు భావిస్తున్నాడేమో ?

ఆ విధవ, మేనత్తకూతురు ఇంట్లో దిక్కు లేనివాడిలా దేబిరించుకొనిపడి ఉన్నాడు. అల్లుడింట్లో ఉంటే తన పరువు పోతుందట.

పరువు !

ప్రతిష్ట ! మండినట్టే ఉంది !

గతిలేక పిచ్చివాడికిచ్చి కట్టబెట్టినప్పుడు లేని పరువు ఇప్పుడెక్కడ్నుంచి వచ్చిందో ?

ఆలోచిస్తుంటే ఇప్పుడు అనుమానం వస్తోంది 'ఈయన సంగతి ఆయనకు ముందే తెలుసేమో'నని? తెలిసీ తెలిసీ ఈ పని చేశాడా ?

అవును ! అంతే !

ఎలాగయినా తన బరువు దించుకోవాలను కున్నాడు. ఎదిగొచ్చిన కూతురి పెళ్ళి చేయలేని తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే ఇంత పనిచేశాడు! అందుకే మళ్ళీ తన ముఖం చూడలేదు. చచ్చిందీ, బతికిందీ కూడా పట్టించుకోలేదు.

(ఇంకా వుంది)

బహు భార్యాత్వం

విన్నకోట సుశీలాదేవి

"ధర్మ ప్రజా సంపన్నే దారే నాన్యం కుర్వీత" అన్నది అపస్తంబ సూత్రము! అంటే భర్త యొక్క మత విధినిర్వహణలో పాల్గొనుటకు సమర్థురాలై, సంతానవతియైన భార్య వుండగా పురుషుడు మరియొక భార్యను స్వీకరించరాదని అర్థం.

మరొక సూత్రకారుడైన మనువు — భార్య గొడ్రాలైనా, బ్రతకని బిడ్డలను కన్నదైనా, తన ఆ బిడ్డలందరూ స్త్రీ సంతానమే అయినా మరొక భార్యను స్వీకరించవచ్చని చెప్పాడు. అయితే 10, 11 సంవత్సరాలు ఆగిన తర్వాత రెండో భార్యను వివాహం చేసుకోవాలన్నాడు. కానీ భార్య కలహకారిణి అయినట్లైతే ఏమాత్రం ఆగకుండా వెంటనే పోట్లాడని ఇంకో స్త్రీని వివాహం చేసుకోమని చెప్పాడు. భర్తకు హితురాలై, శీలవతియై, సంపన్నయై దురదృష్టవశాన మొదటి భార్య రోగిష్టియైతే ఆమె అనుమతితో రెండవ భార్యను స్వీకరించవచ్చు. కానీ ఏ పరిస్థితిలోనూ మొదటి భార్యను అవమానంగా చూడరాదని ఆజ్ఞాపించాడు!

భార్యాభర్తలిరువురు, ఆమరణాంతం అన్యోన్యానురాగులై వుండవలెనని మనువు చెప్పాడు! ఇంతకంటె స్త్రీ, పురుషులకు పరమధర్మం లేదుట; స్త్రీ, పురుషులు వివాహబంధంచే ఏకమై, కలహాలకు ఎన్నడూ అవకాశం కలగకుండేట్లు నిరంతరం ప్రయత్నించుచు, పరస్పరం విశ్వాసపాత్రులై మెలగాలని కూడా మనువు చెప్పాడు.

స్మృతికారులు, సూత్రకారులు భార్యాభర్తల సంబంధము నందుండ వలసిన అన్యోన్యతను, పవిత్రతను గూర్చి ఇంతగా నొక్కి చెప్తుండగా హిందూసంఘంలో బహుభార్యాత్వం ఒక ఆచారంగా ఎలా ఏర్పడిందో అనూహ్యం.

ఒక భార్యయందే మనస్సు నిలిపి వుండేవానిని 'ఏకాచారి' అని వాత్స్యాయనుడు ఏకపత్నీవ్రతుడ్ని ప్రశంసించాడు. పెళ్లి చేసుకోబోయే యువతి — తన యందు అనన్యమనస్కుడై వుండేవాడు బీదవాడైనా వానినే పెళ్లి చేసుకోవాలని, పెక్కు స్త్రీలకు తన ప్రేమను పంచి ఇచ్చే ధనవంతుడిని పెళ్లి చేసుకోరాదని కూడా ఆయన చెప్పాడు.

బహుభార్యాత్వం ఏర్పడ్డానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయి.

(1) పురుషుడు స్త్రీని తనకు సుఖాన్నిచ్చే విలాస వస్తువుగా భావించడం.

(2) పుత్రుడు లేకపోతే పున్నామ నరకం కలుగుతుందని పురుషుడు భావించి పుత్రసంతానం కోసం అనేక వివాహాలు చేసుకోవడం.

ఇక బహుభార్యాత్వం ఎప్పటినుండి వుందో తెలుసుకోవాలసి వుంది.

ఋగ్వేదార్యులు ఏకపత్నీవ్రతులు అసలు వారి మాటల్లో, ఆలోచనలలో అల్పత్వమనేదే కనబడదు. మన వూహకందని శక్తులను ప్రార్థించి వారి అనుగ్రహంలో జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని వారి ప్రయత్నం. సుఖశాంతులకు గృహజీవితం మూలమని వారికి తెలుసు. అంతేకాదు బహుభార్యాత్వం అశాంతికి నిలయమని కూడా వారు గ్రహించారు. అందుకే ఆ కాలంలో సామాన్య మానవులందరు ఏకపత్నీవ్రతులై జీవితాన్ని గడిపారు. రాజులకు, కొందరు శ్రీమంతులకు మాత్రం బహుభార్యలున్నట్లుగా కనబడుతోంది.

అథర్వణ వేద కాలంలో పితృదేవతారాధనం ఆచారమైపోవడం వలన పుత్రునికోసం పెక్కుమంది భార్యలను చేసుకోవడం మొదలెట్టారు.

తరువాత బ్రాహ్మణముల కాలంలో రాజుకు నలుగురు భార్యలుండటం సాధారణమైపోయింది. యజ్ఞయాగాది కార్యాలలో పాల్గొనేది ఒకతె; ఆమే పట్టమహిషి; బిడ్డలులేని భార్య యొకతె. రాజుకు ప్రియురాలైనది ఒకతె; రాజ దర్బారులో అధిపతియైనవాని కుమార్తె యొకతె; రాజు తన అధికారాన్ని సురక్షితంగా వుంచుకోడానికి వివాహాలు చేసుకోవడం ఒక రాజనీతి అయింది.

పాణిని అనే మరొక సూత్రకారుడు "సపత్ని" అనే మాటను వాడాడు. అంతేకాదు ప్రియులను లోబరుచుకునే మంత్రాలనుగూర్చి చెప్పాడు. దీనినిబట్టి పాణిని కాలానికి అనగా క్రీ. పూ. 600 సం. నాటికి పురుషుడు భార్య బ్రతికి ఉండగా మరల పెళ్లి చేసుకోవడమే కాక ప్రియురాండ్రను కూడా కలిగి వుండేవాడని తెలుస్తోంది. ఈ ప్రియురాండ్రు అవివాహితలో, ఇతరుల భార్యలో తెలియదు. వీరు పరదారత అయితే ఆనాడు పారదారికము కూడా ప్రసిద్ధముగా సంఘంలో నెలకొని వున్నదన్నమాట!


వాత్స్యాయనుడు తన సూత్ర గ్రంధాలలో ఒకచోట ఇలా చెప్పాడు: ధనవంతుడైన నాగరికుని ప్రాసాదంలో రెండు భాగాలున్నాయి. మొదటిభాగంలో అతని భార్యాపిల్లలు వుంటారు. రెండవభాగం విలాస మందిరం! దీనిలో స్త్రీ, పురుషులతో నాగరికుడు విలాసంగా కాలక్షేపం చేసేవాడు. ఈ స్త్రీలు నాగరికుని ప్రియురాండ్రై వుంటారు. సూత్రకాలంలో పురుషుడు ఒక భార్య, అనేకమంది ప్రియురాండ్రను కలిగి వుండేవాడు. శాస్త్రవిధిగా పరిణయం చేసుకొన్న భార్య ఒక్కతె వుండాలనే నియమం ఆ కాలాన పురుషుడు పాటించవలసి వచ్చి వుంటుంది. అందుచేత స్త్రీలోలుడైన పురుషుడు ప్రియురాండ్రను కలిగి వుండటం ప్రారంభించాడు.

బౌద్ధమతం ప్రచారంలో వున్న కాలంలో, మొదటి భార్య బ్రతికి వుండగానే పురుషుడు మరల పెండ్లి చేసుకోవచ్చును. అది నేరం కాదు.

జైనులు ఏక పత్నీవ్రతాన్ని గౌరవించారు. కానీ రాజులు, సేనానాయకులు చాలామంది భార్యలను కలిగివున్నట్లు, పెద్ద పెద్ద జనానాలు పోషించినట్లు చెప్పబడుతోంది. ఒక జైన గ్రంధాన్ని బట్టి ఒక రాజుకు 100 మంది, వేరొక రాజుకు 500 మంది భార్యలున్నట్లు చెప్పబడుతోంది. కృష్ణదేవరాయల వారి జనానాలో 1200 మంది స్త్రీలు వున్నట్లు ఒక చరిత్రకారుడు వ్రాశాడు. మౌర్య చంద్రగుప్తునికి పెద్ద జనానా వుండేదని, జనానాలోని స్త్రీలు ప్రభువుతో వేటకు వెళ్లేవారని ఆనాటి చారిత్రిక గ్రంధాలనుబట్టి తెలుస్తోంది. అంతేకాదు వారు వెళ్లే రాజమార్గానికి ఇరువైపులా తాళ్లు కట్టేవారని, ఏ మగవాడైనా అంతఃపుర స్త్రీలను సమీపించితే తక్షణం చంపబడేవాడని తెలుస్తోంది.

అసలు ఈ 'జనానా' అనే పదానికి రాజాంతఃపుర స్త్రీలని అర్థం. రాజాంతఃపుర స్త్రీలుండే గదులకు కూడా ఈ పదం వాడబడుతుండేది. ఈ జనానాలోకి దగ్గర బంధువులకు, స్నేహితులకు కూడా ప్రవేశం వుండేది కాదు! ఈ జనానాలను స్త్రీలవలె దుస్తులు ధరించిన కొజ్జాలు కాపలా కాస్తుండేవారు

మధ్య యుగంలోని రాజులకు కూడా ఎన్నో వందలమంది స్త్రీలు వున్నట్లు తెలుస్తోంది. అయితే రాజు వీళ్లనందరినీ అగ్నిసాక్షిగా వివాహం చేసుకునేవాడా? ఈ స్త్రీలు ఎటువంటివారు? వున్నత కులస్తులా? సౌందర్యవతులా? జీవనాధారం లేనివారా? ఇన్ని వందలమంది రాజుల



కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ __వెనుక__ కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా __క్లుప్తంగా__ వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ __మీద__ పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ ండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ ంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

— సం॥

బహు భార్యాత్వం

'జనానా'లోకి ఎలా వచ్చేవారు? ఈ మొదలైన ప్రశ్నలకు సరైన వివరాలు మాత్రం చరిత్రలో దొరకడం లేదు.

ఆ తర్వాత ముస్లిముల కాలంలోనూ బహు భార్యాత్వం వుంది.

మహమ్మదీయులు సామాన్యంగా ఏకపత్నీ వ్రతులే! నలుగురు వరకూ భార్యలను చేసుకోవచ్చని ఖురాను చెప్పింది. కానీ ఆ భార్యలందరికీ న్యాయం చేకూర్చాలని కూడా చెప్పింది.

అందరికీ న్యాయం చేకూర్చడం మానవుడు చేయలేని పని! కాబట్టి 'ఖురాను' బహుభార్యాత్వాన్ని నిషేధించినట్లే అని కొందరు విద్యావంతులైన ముస్లిములు వాదిస్తారు. కానీ ముస్లిముల ఆచరణ దీనికి విరుద్ధంగా కనబడుతుంది.

జీవితాధారం లేని స్త్రీలకు, భర్తృవిహీనలకు ఈ ఆచారం మేలు కలిగిస్తుందని కొందరు వాదిస్తారు కానీ, ముస్లిములలో బహు భార్యాత్వం చట్టసమ్మతమైనా వివేకవంతమైన పనికాదని సామాన్యంగా భావింపబడుతోంది.

'బహు భార్యాత్వం పెక్కు కుటుంబాలను నాశనం చేసింద'ని ఒక మహమ్మదీయ రచయిత పేర్కొన్నాడు.

బహు భార్యలుండే గృహం కల్లోలిత గృహం. ఆ భర్తకు సుఖశాంతులుండవు.

ఉత్తర హిందూస్థాన్‌లో ఒక సామెత వుంది. అదేమిటంటే — ఒక ఎముకతో రెండు పిల్లులు, ఒక ఎముకతో రెండు కుక్కలు, ఒక ఇంటిలో ఇద్దరు భార్యలు కలిసిమెలిసి వుండలేరుట.

అయితే ముస్లిము సుల్తానులు తప్పనిసరిగా జనానాలను కలిగివుండేవారు. ఈ జనానాలు అవినీతికి, కుట్రలకు కేంద్ర స్థానాలై ఎంతో దుర్గంధ భూయిష్టంగా వుండేవి.

తర్వాత ఆంగ్లేయుల పరిపాలన వచ్చేనాటికి బహు భార్యాత్వం సర్వసాధారణ విషయమై పోయింది. మొదటి భార్య బ్రతికుండగానే పురుషుడు రెండవ పెళ్లి చేసుకునేవాడు. ఎన్ని పెళ్లిళ్ల చేసుకున్నా సమాజం వారిని నిందించలేదు. కాని ఆ భార్యలకు పుట్టిన పిల్లలు కుటుంబానికి ఒక సమస్యగా తయారైనారు.

గాంధీజీ బహు భార్యాత్వాన్ని తీవ్రంగా ఖండించారు. రాజారామ్మోహన్‌రాయ్ మిగతా సంఘ సంస్కరణలతోపాటు బహు భార్యా నిరోధానికి కూడా ఎంతో కృషి చేశాడు. బహు భార్యాత్వం స్త్రీ వైవాహిక జీవితానికి తీరని అవమానమని, అది హిందూ శాస్త్ర రీత్యా గర్హనీయమని నిరూపించాడు. అంతేకాక తన వీలునామాలో తన కొడుకు కానీ, వారసులుగానీ ఏకపత్నీవ్రతులు కానిచో తన స్వార్జితముపై వారి కెట్టి హక్కు వుండదని వ్రాశాడు.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బహు భార్యాత్వాన్ని నిషేధిస్తూ చట్టం ఏర్పడింది.

అయితే నేడు ఈ నిషేధం నుండి తప్పించుకునేందుకు తెలివిమీరిన కొందరు ప్రబుద్ధులు స్త్రీలతో స్నేహ ఒప్పందాలను (ఫ్రండ్‌షిప్ కాంట్రాక్టు) కుదుర్చుకుంటున్నారు. ఈ ఒప్పందంలో ఇలా వుంటుంది.

"ఈ ఒప్పందం చేసుకుంటున్న భాగస్వాముల్లో ఒకరికి ఇదివరకే భార్య వుంది కాబట్టి ఈ ఒప్పందంలోని ఇతర భాగస్వామిని చట్టరీత్యా పెళ్ళి చేసుకోజాలదు. అయితే అతను ఆమెతో అనేక సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నందువల్ల, ఒకరినొకరు శ్రద్ధగా చూచుకుంటూ కలిసి జీవించడం కోసం వుభయులూ ఇష్టపూర్తిగా ఈ ఒప్పందం చేసుకుంటున్నారు. ఉభయులకూ ఒకరి గత చరిత్ర మరొకరికి తెలుసుననీ, పిల్లలు పుడితే పురుషుడే ఆ పిల్లలను పెద్దచేసే బాధ్యత వహిస్తాడని కూడా ఈ ఒప్పందంలో వుంటుంది!"

పదిరూపాయల స్టాంపు పత్రంపై రాసిన ఈ ఒప్పందంపై వుభయులూ సంతకం చేసి రిజిష్టార్ ఆఫీసులో రిజిష్టరు చేయించుకుంటారు. ఉభయులు విడిపోవడానికి నిశ్చయించుకున్నట్లయితే నష్ట పరిహారం కోరే హక్కు భార్యకులేదు.

అయితే ఈ ఒప్పందం కోర్టులో చెల్లదు. ఈ ఒప్పందాలు వ్యక్తిగత, సాంఘిక నీతిసూత్రాలకు పూర్తిగా విరుద్ధమైనవి.

ఈ ఒప్పందాల గురించి పూర్తిగా తెలీక అనేక మంది స్త్రీలు మోసపోతున్నారు. గుజరాత్‌లో ఏటా దాదాపు వేయి స్నేహ ఒప్పందాలు కుదుర్చుకోడం జరుగుతోంది. ఆ తర్వాత దీనిలోగల లొసుగులను గ్రహించిన మహిళలు వీటినుండి విముక్తికోసం మహిళా సంక్షేమ సంస్థలను అభ్యర్థించారు. అయినా వారి కెటువంటి మేలు జరగలేదు.


అయితే దీనిలోవున్న చెడును గ్రహించి ఈ కాంట్రాక్టు పెళ్లిళ్లను నిషేధిస్తూ గుజరాత్ ప్రభుత్వం ఒక వుత్తర్వు జారీ చేసింది. ఇది సంతోషించతగ్గ విషయమే. కానీ మనుషుల్లో మార్పు రానిదే చట్టాలవల్ల ఏమీ జరగదని నేడు మనం చూస్తున్న అనేక విషయాలవల్ల తెలుస్తోంది.

పురుషులు ముందు, ముందు ఇంకేదైనా కొత్త 'ఒప్పందాలు', కొత్త మార్గాలు అన్వేషించవచ్చు. కాబట్టి మహిళలు అటువంటి మోసాలకు లొంగిపోకుండా వుండేందుకు ముందుగా వారు చట్టరీత్యా తమకుగల హక్కులను గురించి తెలుసుకోవడం చాలా అవసరం! లేకపోతే తమ జీవితాలను తామే పాడుచేసుకున్న వారవుతారు! ★

అక్రమ సంబంధం

ధరలకూ ధరణికీ
అక్షర సంబంధమున్నా
ఆకాశంతో ధరలు మాత్రం
అక్రమ సంబంధాన్ని పెట్టుకున్నాయి.
ఆకాశపు గాఢ పరిష్వంగపు
రుచిమరిగి అవి
ఇంకా క్రిందికెలా వస్తాయి
మనుష్యుల కెలా అందుతాయి.


— డి. లక్ష్మణాచార్యా


విడుదలయిన అన్ని కేంద్రాలలో విజయపరంపరలతో
శ్రీ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
50
వ రోజు
RamaRao Arts
PRATAP ADS
ఇంట్లో రామయ్య
వీధిలో కృష్ణయ్య
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత కె.రాఘవ
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
కోడి రామకృష్ణ
లక్ష్మీ ఫిలింస్

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



సమ్మా నిత్యకళ్యాణమ్మ

రామనాథం కంపార్టుమెంటు బయట కిటికీవద్ద నిల్చున్నాడు. సీత సీటులో సర్దుకొనికూర్చుంది.

భార్యను పుట్టింటికి పంపుతున్నందుకు అతనిలో ఎలాంటి విచారంలేదు. మీదు మిక్కిలి అతను ఆనందంగా ఉన్నాడు. అంటే అతనికి భార్యమీద ఎలాంటి అభిమానం లేదని మాత్రం కాదు. సీతను అతను అపురూపంగా చూసుకుంటాడు. ఆమెను ఒక్కక్షణం విడిచి ఉండలేడు. ఆ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటారు.

సీతకు ఇప్పుడు పుట్టింటికి వెళ్ళడం ఎంత మాత్రం ఇష్టంలేదు.

సీత భర్తతో ఏదో చెప్పాలని "ఏమండీ!" అంది.

"సీతా! నువ్వు అరిగిపోయిన రికార్డులాగ నాకు మాటిమాటికి జాగ్రత్తలు చెప్పవలసిన అవసరంలేదు. హోటలు భోజనం నాకు పడుతుందో పడదో; స్వయంపాకం చేసుకోవాలో మానాలో నాకు తెలుసు. సినీమాలకు, క్లబ్బులకు పోయి రాత్రిళ్ళు నిద్ర పాడు చేసుకోవాలో మానాలో నాకు తెలుసు. ఛీ! ఎంత సేపూ నువ్వు ఇంతే ఆలోచిస్తూవుంటావా? నేనేం చిన్నపిల్లనాడినా నాకు జాగ్రత్తలు చెప్పడానికి?"

"అది కాదండి! అన్నిరోజులు మిమ్మల్ని వదిలి ఒంటరిగా పుట్టింటిలో ఎలాగుంటాను? మా వాళ్ళు ఏమనుకుంటారు? అసలే మీకు హోటలు మెతుకులు పడవు. వంటా చేసుకోలేరు. నేను లేకపోతే మీరు ఇల్లు పట్టించుకుంటారా? ఆరోగ్యం పాడవదూ? వారం పదిరోజుల్లో వచ్చేస్తాను. ఊ! వచ్చేయనా?!" అంది.

"అదిగో! మళ్ళీ అదే మాట! అసలు నిన్నెందుకు పంపుతున్నాను? నా పథకం నీకు చెప్పానే?" అన్నాడు చిరాగ్గా.

రామనాథం బుర్రలో ఒక పాడు ఆలోచన ప్రవేశించింది. పెళ్ళి అయిన ఈ నాలుగేళ్ళలోనూ అతను భార్యను విడిచి వుండలేదు. ఇప్పుడు సమయం సందర్భం లేకున్నా భార్యకు ఇష్టం లేకున్నా పుట్టింటికని బండి ఎక్కించాడు.

సీత మామూలుగా అయితే ఇష్టపడేదే! పుట్టింటికి వెళ్ళడానికి ఏ ఆడపిల్ల ఆశపడదు? అయితే భర్తబుర్రలో రేగిన ఆ పాడు కోరిక వలననే ఆమె అయిష్టత చూపింది.

* * *

వెంకటాచలం పెళ్ళి చేసుకున్నా బ్రహ్మచారిగానే బ్రతుకుతున్నాడు. అతని భార్య ఏడాదిలో పది నెలలు పుట్టింటిలోనే ఉంటుంది.

ఈ మధ్యనే టీ. వి. కొన్నాడు. ఇంతకుముందు గోద్రేజ్ అల్మారా, సోఫాసెట్ కొన్నాడు. ఒకదాని వెంట అతను వేరొకటి కొంటూవుంటే అందరికీ ఆశ్చర్యం కలిగేది. వెంకటాచలానిదేమైనా పెద్ద వుద్యోగమా? పై రాబడులేమైనా ఉన్నాయా? ఊహు! మరి...

రామనాథానికే సందేహం కలిగింది.

"ఓస్! ఇందులో ఏముంది? మా ఆవిడను నాలుగు నెలలు పుట్టింటికి పంపేస్తాను. ఈ నాలుగు నెలలూ ఈ స్నేహితుడింటా

ఆ స్నేహితుడింటా భోజనం టిఫిన్లూ, వారాల్లాగే అనుకో. స్నేహితుల ఖర్చుమీదే సినీమాలు. ఇంటి అద్దె, చాకలి మంగలి ఖర్చులు తప్పితే మరో ఖర్చు లేదు. ఇలా ఆదా చేసి ఏమైనా కొనగలం" అంటూ వెంకటాచలం రామనాథం సందేహం నివృత్తి చేసాడు.

వెంకటాచలం తన ఇంటిలో వారం పది రోజుల కొకమారు భోజనం చేయడం రామనాథానికి గుర్తుకొచ్చింది.

అప్పుడే రామనాథం బుర్రలో ఈ పాడు ఆలోచన ప్రవేశించింది. తనకూ స్నేహితులేం తక్కువ కాదు. మూడు నెలలంటే ఎంత? తొంభై రోజులు ... అంటే నూటఎనభై పూటలు. ఇంటి అద్దె మూరు రూపాయలు. పై ఖర్చులు మరో పాతిక. అంటే కనీసం నెలకు వెయ్యి రూపాయలు పైనే మిగులుతాయి.

* * *

"టీ.వీ. కొనాలనుకున్న అందరు భర్తలూ మీలాగ భార్యలను పుట్టిళ్ళకు తోలేస్తున్నారా? నేను మాత్రం మూడునెలలు ఉండలేను" అంది లాలనగా.

"ఆ పప్పులేం ఉడకవు. నా ప్రణాళిక అమలు జరగాల్సిందే" అన్నాడు. అంతేకాదు ఆ నెల దిన వెచ్చాలు కొనలేదు. 'మా ఆవిడ పుట్టింటి కెళ్తున్నాది. పాలు రేపట్నించి అక్కరలేదు' అని పాలవాడికి చెప్పాడు.

సీత మరి విధిలేక బయలుదేరింది.

* * *

రైలు కూతవేసి బయలుదేరింది.

పెట్టెలోనుండి సీతా, ప్లాట్‌ఫారం మీదనుండి రామనాథం చేతులూపారు కనుపించినంత మేర.

'అమ్మయ్య! ఇంక టీ. వి. వచ్చేసినట్లే!' అనుకున్నాడు రామనాథం. తను చేయవలసిన పొదుపును దృష్టిలో వుంచుకొని కాలి నడకనే ఇంటికి బయలుదేరాడు. రామనాథం హుషారుగా వున్నాడు టీ. వి. జేబులో ఇమిడిపోయినట్లే భావించుకున్నాడు.

తన వీధి మొదలుకి వచ్చేసరికి ఇంటి గుమ్మం దగ్గర చంకలో బిడ్డతో ఒక ఆడశాల్తీ. పక్కనే పెట్టా బెడ్డింగు కనుపించాయి.

'ఏమిటి? సీత రైలు దిగి తనకంటే ముందే ఇంటికి వచ్చేసిందా?' అనుమానం కలిగింది.

'ఉహు! అసంభవం. రైలు స్పీడు అందుకునే వరకు తను ప్లాట్ ఫారంమీదనే వున్నాడు.'

ఆమె సీత కాదు. వెంట ముగ్గురు బిడ్డలున్నారు. వేరే స్త్రీ.

ఎవరా అని ఆలోచిస్తూ వుంటే...

"హలో... రామం!" అంటూ బుజంమీద ఛెళ్ళున దెబ్బ.

"ఓరీ... నీ... నీవా... గిరీ!" అన్నాడు రామనాథం. గిరి బుజంమీద వేసిన చరుపుకన్నా వాడు ఇలా అకస్మాత్తుగా రావడం బాధ కలిగించింది.

గిరీ, రామం పాత స్నేహితులు. ఒకే కాలేజీలో నాలుగేళ్ళు కలసి చదువుకున్నారు.

"బాగున్నావా? ఏమిటి ఇంటికి తాళం వేసావు? భార్యా పిల్లలూ ఏరీ?"

"అదా! సీతా—పాపా పుట్టింటికి వెళ్ళారు. ఇప్పుడే రైలెక్కించి వస్తున్నాను."


"సమయానికి వాళ్ళు లేరే...? అందర్నీ చూడాలని ఆశపడి వచ్చాము."

"మీరు వస్తున్నట్లు ముందుగా తెలిసివుంటే ప్రయాణం వాయిదా వేసి వుండేవాడిని. ఎంతో ఆశపడి వచ్చిన చెల్లెమ్మకు నిరాశే!" అన్నాడు.

"అన్నయ్యగారూ! మమ్మల్ని ఇలాగే బయట నుంచే సాగనంపేస్తారా? ఇంటి తలుపులు తీయరా? ఇప్పటికే ఇరుగుపొరుగులు అదోలా చూస్తున్నారు" అంది ఆమె.

"రామం! ఈమె నా భార్య రమణి. రమణీ! ఇతనే రామనాథం. నా క్లోజ్ ఫ్రెండు అని ఎప్పుడూ చెప్తూ వుంటానుగా!" అంటూ





పరిచయాలు చేసాడు. వరుసగ ముగ్గురు పిల్లల పేర్లూ చెప్పాడు. అయితే రామనాథం వినలేదు.

తాళం తీసాడు. వారి సామానులు ఇంటిలోనికి సాయం పట్టాడు. బాత్‌రూం చూపెట్టాడు.

అన్నయ్యగారు ! మా ఆయన ఇంటర్వ్యూకి వస్తూవుంటే, మీరెలాగూ ఇక్కడ వున్నారు. మీ అందర్ని చూసినట్లు వుంటుందని, ఇక్కడి స్థల విశేషాలు చూడవచ్చునని బయలుదేరాను. వదినగారు లేకపోతేనేం మేం నాలుగురోజులుండే వెళ్తాం'' అంది రమణి.

రామనాథం గొంతుకలో పచ్చివెలక్కాయ పడింది. ఇంటికి రాక రాక వచ్చిన స్నేహితుడ్ని ఎలా వెళ్ళిపొమ్మనగలడు ? సభ్యత కోసం "దానికేం భాగ్యం'' అన్నాడు.

"వంట యిల్లు ఎటు ? పాలున్నాయా ? కాఫీ పెడతాను'' అంది రమణి.

"ఇంట్లో పాలులేవే ?'' అన్నాడు.

"ఒరేయ్ ! తెల్లవారుజామున ఏదో అధ్వాన్నపు స్టేషనులో వేడినీళ్ళలాంటి కాఫీ త్రాగాము. ఉదయాన్నే చిక్కటి కాఫీ త్రాగకపోతే ప్రాణం పోయినట్లు వుంటుంది. ఇది అడవి కాదు ... ఊరే కదా ? వీధి చివర ఒక కాఫీ హోటలుంది. ఓ చెంబు ఇలా పారేయ్ పాలు నేను తెస్తాను'' అన్నాడు గిరి.

"నీకెందుకా శ్రమ నేను తెస్తాను. ఈలోగా నువ్వు కాళ్ళూ చేతులూ కడుక్కో'' అన్నాడు రామనాథం.

"పీపా ఇంట్లో వుందా ? పిల్లలు కాఫీ త్రాగరు. లేకపోతే అదీ ఒక బాటిల్ తెండి'' పురమాయించింది రమణి.

'హత విధీ' అనుకున్నాడు రామనాథం.

* * *

"ఏమిటండీ ! మీ భార్యతోపాటు దినవెచ్చాలూ పంపించివేసారా ? అన్ని డబ్బాలూ ఖాళీయే. మాకు హోటలు నుంచి కేరియరు తెప్పించాలనుకుంటే నేను చెప్పేది లేదు. మీ ఆవిడలా కాకపోయినా వండిపెట్టగలను; నాలుగు సామానులూ తెచ్చి పడేసే !'' అంది రమణి.

రామనాథం మారు మాట్లాడకుండా సామానులు తెచ్చి పడేసాడు.

* * *

"పాలవాడిని పాలు పొయ్యడం మానేయమన్నారుటగా ! మేం వున్నన్నాళ్ళూ వాడుకగా ఇచ్చి వెళ్ళమన్నాను. మీకు పాయసం అంటే ఎంతో ఇష్టమని మావారన్నారు. అందుకే ఒక లీటరు ఎక్కువ పోయించుకొని పాయసం చేసాను. వీధి చివర మీ వాడిక కొట్లోంచి జీడిపప్పూ, ఏలకులూ, కిస్మిస్‌లూ తెప్పించాను. ఎంతో అవలేదులెండి. ఇంతకూ పాయసం ఎలాగుంది ? మావారికి నేనేది చేసినా రుచిగా వుండదు'' అంది రమణి.

ఆమె మాటకారితనానికి ఒకవంక ఆశ్చర్య పోతున్నా ఆమె చొరవకు కోపం కూడా వచ్చింది రామనాథానికి.

"పాయసం బ్రహ్మాండంగా వుంది'' అన్నాడు. నిజానికి పాయసం బాగానే వుంది. పాలూ, జీడిపప్పూ, ఏలకులు, కిస్మిస్ దట్టంగా వేస్తే ఎందుకు బాగుండదు. గిరి భోజనం చేస్తున్న వాలకం చూసి ఆమె కాంప్లిమెంటు సరికాదని అనుకున్నాడు.

ఈ నెల కిరాణా బిల్లు ఎంత వస్తుంది ? పాలవాడికి ఎంత ఇవ్వవలసి వుంటుంది ?

రామనాథాన్ని వేధించుతున్న ప్రశ్నలు.

మూడోవ రోజున గిరి ఇంటర్వ్యూ. ఆనాడు రామనాథం సెలవు పెట్టాడు. సిటీబస్సులో అయితే గిరి డ్రెస్ మాసిపోతుందని ఇద్దరూ టాక్సీలో పది కిలోమీటర్ల దూరంలో వున్న ఇండస్ట్రియల్ ఎస్టేటుకి వెళ్ళారు.

* * *

వాళ్ళొచ్చి పది రోజులైంది.

మరో నాలుగు రోజులు సెలవు – బేంకు బాలెన్సు అయిదు వందలు కరిగిపోయాయి. గిరికి చుట్టుపక్కల ప్రకృతి దృశ్యాలు, వింతలూ చూపెట్టాడు.

ఇంతవరకు రామనాథానికి తన పథకం అమలు పరచడానికి అవకాశం కలగలేదు. వీళ్ళు ఇంకా ఎన్నాళ్ళు వుంటారో ? వాళ్ళు చెప్పిన నాలుగు రోజులు అంటే ఎంత ?

సీత వుంటే ఖర్చు ఇంతగా వుండేదా ? రమణిని వంటింటి దరికి చేరనిచ్చేదా ?

రామనాథానికి ఇంటిలోనూ, ఆఫీసులోనూ ఇదే దిగులు.

ఒకరోజు సాయంత్రం ఆఫీసునుంచి రాగానే రమణి మైసూర్‌పాక్ అందించింది. గిరి దిగులుగా కూర్చున్నాడు.

"అన్నయ్యగారు ! ఒకమారు మా ఇంటికి చుట్టాలు వచ్చారు, మేం మీ యింటికి వచ్చినట్లే!'' అంది.

రమణి కలుపుగోరుగా మాట్లాడుతుంది. స్వంత చెళ్ళెళ్ళు లేని రామనాథానికి ఆమె, ఆమె మాటలూ చేతలూ ఆనందంగానే వుంటాయి.

"వాళ్ళ అబ్బాయి చెడ్డ అల్లరివాడు'' అంది.

"మీ పిల్లలు మాత్రం బుద్ధిమంతులు'' అన్నాడు రామనాథం.

"ఆ కుర్రవాడు ఆడుతూ పాడుతూ నా వీణ విరక్కొట్టాడు.''

"అరె !'' అన్నాడు.

"అతని తండ్రి "ఒరేయ్ గిరీ ! వీణ విరిగి పోయినందుకు నాకు బాధగా వుంది. దాని ఖరీదు ఎంతేమిటి ? చెప్పు. ఇంటికి వెళ్ళగానే పంపిస్తాను' అన్నాడు. అన్నయ్యగారు ! ఏదో ప్రమాదవశాత్తు పిల్లవాడి ద్వారా విరిగిపోయిన వీణ ఖరీదు స్నేహితుల దగ్గర తీసుకోవడం భావ్యమా ?''

'ఏం వాడు చేయగాలేనిది, పుచ్చుకోవడం న్యాయంకాదా ? నాలుగువందల ఖరీదుచేసే వీణ మళ్ళీ కొనగలిగేమా ?'' అన్నాడు కోపంగా గిరి.

"ఏమో బాబూ ! దాని ఖరీదు వాళ్ళ దగ్గర నుంచి పుచ్చుకోవడం సభ్యతకాదు. అందుకే పుచ్చుకోలేదు. నేను చేసింది రైటంటూరా కాదా ?'' రామనాథాన్ని అడిగింది.

"ఔను లెండి ! పొరపాటున విరిగిపోయిన వస్తువు ఖరీదు స్నేహితుల దగ్గర పుచ్చుకోవడం న్యాయంకాదు. మీది ఎంతటి ఉదార బుద్ధో అర్థమౌతున్నాది'' అన్నాడు.

"వినండి, అన్నయ్యగారి అభిప్రాయం.''

"ఒరేయ్ ! దాని మాటలకేం. అసలు సంగతేమిటంటే ఇవాళ మా బాబూ, పాపా బంతి ఆడుతూ మీ రేడియో పాడుచేసారు. దాని అస్థిపంజరం చూస్తే అప్పుడు నేను వీణ విరిగిపోయినప్పుడు అనుభవించిన బాధను అర్థం చేసుకోగలవు. సభ్యత అనే ముసుగుతో మాలాగ ప్రవర్తించకు. దాని ఖరీదు చెప్పు. నష్టపరిహారం ఇస్తాను'' అన్నాడు సీరియస్‌గా.

రామనాథం గుండెల్లో గుభేలుమంది.

భార్య అపురూపంగా కొనుక్కున్న అయిదు వందల రేడియో విరిగిపోయిందా ?!

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి. వి. డి. డి. — అరసవల్లి

సహజంగా, మానసికంగా బలహీనుడైన మానవుడు నీతిని వదిలి సుఖానికే ప్రాముఖ్యం యిస్తున్నాడు. ఎందుకని ?

★ నీతిగా బ్రతకడం - కష్టం కనుక.

కె. వి. — అనంతపురం

ముప్ఫయి సంవత్సరాల నుంచి ప్రశ్నలకు జవాబులిస్తున్నారు కదా ? మీకు ...

★ నా సాహిత్య జీవితానిదే యీడొచ్చి తంతే — ముప్ఫయ్యేళ్ళు !

సి హెచ్. ఎస్. - నిడదవోలు

ప్రతి సినిమాలోనూ భార్యాభర్తలు విడిపోయి విడాకులు పుచ్చుకుంటారు. తరువాత కలుసుకుంటారు. అది జీవితంలో జరగదే.

★ అది అవాస్తవం. అల్లిన కథ. ఇది జీవితం — వ్యక్తుల బ్రతుకు.

బి. వి. ఆర్. ఎమ్. — హైదరాబాదు

ఏ ఎండకా గొడుగుపట్టే వారికంటే ముక్కుకు సూటిగాపోయే మీలాంటి వారికే శత్రువులు ఎక్కువ. ఎందుకంటారు ?

★ ఎందుకేమిటి ? ఏ ఎండకా గొడుగు పట్టను కనుక. అసలెవరికీ నేను గొడుగే పట్టను.

జి. ఎస్. ఆర్.— చిత్తూరు

నన్ను ఒక అమ్మాయి ప్రేమిస్తోంది. నాకు ముందే పెళ్లి అయిందని తెలిసే ప్రేమిస్తోంది. కాని నేను అమర ప్రేమగానే వుంచాను. ఆ అమ్మాయిని, ఎవరినేవా పెళ్లి చేసుకోమంటున్నాను. చేసుకోనంటూంది.

★ ఆమెదీ అమరప్రేమనే అనుకుంటుందేమో. ఈ రోజుల్లో పెళ్ళాం పిల్లలతో ఉన్నవాడిని ప్రేమించడం ఫ్యాషను కాబోలు! అంతేగాని సాటి ఆడదాని కొంప కూలుస్తున్నామన్న సంగతి మరిచిపోతున్నారు.

కె. వి. — కాశీబుగ్గ

నాకు బాగా తెలిసిన అమ్మాయి కన్పిస్తే ఏమిటి ఇక్కడ వున్నారు ? అని పల్కరించాను. ఏం మీకెందుకూ ? అంది. నేను అడగడం తప్పా ?

★ కాదు. కాని సభ్యత తెలియని మనిషిని అడిగారు! కొందరు పుల్లవిరుపుగా మాట్లాడ్డం — తెలివిగా మాట్లాడ్డం అనుకుంటూ వుంటారు. మీరు వారిని అపార్థం చేసుకోకండి.

ఎస్. ఎస్. — హైదరాబాదు

కుల మత భేదాలుండకూడదని ప్రచారం చేస్తూనే — ఇళ్లు తమ కులంవారికే— యిస్తామనడం ఏమిటి ?

★ స్వంత యింటిని ఇష్టమైనవారికి అద్దెకిచ్చుకునే హక్కు — యజమానికి వుంటుంది కదా ? మీరు కావాలంటే కులం పేరిట విచక్షణ చూపుతున్నారని కేసు వేయండి. కాని ఒక్కటి వాజ్యం వెయ్యేళ్ళు — సాగుతునే వుంటుంది !

ఎ. ఎస్. ఎమ్. ఆర్. — తిరుపతి

దేశం నాశనం కావడం నీలాంటి లుచ్ఛాలవలననే అని నా దృఢ విశ్వాసం కాదనే ధైర్యం నీకుందా ? నో. నెవ్వర్.

★ వుంది! కాదనే ధైర్యం వుంది. కాని దేశాన్ని నాశనం చేసేటంత శక్తి నాకుందా అన్నదే అనుమానం. అయినా — మీలాంటి 'సభ్య' వ్యక్తులున్నారు కదా దేశాన్ని రక్షించడానికి రావుగారూ !

సి. బి. ఎస్. - సికింద్రాబాదు

7–2–82 డక్కన్ క్రానికల్‌లో వి.బి. రావు చాలా అద్భుతంగా రాశారు. కాని పేరు 'ఇన్‌సిపిడ్'గా వుందన్నారు. చాలా అన్యాయం. సమాధాన మివ్వండి.

★ బాగుంది. అందరూ చెప్పడమేగాని నేనా వ్యాసం చూడలేదే! ఏమని సమాధానం ఇవ్వను. అయినా వ్యక్తిగత అభిప్రాయ ప్రకటనని తప్పగా తీసుకోడం — స్పోర్టివ్ స్పిరిట్ లేకపోవడం అనిపించుకోదూ ?

వి. ఎస్. బి. — హైదరాబాదు

మీ సమకాలీన రచయిత్రీమణులలో పరస్పర అవగాహన సమైక్యతా భావం లోపించినట్లు వివిధ స్టేట్‌మెంట్ల కామెంట్ల ద్వారా స్పష్టమౌతోంది. ఎందుచేత ?

★ రచన — ఒంటరి పని. దానిలో ఒకరితో అవగాహన, సమైక్యత దేనికి? వ్యక్తులుగా స్నేహంగా వున్నవాళ్లు రచయితలుగా చుక్కెదురుగా వుండడం — మామూలే. నా ఛాందసపు నమ్మకాన్ని చెప్పే హక్కు నాకు వుంది. అలాగే అత్యభ్యుదయ భావ ప్రదర్శన చేసే హక్కు అవతలివారికీ వుంది. దీన్లో — పేచీ ఎక్కడొస్తుందంటే — నా హక్కు నేను ప్రదర్శించకుండా వుండకపోవడంతో!! రచనకీ ఆడతనానికీ ముడిపెట్టే — మీలాంటివాళ్లు మురిసిపోవడం అనవసరం.

వెంకట్ — ఉరవకొండ

పూర్వకాలంలో దొంగతనం చేస్తే మెడకు గుదిబండ తగిలించేవారట — మరి యువతుల హృదయాలను దొంగిలిస్తే ?

★ పుస్తె కట్టించేస్తారు.

కె. జి. కె. — కుప్పం

ఈ సృష్టిలో అన్ని కష్టాలకు ఏకైక కారణం ?

★ ఆశ. అత్యాశ.

ఎటూ తోచని స్థితి. పొరపాటున పిల్లలు విరిచేస్తే పెద్దలకు శిక్షా ? సభ్యత మాటేమిటి? ఇంతకు ముందు ఆమెను సమర్థించాడే! గిరి తన స్నేహితుడి దగ్గర నష్టపరిహారం పుచ్చుకోలేదు. తనెలా పుచ్చుకుంటాడు ?

"గిరీ! పిల్లలు అజాగ్రత్త వలన విరిచినదానికి నీవు నష్టపరిహారం చెల్లిస్తావా ? నేనంతకక్కుర్తి వాడినా ?" అన్నాడు భారమైన గుండెలతో.

మరునాడు వాన వెలిసిపోయింది. అంటే అతిథులు వెళ్ళిపోయారు ఆ గాలివానవలన కలిగిన హానిని అంచనా వేసుకున్నాడు.

విరిగిపోయిన రేడియో ఖరీదు అయిదు వందలు. కిరాణా దుకాణంలో బాకీ రెండు వందల పాతిక. పాలవాడికి అరవై. లాండ్రీవాడికి పాతిక. సినిమాలకు షికార్లకు అయిదు వందలు. చిల్లర ఖర్చులు నూటపాతిక.

ఈ లోటును భర్తీ చేయడానికి అదనంగా భార్యను ఎన్నాళ్ళు పుట్టింటిలో వుంచాలి ?

* * *

స్టార్ట్ ఇమ్మీడియట్లీ...!

వెంకటాచలంమీద చెప్పలేనంత కోపం వచ్చింది. తాళం వేసి వాడింటికి వెళ్ళాడు.

"చలం! నీవు నీ భార్యను పుట్టింటికి పంపి ఆదా చేసి నిజంగా టీ. వి. కొన్నావా ?" అన్నాడు.

ఆ ప్రశ్న విని వెంకటాచలం ఆశ్చర్యపోయాడు.

'నీకెందుకా అనుమానం ? నీతో అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేమిటి ?"

"ఏదిరా ఆ టీ. వి.? ఏదిరా ఆ సోఫా, ఆ అల్మారా ?"

"ఇదా నీ అనుమానం. అవన్నీ మా అత్తవారింటిలో వున్నాయి. ఇదిగో ఇక్కడ ఈ మడత మంచం, నాలుగు సిల్వరు గిన్నెలు, ఈ కుండా... సంసారం అంతా ఇక్కడే వుంటే మనం ఏం ఆదా చేస్తాం ? ఈ నగరంలో వచ్చేపోయే చుట్టాలకు కొదువా ? వాళ్ళే మన ఇల్లు గుల్ల చేస్తారు. చూడు, ఇల్లు ఇలా వుంటే ఎవరూ ఒక్క పూట వుండరు. సరికదా కాఫీ అయినా ఆశించరు." అన్నాడు చిద్విలాసంగా.

వెంకటాచలం జవాబుతో జ్ఞానోదయమైంది.

పులినిచూసి నక్కలా వాతలు పెట్టుకున్నందుకు బాధపడ్డాడు. వెంటనే భార్యను వచ్చివేయమని వుత్తరం రాయాలనుకున్నాడు.

రామనాథం ఇంటికి వచ్చేసరికి పోష్టమేను పడేసిన వుత్తరం కనుపించింది


'ఆదివారం మెయిల్‌లో సకుటుంగా వస్తున్నాము. ఊరుకొత్త, ఇల్లు తెలియదు. స్టేషనుకి రావలసింది. లేకపోతే యిబ్బంది పడిపోతాము' ఉత్తరం సారాంశం అది. వ్రాసినది తన చిన్నాన్నగారి అల్లుడి బావమరిది.

ఆదివారం ఇంకా నాలుగురోజులుంది. తను భార్యకు వుత్తరం రాస్తే అది ఆమెకు చేరి బయలుదేరి రావడానికి వ్యవధి చాలదు. అందుకే అతను టెల్గ్రాం ఇవ్వడానికి పోష్టాఫీసుకి వెళ్ళాడు.

టెల్గ్రాం ఏమని ఇచ్చివుంటాడో వూహించుకోండి ...

★


చెమటతో వళ్ళు పేలినప్పుడు...



జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడర్ మీకు ఎండనుంచి తక్షణమే ఉపశమనాన్ని యిస్తుంది, ఎందుకంటే దానిలో 3 రకాలుగా ప్రభావితంగా పనిచేసే, ఋజువైన ఔషధీయుక్తమైన ఫార్ములా ఉంది

- అది క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది
- చెమటను పీల్చుకుంటుంది
- దురదనుంచీ, మంటనుంచీ ఉపశమనం యిస్తుంది—తక్షణమే

జాన్సన్స్*
ప్రిక్లీ హీట్ పౌడర్‌తో ఉపశమనాన్ని పొందండి.



చందనపు
సువాసనలో గూడా
దొరుకుతుంది

ఎండలో తక్షణమే ఉపశమనం!

Johnson & Johnson*

సీరియల్

కాలంకరిబాక

వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

రెండు రోజులు గడిచాయి. మురళి ఇంటికి రాలేదు. కామేశ్వరమ్మ లేని కంగారు నటిస్తోంది. భర్త ఇంట్లో ఉన్నప్పుడు ఆయన వినేలాగ మురళిని తలుచుకుని విచారంగా నిట్టూర్పులు విడుస్తోంది.

భర్త ఎదురుగా రాని కన్నీళ్లు తుడుచుకుంటూ, "మొన్న నేను గదమాయించేసరికే బెదిరిపోయాడు బిడ్డ. 'ఏం పని చేశేవురా... మీ నాన్నకు తెలిస్తే నీ పీక నొక్కుతారు గదరా' అని కళ్లురిమేసరికి గాభరా పడిపోయేడు పన్నాసి. మీ దూర్వాస్రాగ్రహానికి జడిసి వాడే దారుణానికి తలపడ్డాడో ఏమో ?" అంటో సన్నసన్నగా సన్నాయి నొక్కులు నొక్కుతూ మాటిమాటికీ ముక్కు చీదేస్తోంది.

ఈ బుడి బుడి దుఃఖాలతో వాడే వస్తాడులే అని నిర్లిప్తంగా వూరుకున్న కేశవరావుగారి తల్లోకి పిరికిమందు దూరింది. దానికితోడు నాలుగు రోజు లయినా మురళి అయిపూ అజా లేకపోయేసరికి ఆయనకీ వేడి పుట్టింది. వెంటనే మురళి కోసం గాలించటం ప్రారంభించేరు.

మురళి స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేసేరు; అతను సాధారణంగా తిరిగే స్థలాలన్నిటినీ మళ్లీ మళ్లీ తిరిగేసి వెతికారు; బంధువులందరికీ టెలిగ్రాము లిచ్చారు, కానీ మురళి జాడ తెలియలేదు.

ఆ అన్వేషణ విఫలం కావటంతో కేశవరావుగారి గుండె గుబగుబలాడ్డం మొదలుపెట్టింది. మొగుడి బలహీనత ఎప్పుడు మొదలవుతుందో కనిపెట్టి, అదే అదనులో దెబ్బ తియ్యటం కామేశ్వరమ్మకు అలవాటే.

చెట్టంత కొడుకు; చేతికి అంది వస్తున్నాడని పొంగిపోతున్న కొడుకు; ఏమయిపోయాడా, అని ఓ పక్క హడిలిపోతున్న భర్త దగ్గర — రైలు కింద తలపెట్టిన నిర్భాగ్యుల సంగతీ, బైరాగుల్లో కలిసి పోయిన దౌర్భాగ్యుల సంగతీ ఎత్తుతూ వెక్కెక్కి పడుతోంది.

"ఈనగాచి నక్కల పాల్జేసినట్టు, ఇన్నేళ్లు పెంచింది ఇలా దేశాలపాలు చేసేందుకే గాబోలు." అని రాగాలు తీస్తోంది.

ఈ ఉపద్రవమైన ప్రమాదాల స్ఫురణతో ఆయనకు ఉన్న మతి పోతోంది.

తన కోపానికి వెరిచే కొడుకు ఇంటికి దూరమయినాడేమోనన్న శంక అనుక్షణం మనస్సును కురుపులా సలుపుతోందాయన్ని. కంటికి నిద్రరావటం లేదు; తిన్నది మింగుడుపట్టంలేదు; అల్లా నలిగి, కలిగి, అతలాకుతల మవుతున్న పరిస్థితిలో, సెగలురేగే నేలపైన తొలకరిజల్లులా మురళి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది.

తను మద్రాసులో ఫలానీ హోటల్లో క్షేమంగా వున్నట్టు రాస్తూ, తనను మీనాక్షిని వివాహం చేసుకొమ్మని నిర్బంధించమని భరోసా యిస్తూ ఇరవైనాలుగ్గంటల్లోగా తనకు తిరుగు జాబు అందని పక్షంలో ఆ తరవాత తన శవమే వాళ్లకు దక్కుతుందని బెదిరించాడు మురళి అందులో.

కాళ్లకింద నిప్పులు పోసినట్టయింది కేశవరావు గారికి.

యవ్వనంలో వున్న ఆవేశపు ఉరవడి ఎంత ఉద్రేకంగా వుంటుందో ఆయనకు తెలియంది కాదు. అది భగ భగ మండే పొయ్యిమీది పాలవంటిది. క్షణం ఏమారినా పొంగి బూడిదపాలు కాగలవు.

ఆయన ఆదుర్దా చెప్పనలవికాదు. తక్షణం "అంతా నీ యిష్టప్రకారమే జరుగుతుంది. తొందర పడవద్దు." అని మురళికి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం యిచ్చి ఆ వెంటనే తనూ చెప్పుల్లోకి కాలు దూర్చారు కేశవరావుగారు.

తొందరగా వెళ్లకపోతే కొడుకు ప్రాణాలతో దక్కడేమోనన్న ఆరాటం, భీతీ మూలంగా, నిప్పుసెగ సోకిన మైనంముద్దలా మెత్తబడిపోయిన ఆయన్ని తన కనుపుగా మలుచుకున్నది కామేశ్వరమ్మ.

బయలుదేరుతున్న భర్తతో, "చూడండీ! మీరు వాడి దగ్గర మీనాక్షి ప్రసక్తేమీ ఎత్తవద్దు. వాడంతట వాడే ఏదయినా అడిగితే 'డబ్బు పారేసి రంగనాథంగారితో ఓ పరిష్కారానికి వచ్చేశాం'ని చెప్పెయ్యండి" అన్నది.

"అలాగే" ఆ తొందరలో భార్య ఏమి చెప్పినా ఊ కొట్టే మనస్థితిలో ఉన్నారు కేశవరావుగారు.

"మరోకటండోయ్. వాణ్ణిక్కడికి తీసుకువస్తే కక్షకొద్దీ రంగనాథమేమన్నా అల్లరి చేస్తాడేమో ?" అన్నది కామేశ్వరమ్మ సందేహంగా.

గితుక్కుమన్నారు కేశవరావుగారు. "అవునవును. మరెలాగ ? ఏం చేయమన్నావ్ ?" కంగారు పడిపోయారు.

గండం గడిచి కొడుకుని వెంటబెట్టుకుని వస్తే, ఈ రంగనాథం పరిస్థితులను తిరగదోడి, కొలిక్కివస్తున్న వ్యవహారాన్ని మళ్లీ మొదటికి తెస్తాడేమో? ఈసారి మురళి పూర్తిగా తను చెయ్యిజారిపోతాడేమో ? — అన్న జంకుతో ఆయన మెదడు పనిచెయ్యటమే మానుకుంది.

ఈ తికమకలో అన్ని ఆలోచన్లకీ పూర్తిగా భార్యమీదే ఆధారపడిపోయాడాయన. ఇక 'కార్యేషు మంత్రీ. .' అన్న సూక్తి సార్థకం చేస్తూ మద్రాసు వెళ్లాక కొడుకు దగ్గర ఆయనెలా మసలాలిసిందీ, ఏమి చెయ్యాలిసిందీ కూడా తనే విశదంగా బోధ పరిచింది కామేశ్వరమ్మ.

"నేను చెప్పినట్టు చెయ్యండి. ఈ రంగనాథం వాళ్లతో ఒక రాజీకి వచ్చేదాకా మనవాడు వీళ్ల కళ్లబడకుండా వుంటేనే మంచిది. దేవుడు మేల్జేసి వాడికెటూ మెడికల్ కాలేజీలో సీటొచ్చింది కదా —" అన్నది ఆలోచనగా.

"అవును వచ్చిందీ—!" అయితే ఏమిటన్నట్టు ప్రశ్నార్థకంగా చూశారు కేశవరావుగారు

"అట్నించి అటే అబ్బాయిని విశాఖపట్నం తీసికెళ్లి కాలేజీలో జాయినయ్యేదాకా అక్కడే వుండమని చెప్పి వసతీ అదీ చూసి రండి" ఎలా వున్నది నా యుక్తి అన్నట్టు చూసింది కామేశ్వరమ్మ.

"బాగుంది. అలాగే చెయ్యాలి" సమయానుకూలంగా భార్యకు తట్టిన ఉపాయానికి సంతోష పడుతూ అన్నారు కేశవరావుగారు.

"నాలుగు రోజులు ఆలస్యమైనా అక్కడి పనులన్నీ చక్కపెట్టుకుని మరీ రండి. పొరపాటున గూడా అబ్బాయి దగ్గర మీ ప్రతాపం చూపించ బోకండి సుమా!" ముగింపుగా హెచ్చరించింది కామేశ్వరమ్మ.

"అబ్బే అల్లాంటి పొరపాటు రానిస్తానా ?" గుమ్మం దాటుతూ అన్నారు కేశవరావుగారు.

ఆయన బయలుదేరి వెళ్లిపోయాక, వేసిన పథకం పొల్లుపోకుండా పారుతున్నందుకూ, అనుకున్నది అనుకున్నట్టుగా అమలు జరుగు

జరిగిన కథ — 3 · కలపవ్యాపారంమీద రెండు చేతులా సంపాదిస్తున్న కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి — హైస్కూలు మాస్టారుగా రిటైరయి, వున్న ఆస్తినంతా తెగనమ్మి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసేసి, కేశవరావ్ అవుట్ హౌస్‌లో అద్దెకి దిగిన రంగనాథం, రాజ్యలక్ష్మమ్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు మురళి. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది. మీనాక్షి గర్భవతి అవుతుంది మురళి కనిపించ కుండా తప్పించుకు తిరుగుతుంటాడు. అతని తల్లితో ఈ విషయాన్ని రాజ్యలక్ష్మమ్మ చెప్పగా, ఆమె వీళ్లమీదే అపనిందలు వేస్తుంది. రంగనాథం కేశవరావ్ దగ్గరకు వెళతాడు. కేశవరావ్ రంగనాథానికి అభయమిస్తాడు. దాంతో ఇంట్లో కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల మధ్య ఘర్షణ జరుగుతుంది. ఇక కేశవరావ్ తన మాట వినే పరిస్థితిలో లేదని మురళికి కొంత డబ్బు ఇచ్చి, ఏవేవో చెప్పి సాగనంపుతుంది.

తున్నందుకూ సంతృప్తిపడి దీర్ఘంగా వూపిరి వదిలింది కామేశ్వరమ్మ.

* * *

కేశవరావుగారిచ్చిన భరోసాతో మేఘాలు తొలగిన ఆకాశమల్లే తేటపడి, బరువు-దిఘపిన మనసులతో తేలిగ్గా వూపిరి పిడుస్తున్న రంగనాథం కుటుంబానికి మురళి పలాయన వార్త పిట్టపిడుగులా తాకింది.

ఏదో సామెత చెప్పినట్టు అసలు కథానాయకుడే మటుమాయమయితే — ఇక కొడుకు కనబడక బెంబేలెత్తిపోతున్న తండ్రిని పట్టుకుని రొక్కించి, ఒప్పించి ప్రయోజనమేమిటి? శూన్యం కాక! యధాప్రకారంగా కూతురి సమస్య ప్రశ్నార్థకంగా మిగిలి కలవరపరచసాగింది వారిని.

'భగవాన్ ఏమిటీ మాకీ పరీక్ష?' అనుకొంటూ కుమిలిపోతున్న వారిమీద పులిమీద పుట్రలా కామేశ్వరమ్మ దాడి ప్రారంభించింది.

అసలు వారిపాడే గిట్టడం లేదామెకు. వారి నీడ సోకినా శివమెత్తినట్టు వూగిపోతోంది. పగపట్టిన నాగుబాములా మెలికలు తిరుగుతూ బుసలు కొడుతోంది. చూపులతోనే కాల్చేయాలన్నంత కసితో కళ్లతో విస్ఫులింగాలు చెరుగుతోంది. మీ మహాలంగానే నా బిడ్డ వాక్కాకుండాపోయాడని దుమ్మెత్తిపోస్తోంది.

అసలే కృంగిపోతున్న రంగనాథం దంపతులు ఈ తుఫాను తాకిడికి తట్టుకోలేక చిగురుటాకుల్లా కంపించిపోతున్నారు.

మురళి అంతర్ధానమవటంలోని అంతరార్థమేమిటో అవగాహన కాని రంగనాథంగారు ఆ సంగతేమిటో, సందర్భమేమిటో తెలుసుకుందామని తహతహలాడాడు.

వారం రోజులు అడితీ చుట్టూ రాట్నం తిరిగినట్టు తిరిగాడు.

ఉహూఁ కేశవరావుగారి దర్శనమే కాలేదు. ప్రతి రోజూ ఒకే కబురు చెప్పేవారక్కడి గుమాస్తాలు. "కొడుకోసం తిరుగుతున్నారటండీ – అడితీ ఛాయలకే రావటంలేదు." అని.

పోనీ ఇంటిదగ్గరే కలుసుకుందామంటే కామేశ్వరమ్మ కత్తులు నూరుతుండెను — అవిణ్ణి తప్పించుకు తిరగటం మినహా ఇక చేసేదేమీలేక ముక్కోటి దేవతలకూ మొక్కుకుంటూ వూరుకున్నారు.

ఉన్నట్టుండి కేశవరావుగారు కూడా ఇంటి దగ్గర వుంటున్న పాలకువ కనబడకపోయేసరికి, మనస్సుండబట్టక మళ్ళీ అడితీకి పరిగెట్టారు రంగనాథంగారు.

ఈసారి పెద్ద గుమాస్తా చిన్న ఉప్పందించాడు — "కుర్రాడి భోగట్టా చిక్కినట్టుందండీ! అర్జంటుగా ఊరికెళ్లినట్టు తెలిసింది మాకు" అని.

ఆ సమాచారం విన్నతరవాత ఉక్కిరిబిక్కిరి చేస్తూ బిగిసిపోతున్న ఉరితాడు కొద్దిగా సడలిచ్చినట్టయి, ప్రాణం లేచొచ్చి, ఊపిరి సలిపిందాయనకి. రాజ్యలక్ష్మమ్మకీ ఊరట కలిగింది. 'ఫరవాలేదు. కేశవరావుగారు కొడుకుతో సహా తిరిగివస్తాడు. ఆయన దయామయుడు; సౌజన్యమూర్తి; ఇచ్చిన మాట నిలబెట్టుకొంటాడు; భార్యనెట్లాగో ఒప్పించి కొడుకుచేత నా బిడ్డ మెళ్లో మూడు ముళ్లూ వేయిస్తాడు; తమ వేడికోలు నిష్ఫలం కాబోదు.'

ఇలా కొండంత ఆశ పెట్టుకుని కేశవరావుగారి రాకకోసం స్వాతివాన కోసం ఎదురుచూసే ముత్యపు చిప్ప కన్న అధికంగా ఎదురుతెన్నులు చూశారా భార్యాభర్తలు.

కాలమెప్పుడూ ఆగకుండా ఒకే వేగంతో దొర్లిపోతూ వుంటుంది. దాని పోకడలో తొందరపాటుగానీ, అతి నిదానంగానీ ఉండనే వుండదు. వాస్తవమిదే అయినా కష్టనష్టాల్లో మునిగినవారికి కాలం పీత నడక నడుస్తున్నట్టూ, సుఖశాంతుల్లో తేలుతున్నవారికి రథచక్రాల్లా పరుగులు పెడుతున్నట్టూ అనిపించటం ఆయా అవస్థల్లో వున్నవారికి అనుభవైకవేద్యమే.

వారం రోజులు క్షణమొక యుగంగా గడిచింది.

ఆనాటి ఉదయం కేశవరావుగారి ఇంట్లో ఆయన మాటల సవ్వడి వినిపించింది. పెరట్లో కాలకృత్యాలు తీర్చుకుంటూ ఆయనా అగుపించాడు.

యుగాల తపస్సు అనంతరం భగవత్ సాక్షాత్కారం అయినట్టనిపించింది రంగనాథంగారికి.

కానీ ఆ దేవుడే వరమీయని వేలుపు మొస్తరు మొహంచాటు చేసుకుని ఇంట్లోకి తప్పుకోవటం చూసి, 'ఏంచేతా — ?' అని సందేహపడ్డాడు; ఆందోళనా చెందేడు; బహుశా కామేశ్వరమ్మ అక్కడే వుంటంచేతనేమో లెమ్మని సమాధానపడ్డాడు.

మనసులో ఎంత ఆరాటంగా వున్నా కేశవరావుగారు అడితీకి బయలుదేరేదాకా కామకోక తప్పలేదు. ఆయనటు రిక్షామీద వెళ్లినమీదట, మరీ వెంబడించినట్టు వుండకుండా ఓ పావుగంట ఆగి, తనూ అడితీకి వెళ్లారు రంగనాథంగారు.

రంగనాథంగారు వెళ్లేసరికి కేశవరావుగారు ఎవరో పెద్దమనిషితో మాట్లాడుతున్నారు. రంగనాథంగారు వచ్చినట్టు గమనించినా కనీసం



ఎదుటిమనిషితో చర్చ ఆపలేదు; పలకరింపుగా తల పంకించలేదు; తలతిప్పి ఈయనకేసి చూడనైనాలేదు.

యాచనకొచ్చిన బిచ్చగాడు తను; అవసరం తనది. ఎన్ని అవమానాలనన్నా దిగమింగాలి; ఎంత అభిమానమున్నా చంపుకోవాలి.

ఒక పనికిరాని పనిముట్టు మూలపడున్నట్టు ఓ మూల కుర్చీని అతుక్కుని కూర్చుండిపోయారు రంగనాధంగారు. అరగంట కూర్చున్నాడు; గంట కూర్చున్నాడు; ఆఖరికి కేశవరావుగారు ఆయన్ని దాటుకుని ఆ పెద్దమనిషితోసహా బయటకు నడిచే వరకూ అలాగే కూర్చుని, ఆ తరవాత నిస్పృహగా కాళ్లీడ్చుకుంటూ ఇంటికి చేరారు.

మర్నాడూ వెళ్లాడు. ఆ రోజింకో తీరు అయింది. పనివాడితో తగూపడుతూ రంగనాధంగారి నసలు పట్టించుకోలేదు కేశవరావుగారు. ఆ తగవు తెగదు; ఈయన వెళ్లిన పని ముడిపడదు; వేచి వేచి, చూసి చూసి నిరాశతో వెనక్కి తిరిగాడు.

ఆ మర్నాడింకో రకం; "ఇంకా రాలేదు; ఎప్పుడొస్తారో తెలియదు" అన్నాడు చిన్న గుమాస్తా అదోలా చూస్తూ.

వెనక గదిలోనే కేశవరావుగారు వున్నారని రంగనాధంగారి అనుమానం. 'పైకేమి అనగలడు? అయ్యా-బాబూ అని కాళ్లూ గడ్డమూ పట్టుకు దేవుళ్లాడవలసినవాడు తను. వెనగ్గదిలోనే ఉన్నాడని దబాయించి వెతికి చూసే హక్కు తనకేముందనీ?' వుసూరుమంటూ కొంపకి మళ్లాడు ఆ వేళానూ.

మర్రోజూ అదే పాట. "లేరు-రాలేదు" అని. తాను స్ప్రింగ్‌డోర్ తోస్తూండగా కేశవరావుగారు వెనక గదిలోకి తప్పుకోవటం అస్పష్టంగా చూడనే చూశారు రంగనాధంగారు. దానితో తమ త్రోవ తాము చూసుకోవాల్సిందేనని నికరంగా బోధపడి పోయిందాయనకు. పేలవంగా నవ్వుకుని ఇంటి త్రోవ పట్టారు.

అడితీ వదిలి నీరసంగా పదడుగులు వేశాడు. వీధి మలుపు తిరిగాడు.

"పంతులుగారూ – మాట ... !"

పిలుపువిని రంగనాధంగారు దిక్కులు చూశారు.

కార్నరులో ఉన్న టీస్టాలు దగ్గర టీ తాగుతున్నాడు కేశవరావుగారి పెద్దగుమాస్తా. ఆగ

కాలం కరిచాక

మన్నట్టు రంగనాధంగారికేసి చెయ్యి వూపాడు. రంగనాధంగారు ఆగారు.

కొట్టతనికి డబ్బులు చెల్లించి, పెద్ద పెద్ద అంగలేస్తూ, రోడ్డుదాటి దగ్గరకొచ్చాడు గుమాస్తా.

"మీరేమీ అనుకోనంటే ఒకమాట!" మెల్లగా అంటూ సంశయంగా చూసాడు.

ఏమిటన్నట్టు ప్రశ్నార్థకంగా చూశారు రంగనాధంగారు

తటపటాయిస్తూనే, "మీరు నోరు విప్పి చెప్పకపోయినా మీకొచ్చిన అవస్థేమిటో చూచాయగా గ్రహించగలిగాను" మళ్లీ ఆగాడు గుమాస్తా.

వివర్ణులయ్యారు రంగనాధంగారు. 'తమ కథ వీధుల్నిదాటి బజారుకెక్కుతోందా?' "మీకు – మీకు ... అంతా తెలుసునా?" హీనస్వరంతో తొట్రుపాటు పడుతూ అడిగేరు.

సానుభూతిగా చూశాడు పెద్దగుమాస్తా. "చెప్పానుగా... నేనూ ఆడపిల్లలు గలవాణ్ణే. మీ దైన్య స్థితినిబట్టి కొద్దిగా వూహించుకో గలిగేను" అని చిన్న అబద్ధమాడేడు. నిజానికి కేశవరావుగారి ద్వారా అన్నీ విని అతని ప్రోద్బలం వల్లే ఇలా రంగనాధాన్ని ఆపాడతగాడు.

రంగనాధంగారి తల వాలిపోయింది; సిగ్గుగా కుదించుకుపోయాడు. ఎలాగో గొంతు పెగుల్చుకుని, "మురళి ఏమయినాడో మీకేమయినా తెలిసిందా?" అని అడిగాడు ఆశగా.

"అదే చెప్పబోతున్నాను. అతనెక్కడున్నాడో ఖరారుగా నాకూ తెలియలేదు. కొడుక్కోసం కేశవరావుగారు అంత గాభరాగా రైలెక్కారా–తిరిగి వచ్చాక అతని ఊసే ఎత్తకుండా నిబ్బరంగా తన పని తను చేసుకుపోతున్నారు. అంటే మురళి సురక్షితంగా ఉన్నాడని ఖాయంగా మనమనుకోవచ్చు."

రంగనాధంగారు దీర్ఘంగా నిట్టూర్చి "అవును" అన్నారు భారంగా.

"మీరీపాటికి తెలుసుకునే వుంటారు. మిమ్మల్నాయన ఒదిలించుకోవాలనుకుంటున్నారు. మీరిక మురళిమీద ఆశలు నిలుపుకోవటం వ్యర్థమే."

"అవును. నాలుగురోజులనించీ మెల్ల మెల్లగా ఆ సంగతి బోధపడుతోంది. ఈ రోజుతో నా భ్రాంతి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది" నిర్లిప్తంగా నవ్వాడు రంగనాధంగారు.

సానునయంగా చూశాడు గుమాస్తా.

"ఎంతెంత ధర్మమూర్తులూ తమ దగ్గరకు వచ్చేసరికి న్యాయసూత్రాన్ని తలక్రిందులు చెయ్యటానికి వెనకాడరు. అటువంటిది–మా యజమాని మాత్రం స్వార్థానికి అతీతుడని ఎలా అనుకున్నారండీ ... మీ అమాయకత్వం కాకపోతే! పరిస్థితులు మరీ విషమించక ముందే మీరు మరోదారి చూసుకుంటే మంచిదని చెప్పడానికే పిలిచాను మిమ్మల్ని."

"హు ... దారి! ఇక ఏ దారి వున్నది? గోదారి తప్ప!" రంగనాధంగారి గొంతులో నిండా మునిగినవాడి విరక్తి తొణికింది.

"మీరు మరోలా భావించనంటే నాదో సలహా ..."

"చెప్పండి."

"ఆలస్యం చేసి అల్లరిపాలవకముందే మందో మాకో చూసి ముందా పీడ విరగడయ్యే యత్నం చెయ్యండి. కావాలంటే కేశవరావుగారిని ఒప్పించి వందో, రెండొందలో ఇప్పిస్తాను" గుమాస్తా వాక్యం పూర్తి చెయ్యనేలేదు; రంగనాధంగారు రెండు చెవులూ మూసుకున్నారు.


"శివ శివా ... భ్రూణ హత్యా?" ఒళ్లు జలదరించిందాయనకి. నిలువునా తూలిపోతో మరి అక్కడ నిలవకుండా ముందుకు సాగిపోయారు రంగనాధంగారు.


వెళ్లిపోయే ఆ అభాగ్యుడివంక జాలిగా చూస్తూ "పగవాళ్లకు గూడా వద్దు ఈ యమచెర" అనుకున్నాడా గుమాస్తా.

* * *

ప్రతిరోజూ భర్త ఇంటికి తిరిగి రాగానే, "ఏమయింది? ఏమన్నారు?" అని ఆదుర్దాగా ఆశానిరాశలు మనసులో తారట్లాడుతూండగా ప్రశ్నిస్తుండేది రాజ్యలక్ష్మమ్మ.

కానీ ఆ రోజు భర్త మొహంలో పూర్తిగా కళాకాంతులు లోపించటం గమనించి ఏమీ అడగకుండా నిశ్శబ్దంగా వుండిపోయింది. ఆమెకు





అర్థమయిపోయింది. భగవంతుడు తమ జీవితపు చివరి రేఖలు వంకరగా గీచాడని.

మొద్దుబారినట్టు ఉలుకూ పలుకూ లేకుండా కూర్చుండిపోయిన తలితండ్రుల్ని చూశాక మీనాక్షికీ అసలు సంగతి స్పష్టమయిపోయింది.

ఆ ఇంట వున్న మూడు ప్రాణుల్లోనూ రెపరెప లాడుతోన్న ఆశాదీపం ఆ పూటతో కొండెక్కి పోయింది. వారి గుండెల్లో కారుచీకటి శాశ్వతంగా ఆ వాసం ఏర్పరుచుకున్నది. తీరని వ్యాకులంతోనూ, క్షోభతోనూ నిండిపోయిన వారి మనస్సులు తమకిక వాటినించి విముక్తి లేదేమోనని అలమటించసాగాయి.

చివరకు రాజ్యలక్ష్మే ముందుగా తేరుకున్నది.

కిటికీ పక్కగా పడక కుర్చీలో పడుకుని శూన్యాన్నవలోకిస్తున్న రంగనాధంగారి దగ్గరకు నడిచి, "ఇలా ఆకాశంలో చుక్కల్లెక్కపెడితే మన సమస్య పరిష్కారమవుతుందంటారా ?" అన్నది.

భార్య మొహంలోకి దెబ్బతిన్న పక్షిలా దీనంగా చూశారు రంగనాధంగారు.

"ఏన్నేం చెయ్యమంటావ్ రాజ్యం ?" అన్నారు వ్యధగా.

గొంతులోనికి దార్ఢ్యం తెచ్చుకున్నది రాజ్యలక్ష్మ. "వాళ్లు మగబిడ్డను కన్నవాళ్లు, మాక్కాదని మొహం తప్పించటంతో వరులక్కన బడని వారి మకిలి కప్పడిపోయింది. మనం దురదృష్ట వంతులం. మనకంటిన మసి అంత తేలిగ్గా వదిలేది కాదు. అలాగని మన ఖర్మ ఇంతేనూ అని వూరుకోలేం కదా ! ఆ పాప భారాన్ని తొందరగా దించుకునే ప్రయత్నం చెయ్యాలి ఇక. నెలలు ముదిర్తే నలుగుర్లో తలలెత్తలేం."

"ఇందాక పెద్ద గుమాస్తా కూడా ఇదే వలహా!" ఎంతయినా ఇంకా పాపపుణ్యాలమీద నమ్మకం చావని రంగనాధంగారు గిజగిజలాడారు.

"తెలిసి తెలిసీ అంత పాతకానికి ఒడిగడదా మంటావా రాజ్యం ?"

రాజ్యలక్ష్మ కళ్లు భగ్గుమన్నాయి.

"మనక్కాదు ఆ పాతకం. అది తప్ప మనకు మరో గత్యంతరం లేకుండాచేశారే... వాళ్లది ఆ పాతకం. భగవంతుడనేవాడుండి, వాడు న్యాయాన్యాయాలు తెలుసున్నవాడయితే ఆ పాపం వారికి చెంది తీరుతుంది." అన్నది ఆవేశంగా.

పాపమో పుణ్యమో గుండె రాయి చేసుకుని ఆ దారిపట్టడం మినహా మరో మార్గం లేదని తేలిపోయింది.

ఏ కష్టమో నిష్ఠూరమో వస్తే నలుగురి ముందరా వెళ్లబోసుకోవచ్చు; సాయమో, సానుభూతో అపేక్షించవచ్చు.

ఏ రోగమో, నొప్పో వస్తే, అమ్మో — అబ్బో అని అరిచి ఏడవావచ్చు; ఏ వైద్యుడి దగ్గరకో పరిగెట్టి నివారించుకోనూవచ్చు.

కాని తమకిప్పుడు సంభవించిన సంకట మెలాంటిది ?

పైవారికి వెల్లడిచేసే కష్టమూ కాదు; అలాగని పరాయి కంటా, చెవినా పడకుండా దాచిపెట్టి లోలోపలే మాపు చేసుకోగలిగేదీ కాదు. లోకులకు తెలియరాకుండా ఈ గర్భవిచ్ఛిత్తి జరిగి పోవాలి.

బావా !

పెళ్లైతే భర్తగార్ని యేమని పిలవాలని
కన్నెపిల్ల కామాక్షికి ఒకటే ఆలోచన

పురాణం సినిమాలు పతివ్రతల పుస్తకాలు
"స్వామీ !" అని పిలవమని చెబుతుండేవి తనకు

నాగరిక ప్రపంచం సమానత్వ సంవాదం
పేరుబెట్టి పిలవమని పేచీ పెడుతుండేవి

అమ్మగారు అన్నాళ్లూ ప్రేమగా నాన్నగార్ని
"ఏవండి !" అంటుంటే అదే ఖాయమనుకొంది

అందమైన సొగ్గాడు చదువుకున్న మగవాడు
ఈడూ జోడై ఎవాడూ వరుడిగ కుదిరాడు

వధూవరులిద్దరూ పెళ్లిపీట లెక్కారు
వియ్యంకులిద్దరూ పక్కకుపోయారు

తండ్రిమాట జవదాటని రామచంద్రుడు వరుడు
కట్నం తెస్తేనే తాళి మంత్రమన్నాడు

తాకట్టుల తంత్రంలో తలదూర్చి పిల్లతండ్రి
కట్నల్ని పట్టుకొచ్చి కట్ను ధారపోశాడు

అటు పిమ్మట కామాక్షిని చదువుకున్న మగాడికి
అందమైన సొగ్గాడికి కన్యధారపోశాడు

శోభనంనాటి రాత్రి "ఏవండి !" అనవలసిన
కామాక్షి బాధగా "బావా !" అంది

ఏమిటలా అన్నదా అని వరుడాలోచిస్తుంటే
కన్నీళ్లు తుడుచుకుంటూ కన్నెపిల్ల కామాక్షి

నాకన్నా ముందు నువ్వు మా అక్కకు మొగుడివంది —
ఆమె పేపు లక్ష్మి అంది — అదే వరకట్నమంది !

— టి. ఎస్. ఎస్. రంగనాథ్

గర్భస్రావాలు కొంతమంది డాక్టర్లు రహస్యంగా చేస్తారని వాళ్లూ వాళ్లూ చెప్పుకోగా విన్నారే తప్ప ఫలానావాళ్లు చేస్తారని రూఢిగా తెలియదు వారికి. ఈ డాక్టర్లు ఈ మాదిరి కేసుల్ని రహస్యంగా ఉంచుతారట. చట్టబద్ధమే అయినా రహస్యం గాబట్టి విపరీతమైన ఫీజు గుంజుతారని వినికిడి. అంత డబ్బు గుప్పించటం కూడా వారికి తలకు మించిన బరువే.

ఎన్నేళ్లబట్టో వారికి వైద్యం చేస్తున్న ఇంటి డాక్టరు వున్నాడు. ఆయన దగ్గరకు వెళ్లటానికి మొహమాటంగా వుంది.

కలిమి కరిగిపోయినా తరగని వారి ప్రతిష్టని దృష్టిలో ఉంచుకుని ఎంతో గౌరవంగా చూస్తాడా డాక్టరు.

ఇప్పుడీ కళంకాన్ని మోసుకుని ఆయన వద్దకెలా వెళ్లగలరు ? గౌరవాన్నందుకున్న స్థానే చులకన తొంగి చూడటమంత అవమానాన్ని ఎలా సహించ గలరు ?

పోనీ మరో డాక్టర్ని కన్సల్టు చెయ్యొచ్చును. కానీ దాన్లోనూ యిబ్బందులున్నాయి. కొన్ని సెంటి మెంట్లున్న డాక్టర్లుంటారు. వారిలాంటి కేసుల్ని తీసుకోవటానికి ఇష్టపడరు. తీరాజేసి అన్ని బట్ట బయలుగా చెప్పుకున్నాక, ఆ డాకరు "సారీ" అంటే చచ్చిన చావవుతుంది. వ్రతం చెడ్డా ఫలం దక్కనట్టు పని కాకపోయినా గుట్టు రట్టవుతుంది. ఏమి చెయ్యాలో ఏమిటో ఏమీ పాలుపోలేదు వారికి.

ఈలాంటి సందిగ్ధ సమయంలో అచ్చమ్మ దైవంలా తోడుపడింది వారికి.

నాలుగిళ్లలోనూ తిరిగి పాచి పనులు చేసు కుంటూండే ఆ పనిమనిషికి పెద్దవారిగా చెలామణీ అయ్యేవారి చేష్టల్లోని అవక తవకలూ తెలుసు; అవి దిద్దుకోను రహస్యంగా వారవలంభించే పెరటి త్రోవలూ తెలుసును.

కొద్దిరోజులుగా రాజ్యలక్ష్మ ఇంట కానవస్తున్న మూగ సంచలనాన్ని అది పరీక్షగా గమనిస్తూనే ఉన్నది.

ముద్దబంతి పూవులాంటి మీనాక్షి క్షణక్షణమూ వాంతి చేసుకుంటూ, దినదినమూ దిగనాసిల్లి పోతోండటం, నల్లకప్పేసుకుపోతున్న ఆకారంలో నిగారింపుకొస్తున్న ఆ పిల్ల కడుపూ —

అబ్బరాల బిడ్డ అణగారిపోతున్నా పట్టనట్టుగా కఠినత్వం వహిస్తున్న రాజ్యలక్ష్మ మొండివైఖరీ చూసి అది అసలు విషయం గ్రహించేసింది.

'మంచి మారాజులు వారికి రావాల్సిన కష్టం కాదిది' అనుకున్నది కూడా. అందుచేతే రాజ్యలక్ష్మ

దాని చేతులు పుచ్చుకుని, "మా గుట్టు నీ కడుపులో దాచుకో అచ్చమ్మా" అని బ్రతిమలాడుకునేసరికి, కరిగి నీరయిపోయింది అది. "మీకా అనుమానం వద్దు తల్లీ. పీకెగిరిపోయినా నా నాలుకగుండా మీ రహస్యం బయటపడదు" అని మాటివ్వటమే కాకుండా, "మా పేటలో ఒక మనిషున్నదమ్మా. ఇటువంటి దొంగ పిండాల్ని పోగొట్టటంలో గట్టి చెయ్యి. మీరు పిలుచుకు రమ్మంటే యూడో కంటికి తెలవకుండా రాత్రి పొద్దుపోయాక వెంటబెట్టుకు వస్తాను" అంటూ వాళ్ళ మధనపడుతోన్న విషయానికో పరిష్కార మార్గాన్ని కూడా చూపించింది.

అచ్చమ్మ సూచన రాజ్యలక్షమ్మకు ఎంతగానో నచ్చింది. బయటవారికి తెలీకుండా పని జరిగి పోతుంది; డబ్బు ఖర్చుకూడా తక్కువే.

రంగనాథంగారు మట్టుకు భయపడ్డారు. "నాటు మందులవల్ల ప్రమాదమేమో" అని.

"మీకు తెలీదు. ఈ డిగ్రీలున్న డాక్టర్లకంటే ఇలాంటి వాళ్ళకి అనుభవం ఎక్కువ. సులువుగా చేసెయ్యగలరు. మరేం ఫరవాలేదు." అంటూ ఆయన సంశయాన్ని ఎగరగొట్టేసింది రాజ్యలక్షమ్మ.

*   *   *

ఆ రాత్రి పదకొండున్నర, పన్రెండు గంటల ప్రాంతాన నిశాచరులు తిరుగాడే వేళ అచ్చమ్మ ఒక మధ్యవయస్కురాలిని వెంటతీసుకుని రంగనాథంగారి ఇంటి తలుపులు మెల్లగా తట్టింది.

ఆ పిలుపు కోసమే ఎదురు చూస్తున్నట్టు వెంటనే తలుపులు తెరుచుకున్నాయి. తలుపు తీసిన రాజ్యలక్షమ్మ తొంగిచూసింది.

అచ్చమ్మ, "నేనేనమ్మా" అన్నది గుసగుసగా.

రాజ్యలక్షమ్మ పక్కకు తొలిగి దారి ఇచ్చింది.

అచ్చమ్మా, ఆ వచ్చిన మనిషీ ఇంట్లో ప్రవేశించారు. తలుపు వేసి గడియ బిగించింది రాజ్యలక్షమ్మ.

పడక కుర్చీలో రంగనాథంగారు గాభరాగానూ, మంచంమీది మీనాక్షి భయంతోనూ, నిలబడివున్న రాజ్యలక్షమ్మ భావరహితంగానూ అచ్చమ్మతో వచ్చిన మనిషిని పరిశీలనగా చూశారు.

ఆమె నల్లగా వున్నది. ఓ పన్ను ఎత్తుగా వికృతంగా వుంది. ఎర్రటి వాయిల్ చీరమీద తెల్లటి జాకెట్ వేసుకుంది. సగం నెరిసిన జుట్టుని గట్టిగా వేలుముడి వేసుకుంది. ముఖ్యంగా ఏ మగాడినైనా సరే జబ్బ పట్టుకుని నిలబెట్టగల పుష్టి వున్న దిట్టమైన భారీ విగ్రహమామెది.

"రంగమ్మా — ఆ అమ్మాయి గోరికే..." అచ్చమ్మ కళ్ళతో సంజ్ఞ చేస్తూ మీనాక్షిని చూపించింది ఆమెకు.

గది చుట్టూరా కలయచూస్తున్న రంగమ్మ మీనాక్షిమీద చూపునిలిపి తల వూపింది.

చేతిలో ఉన్న బాగా మాసిన చేతి సంచిని కింద పెట్టి, "ముందే బేరం కుదుర్చుకోటం మంచిది. ఎంతిస్తారో ఏమిటో కనుక్కో." అన్నది అచ్చమ్మతో.

అచ్చమ్మ ముఖం చిట్లించి మెల్లగా కసిరింది. "ఆరికేమి తెలుసే నీ బేరసారాలూ ? చీటికీ మాటికీ కడుపులు చేసుకొచ్చి, నీచేత పోగొట్టుకునే గుడిసేటి లంజల్లాంటి మడుమలనుకుంటున్నావా ఏటి ఈరిని ? నువ్వు మామూలుగా ఎంత తీసుకుంటావో చెప్పు. దానిమీద రెండ్రూపాయలేసే ఇస్తార్లే... ముందు పనికానియ్యి. ఒళ్ళు దగ్గరెట్టు కుని మాత్రం మందియ్యి సుమా!" అని హెచ్చ రింపుగా గదిమింది.

రంగనాథంగారు అచ్చమ్మకేసి కృతజ్ఞతగా చూశారు.

రాజ్యలక్షమ్మ ముందుకొచ్చింది. "చూడమ్మీ! అచ్చమ్మన్నట్టు నీ కష్టముంచుకోముగానీ, చేసే పని రహస్యంగా చెయ్యి. తొందరగా ముగిసిపోయేలా చూడు." అన్నది నెంపాదిగా.

రంగమ్మ సమాధానంగా 'సరే' అన్నట్టు తలూపి, "అచ్చమ్మ చెప్పిందిలెండి. రాత్రి పూటలే వచ్చిపోతా. మూడు మోతాదులు... అంటే మూడు రోజుల్లో పని పూర్తయిపోతుంది." అన్నది నమ్మకంగా.

కార్లో టెలిఫోన్లు

పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ క్రొత్తరకం సంచార టెలిఫోన్లను తయారు చేసింది. వీటిని ఎక్కువగా కార్లలో వుపయోగిస్తున్నారు. కారులో ప్రయాణం చేస్తూ కూడా యింట్లోనే వున్నంత సులభంగా, టెలిఫోను ద్వారా యితరులతో మాట్లాడ వచ్చు. ఈ సంచార టెలిఫోన్లలో అవసరమైన కంట్రోలింగు ఎలిమెంట్లు రిసీవర్ సెట్‌లోనే వుంటాయి. దీనిని కారు సీటు కింద అమర్చవచ్చును. అయితే వీనిలో పరిమితంగా 35 టెలిఫోను నెంబర్లను మాత్రం అమర్చవచ్చు. కావలసిన నెంబరు కోసం ఒకటి లేక రెండు బటన్లను నొక్కితే సరిపోతుంది. డెన్మార్కు, నార్వే, స్వీడన్, ఫిన్లండులలో వీటిని వుపయోగిస్తున్నారు.

ఆ తరవాత మీనాక్షిని దగ్గరగా పరీక్ష చేసి చూసింది. ఎన్నో నెలో రాజ్యలక్షమ్మ నడిగి తెలుసుకుంది. వేణ్ణీళ్ళు పెట్టమని ఆవిడకి పురమాయించి ఆపైన సావధానంగా కూర్చుని తన చేతి సంచీ తెరిచింది. దాన్లోంచి చిన్న చిన్న గుడ్డ మూటలు కొన్ని బయటపడేసి వాటిని ఒక్కటొకటిగా విప్పింది. వాటిల్లో ఏవో రకరకాల చూర్ణాలున్నాయి.

ఇంతలో రాజ్యలక్షమ్మ ఒక గిన్నెలో వేణ్ణీళ్ళ తెచ్చిపెట్టిందక్కడ. రంగమ్మ ఆ నీళ్ళు ఒక గాజు గ్లాసులో ఒంపుకున్నది. ఆ పొడుల్లో కొంత కొంత ఉజ్జాయింపుగా చేత్తో తూచి ఆ నీళ్ళతోవేసి కలిపింది. ఆ గ్లాసు మీనాక్షికి త్రాగమంటూ ఇవ్వ బోయింది.

గాజు గ్లాసులోంచి పొగలు చిమ్ముతూ చిక్కగా ఎర్రగా వెచ్చటి రక్తంలా కనిపిస్తున్న ఆ ద్రవాన్నీ, మొరటుగా, మార్దవం ఏ మాత్రంలేని స్వరంతో తాగమంటున్న రంగమ్మకేసీ బెదిరిన లేడిపిల్లల్లే మార్చి మార్చి చూసింది మీనాక్షి.

అంతే — ఊహించలేనంత వేగంగా రంగమ్మ చెయ్యి వెనక్కినెట్టి, తల పక్కకు తిప్పుకుంటూ, "వద్దు — వద్దు. నాకు భయంగా వుంది" అన్నది హడిలిపోతూ.

అదార్తుగా తోయటంతో వెనక్కితూలింది రంగమ్మ. కష్టమ్మీద నిలదొక్కుకుని మీనాక్షికేసి కళ్ళెర్రజేసి చూసింది. అంతలోనే సర్దుకుని, బలవంతాన తెచ్చిపెట్టుకున్న నవ్వొకటి నవ్వింది.

"అదేమిటి బుల్లెమ్మా! అట్లా తోసేసావు. కొంచెముంటే మందంతా నేలపాలయ్యేది కదా!" అన్నది అతికించుకున్న చిరునవ్వుతో.

రంగమ్మని బితుకు బితుగ్గా చూస్తూ ముడుచుకుపోయింది మీనాక్షి. "నేను తాగను — నాకొద్దు అది" కళ్ళంబడి తిరిగే కన్నీళ్ళని ఆపుకో ప్రయత్నిస్తూ గాద్గదికంగా అన్నది.

పళ్ళన్నీ బయటపడేలా మరోసారి నవ్వి "చాటుగా మగాణ్ణి కలుసుకునేంత ధైర్యం చేసిన దానివి — ఒక్క మోతాదు మందు తాగటానికి అలా వణికిపోతావేం బుల్లెమ్మా? ఆ సరసానికి ఈ వెగటు మందే విరుగుడు మరి. తప్పేదేముందీ—తాగూ..." వెటకారంగా అంటూ మళ్ళీ మందుగ్లాసు ముందుకు పెట్టింది రంగమ్మ.

రంగమ్మ పరిహాసం రాజ్యలక్షమ్మ మనసును సన్నగా కోతపెట్టింది. రోషంతో ఆమె మొహం జేవురించింది.

'ఎంత నికృష్టంగా మారిపోయింది తమ బ్రతుకు ? ఇంత అల్పులగ్గూడా ఎగతాళయిపోయింది. దీనిక్కారణం ఎవరు ?' రంగమ్మమీది గాలి విసురు మీనాక్షిమీదికి తిరిగింది.

మొహం గంటుపెట్టుకుని, కూతుర్ని గదమాయించింది రాజ్యలక్షమ్మ "తాగవేం ?" అని.

రంగమ్మ స్వరూపం ... ఆ మందులు కలిపిన విధానం ... ఆ మాటల పోకడా ... అన్నీ చూస్తున్న కొద్దీ రంగనాథంగారి గుండె బేజారయిపోతోంది.

'మరేం ఫరవాలే'దంటూ భార్య ఆయనక్కలిగించిన విశ్వాసం దిగజారసాగింది.

బలి పశువులా గజగజలాడుతున్న కూతుర్ని చూస్తూంటే ఆయన పితృహృదయం విలవిల్లాడి పోతోంది.

ఆ క్షణాన కూతుర్ని గుండెల్లో దాచుకుని ఈ లోకానికీ, లోకులకీ వెరవక్కరలేని ప్రదేశాలకి పారిపోవాలనీ, 'నా బిడ్డ ఎలాటిదైనా నే భరించగలను; అది నా యిష్టం; దాన్లో నీ జోక్యం అనవసరం; నీ విమర్శలని లెక్కచెయ్యను నేను.' అని సంఘాన్ని ఎదిరించి నిలవాలనీ ఇలా ఎన్నో అనిపించాయాయనకి.

'కానీ ఈ సాహస కృత్యాలకి తనకు చేదోడు కావాలి; అవును — తన సహచరి ప్రోత్సాహం, ప్రోద్బలం లేక తను ముందడుగేయలేడు.' ఎంతో ఆశతో భార్యవైపు చూశారు రంగనాథంగారు.

హృదయాన్ని పాషాణంగా మార్చుకుని కూతురి చేత బలాత్కారంగా మందు తాగిస్తోన్న తన సహధర్మచారిణిని చూశాక తన ఆలోచనలకు ఆమె సహకారం ఎంత మాత్రమూ ఉండబోదని నిశ్చయమయిపోయిందాయనకి.

(ఇంకా వుంది)



గొల్లపూడి రాజ్యలక్ష్మి

"అక్కా ! ఎవరొచ్చారో చూడు !"

పెద్దచెల్లెలు కవితకు మల్లెపూలతో వంకుల జడవేస్తున్న లలిత పెరటి గుమ్మంలోంచి కన్పిస్తున్న వీధి వాకిలివైపు తొంగి చూసింది. ఎవరూ కన్పించలేదు.

"ఎవరొచ్చారూ ?" అన్నది అనాసక్తిగా, తను లేచి వెళ్తే చెల్లెలి జడ చెడిపోతుందని. కూజాలోని నీళ్ళు గ్లాసులోకి వంపుకొని తీసుకెళ్తూ "చెప్పుకో చూద్దాం !" అంది చిన్నచెల్లెలు సరిత.

"దాని మొహంలేద్దూ ! వెంకటేశం బాబాయ్ అయివుంటాడు" అన్నది కవిత తల ప్రక్కకి తిప్పి చూస్తూ.

"కదలకు !" అన్నది కోపంగా లలిత.

ఒక నిమిషం ఆగి "బావగాని కాదుకదా !" అన్నది కవిత.

"బావా ?" అన్నది అపనమ్మకంగా. ఒక్క క్షణం మెదడు మొద్దుబారినట్లయింది.

"నువ్వొచ్చి చాలా రోజులయింది కదా! పాపం విరహవేదనేమో !" అన్నది వ్యంగ్యంగా — కిసుక్కున నవ్వింది.

"చాలారోజులా ? ఏళ్ళు... ఏళ్ళు గడిచినయి" అన్నది పరధ్యానంగా.

"తన గురించి విరహమా ?" తనలోనే విరక్తిగా నవ్వుకుంది. 'పిచ్చిపిల్ల ... దీనికి లోకం గురించి ఏం తెలుసు ! కలలు కనే వయసిది !' అనుకుంది లలిత. అయినా 'రాజారావుగాని రాలేదు కదా !' అన్న చిన్న అనుమానం రాకపోలేదు. ఇంక జడవేయటం సాగలేదు. 'వూడకుండా ఇట్లాపట్టుకో కొంచెంసేపు !' అని కవితను హెచ్చరించి — నలిగిన చీరె సరిచేసుకుని వీధివరండాలోకి వెళ్ళింది. తండ్రి కృష్ణమూర్తితో మాట్లాడుతున్న ఆగంతుకుణ్ణి చూస్తూనే కొయ్యబారిపోయినట్లు నిలబడిపోయింది లలిత.

ఆమె వంక పలకరింపుగా చూసి నవ్వాడతను.

"కాశీ వచ్చాడు లలితా !" అన్నాడు కృష్ణమూర్తి — ఆమెను చూసి.

అప్పటికి కొంచెం నిలదొక్కుకుని—"ఎక్కడ్నుంచి రావడం ?" అన్నది ముభావంతో. అతడు కొంచెం ఇబ్బందిగా కదిలి — "హైద్రాబాద్ నుంచి ! నిన్న ఏలూరు వచ్చాను. నువ్వు .. ఇక్కడున్నావని తెలిసింది" ఆమె వంక పరిశీలనగా చూశాడు.

లలిత కళ్ళ చుట్టూ నల్లని వలయాలు, రేగిన జుత్తులోంచి పండిపోయిన వెండ్రుకలు, పీక్కుపోయిన చెంపలు, కళ్ళల్లో గూడుకట్టుకుని వున్న దిగులు, అతనిలో ఆమెను చూశానన్న ఉత్సాహాన్ని హరించివేసినయ్.

"ఇంటికెళ్ళావా ?" అన్నది చిన్నగా.

వెళ్ళానన్నట్లు వూపాడు తల. "అది అమ్మేశారుటకదా !" అన్నాడు నిరుత్సాహంగా. ఇంకా ఏదో అనాలని ప్రయత్నించి—కృష్ణమూర్తిని చూసి వూరుకొన్నాడు.

ఆయన అది గమనించి — లేచి లోపలికెళ్తూ - "కూర్చొని మాట్లాడమ్మా !" అన్నాడు.

కుర్చీలో కూర్చుంటూ కాశీనాథం వంక పరీక్షగా చూసింది లలిత.

బాగా పొడుగెదిగి తెల్లగా ఘుందాగా వున్నాడు. అతను వేసుకున్న బట్టలు, జోళ్ళు, చేతికున్నవాచి—ఖరీదుగా, ఆర్థికంగా అతని కే బాధలు లేవని తెలుపుతున్నాయి.

హేండ్ బేగ్‌లోంచి మామిడిపళ్ళు తీసి లలిత కివ్వబోయాడు. అప్పుడే అతని కోసం కాఫీపట్టుకుని వచ్చిన సరిత నుద్దేసించి — "అవి లోపలికి తీసి కెళ్ళమ్మా !" అన్నది లలిత. కాఫీగ్లాసు అతని ముందువుంచి పళ్ళు తీసుకుని వెళ్ళింది సరిత.

కాశీ మౌనంగా లలిత వంకే చూస్తున్నాడు. సాయంత్రం నాలుగ్గంటలవుతున్నా—మంటలు తగ్గని వేసవికాలపు ఎండను గమనించసాగింది లలిత.

కాశీనాథానికి ఆమెనట్లాచూస్తుంటే—తనకూ, ఆమెకూ దాటలేని అగాధమేదో మధ్యవున్నట్లు సంకోచంగా వుంది. 'ఈమె తనకు తెలిసిన లలితేనా?' అన్న సందేహంగా వుంది. ఏదో మార్పు ఆమెలో .. ఏమిటది ?

హఠాత్తుగా అతన్ని చూసి — నవ్వింది లలిత. "ఊఁ...ఏమిటి సంగతులు? ఇన్నాళ్ళూ ఎలావున్నావ్ కాశీ ?" అన్నది స్నేహంగా. ఎంతో నిగ్రహంగా — అతని ముందు ప్రవర్తించాలనుకున్నా — ఆమెకు తెలీకుండానే గొంతు వణికింది. ఏదో భరించరాని వేదన పైకి తన్నుకొస్తోంది. ఎన్నో అడగాలని — ఎన్నో చెప్పాలని మనసు వేగిరపడుతోంది. ఉద్వేగంతో గుండె వేగం హెచ్చింది. కళ్ళల్లో వూరుతున్న చెమరింపుని నిగ్రహించుకోవటానికి ప్రయత్నిస్తోంది.

"నాకేం ? ... నేను బాగానే వున్నాను. కానీ... నువ్వు బాగా చిక్కిపోయావు — వదినా !" అన్నాడతను - ఆర్ద్రంగా, మెల్లగా. అతని మాటలు అలలు అలలుగా చేరి — ఆమె చెవుల్లో ప్రతిధ్వనించినయ్. ఇంక దుఃఖాన్ని నిగ్రహించుకోవడం కష్టమైంది లలితకు. జలజలా రాలినయ్ కన్నీళ్ళు.

చటుక్కున లేచి ముఖం తప్పిస్తూ — "కాఫీ చల్లారి పోతోంది ... తాగు కాశీ. తర్వాత మాట్లాడు కుందాం" అనేసి ఎవరో తరుముకొస్తున్నట్లే లోపలికి వెళ్లిపోయింది లలిత.

తడిసిన ఆమె కంఠం — అతన్ని మరింత కలవర పరచింది. అయిష్టంగానే కాఫీగ్లాసు చేతిలోకి తీసుకున్నాడు.

తిరిగి పెరట్లోకొచ్చి, కవితదగ్గర కూలబడింది లలిత. ఎర్రబడిన ఆమె కళ్లు, ముక్కూ చూసి కవితా—సరితా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. నూతి గట్టుమీద కాళ్లు కడుక్కొంటున్న కృష్ణమూర్తి—"అల్లుడి దగ్గరకెళ్లివచ్చాడటనా?" అని ప్రశ్నించారు. "ఆఁ" అన్నది ముభావంగా. అన్యమనస్కంగానే పూలజడ పూర్తిచేసింది.

ప్రక్క ఇంట్లో ఆవకాయ కోసం—కారంగుండ కొట్టించుకొని అప్పుడే వచ్చిన తల్లి, "ఎవరే ఆ వచ్చింది ?" అనడిగింది.

ముగ్గురు కూతుళ్లూ దానికి జవాబివ్వక పోవటం చూసి ఆమె భ్రుకుటి ముడిపడింది. "అల్లుడొచ్చాడా ?" అన్నది ఆదుర్దాగా లలిత వంక చూస్తూ.

"ఊఁహు ... కాశీ వచ్చాడు" అన్నది హీన స్వరంతో — బెదురుగా చూస్తూ.

తల్లి ముఖం చిరుబురులాడింది. "ఇక్కడి కెందుకట ? చేసిన నిర్వాకం చాలకనా ? సిగ్గు లేకపోతే సరి ! '

"అమ్మా! నీకు పుణ్యముంటుంది...వూరుకో. అతన్నేమీ అనకు !" లలిత మెల్లిగా బ్రతిమిలాడింది.

"నా కడ్డురాకు లలితా ! వాలుగూకడిగి పారేస్తాను. అసలు నీ మెతకతనం వల్లనే వచ్చింది ఈ అరిష్టం అంతా !" అంది కంఠం హెచ్చించి.

"అమ్మా !" లలిత తీవ్రంగా చూసింది. "నువ్వింకోమాట అంటే నేనిక్కడే తల పగల కొట్టుకుంటాను. నేను బ్రతికి బాగుపడాలనుకుంటే నువ్వు మాట్లాడవద్దు !" లలిత కోపం చూసి ఆమె వూరుకుంది. "కన్నకడుపు కదూ...వూరుకోలేక ఏదో అంటూంటాను. నీ తల రాత నెవరు బాగు చేయగలరే ? ... నీ ఇష్టం !" అన్నది వంటగదిలో కెళ్తూ.

ఆ రాత్రి భోజనాలయిక కాశీనాధానికి మేడ పైన పక్కవేశారు. అతను పైకి వెళ్లాడు. అంత వరకూ అతనికి మాట్లాడటానికి అవకాశమివ్వలేదు లలిత. ఆమెలో చెలరేగుతున్న సంఘర్షణ అప్పటికి కొంత శాంతించింది. తనను తాను కూడదీసుకుని స్థైర్యం తెచ్చుకుంది. తల్లీ—తండ్రీ, చెల్లెళ్లూ పడుకున్నా ఆమె పక్కమీద పొర్లుతూనే వుంది. మేడపైన కాశీనాధానికి కూడా నిద్ర వుండదని ఆమెకు తెలుసు.

ఇక అలా ఎక్కువసేపు పడుకోలేక తలుపు తీసుకుని బైటకొచ్చింది. శుక్లపక్షం అవడంవల్ల బైట వెన్నెల. అంతా నిశ్శబ్దం. నెమ్మదిగా మెట్ల వైపు నడిచింది. ఒక మూలగా పిట్టగోడపై కూర్చుని, సిగరెట్ కాలుస్తూ — దూరంగా కన్పిస్తున్న రైల్వేస్టేషన్‌లోని లైట్లవైపుచూస్తూ— ఆలోచిస్తున్న కాశీనాధం అలికిడికి మెట్లవైపు చూశాడు. పైమెట్టుమీద సంకోచంగా నిలబడి పోయిన లలితకు కాశీనాధం తానెరుగని కొత్త వ్యక్తిలా అవుపించాడు.

'అవును...ఇప్పటిమాటా ? ఆరేళ్లు దాటింది. ఇంకా అతను 'వదినా !' అంటూ తన కొంగు పట్టుకుని తిరిగే పసివాడా ?' అనుకుంది నిర్వేదంగా. మనసంతా చేదు తిన్నట్లయింది. వెనక్కి తిరిగి పోదామా అనుకుంది.

"రా వదినా ! నిలబడిపోయావేం ?" సిగరెట్ క్రిందవేసి నలిపి దగ్గరగా వచ్చాడు.

"ఇంకా నువ్వు నిద్రపోలేవా ?" అన్నది ఏదో ఒకటి మాట్లాడాలి కనుక అన్నట్లు.

"నిద్రా ?" నవ్వాడు. "కంటినిండా నిద్ర పోయి కొన్నేళ్లయింది" అన్నాడు.

అతని నించి వస్తోన్న సిగరెట్ వాసన ఆమెకు దుర్భరంగా వుంది.

"ఈ అలవాటు ఎప్పట్నించి కాశీ ?" అన్నది దిగులుగా. ఆమె కళ్లముందు తనుకన్న అందమైన కలలు తగలబడిపోతున్నప్పుడు కలిగే ఆవేదన ఆమె కంఠంలో ధ్వనించింది.

ఆ ప్రశ్న వినిపించుకోనట్లే— "కూర్చో వదినా !" అన్నాడు. లలిత చాపమీద కూర్చుంది. "ఇన్నేళ్ల తర్వాతయినా — నీ కళ్లల్లో వెలుగు చూస్తాననుకున్నాను వదినా !" అన్నాడు నిరుత్సాహంగా. తనూ చాపమీద ఆమెకు కాస్త దూరంగా కూర్చున్నాడు. ఆమె మనసు భగ్గుమన్నట్లయింది. "ఎంత నటన నేర్చావ్ కాశీ ! ఇదంతా వదినపై అభిమానమేనా ?" అన్నది వెటకారంగా.

"నటనా ?" అన్నాడు దెబ్బతిన్నట్లయి.

"కాక ! ఆరేళ్ల క్రిందట జరిగిన సంఘటన మర్చిపోయావా ? అవును ... నువ్వు మగాడివికదా ! ఆ లక్షణాలు ఎలాపోతాయి ? ఏమీ జరగనట్లే ప్రవర్తిస్తున్నావే ? ఆ రోజు ... నువ్వు ఇల్లు విడిచి పోయేముందు నీ వదిన పరిస్థితి ఏమిటో నీకు తెలియదా ? కనీసం నాతో చెప్పిపోవాలని కూడా అన్పించలేదు కదూ ? వెళ్తూ వెళ్తూ నువ్వు చేసిన పనికి నేనేమైపోతాననుకున్నావు ? చాలు కాశీ ! నాకీ మనుషులపైనే నమ్మకం పోయింది. నేనొక జీవచ్ఛవాన్ని. అంతే" కంఠం రుద్ధమైంది.

"వదినా ! ప్లీజ్ ... వూరుకో ! నీకు నాపై కోపం వచ్చిందా ! నేను నీ కాశీని వదినా ! నాపై ఇన్ని నేరాలు నువ్వేనా వేసేది ? నన్ను నువ్వేనా అర్థం చేసుకుంటావని అనుకున్నాను."

లలిత కళ్లు తుడుచుకుంది మౌనంగా.

"అమ్మని పసితనంలోనే పోగొట్టుకున్న నన్ను నీ ఒడిలో పెంచి మాతృత్వాన్ని చవిచూపావు. అమ్మ బ్రతికివుంటే నీలాగే వుంటుందనుకొన్నాను. అలాంటి నిన్ను ... " లలిత మధ్యలోనే అడ్డుకుని — "ఆపు కాశీ ! అవన్నీ గుర్తుచేసి మానిపోయిన గాయాల్ని కెలకవద్దు. నీకా గౌరవం వుంటే — వెళ్లబోయే ముందు నీ పరిస్థితులేమిటో నాకు చెప్పేవాడివి" నిష్ఠూరంగా అంది.

"ఉత్తరం రాశాను."

"ఎప్పుడు ?" ఆశ్చర్యంగా అన్నది.

"అయితే ... ఆ ఉత్తరం నువ్వు చూడలేదా? అనుమానిస్తూనే వున్నాను. కానీ ... "

"ఏమిటి నువ్వనేది ? ఎప్పుడు రాశావ్ ?"

"వెళ్లబోయేముందు నీకు ఉత్తరం రాసి నీ దిండు క్రిందపెట్టాను."


"అబద్ధం !" అన్నది కోపంగా.

"నేనేం చెప్పి నిన్ను నమ్మించేది ?"

"నన్ను నమ్మించటానికి ఇన్ని పాట్లా ?"

"ఆల్ రైట్ ! ఇక నేనేం చెప్పలేను" నిస్పృహగా అన్నాడు.





"అయితే నువ్వనేది ఏమిటి? ఆ ఉత్తరం మీ అన్నయ్య దాచేసి వుంటారనా ?"

"ఖచ్చితంగా !"

"దానివల్ల ఆయన కొరిగేదేమిటి ? నమ్మలేను కాశీ !"

"నీ అమాయకత్వాన్ని వాడుకోవడం అన్నయ్య కలవాటేగా ! సరే! జరిగిందేదో జరిగిపోయింది. నేను వెళ్లిపోయాకయినా అన్నయ్యలో మార్పు వస్తుందనుకున్నాను. కానీ ... కానీ ఇట్లా జరుగుతుందనుకోలేదు ఇది తెలిసినప్పటి నుంచి నా గుండెలు మరడిపోతున్నాయి. ఎట్లాగయినా నీ కాపురం సరిదిద్దుతాను. అప్పటికి కాని నాకు శాంతి వుండదు !"

"అది వృధాప్రయాస కాశీ...నువ్వు నా కాపురం సరిచేయాలనుకున్నా — నేను దానికి సిద్ధంగాలేను. ఆయనతో విసిగిపోయాను. ఆయన పట్ల నా మనసు విరిగిపోయింది. కారణాలు నేను చెప్పటం ఎందుకు? నువ్వు ఏలూరు వెళ్లేనచ్చావుగా ! నీకు తెలిసే వుండాలి."

"విన్నాను. కానీ నీ జీవితం ... "

"ఇంక ఆ సంగతి వదిలేయ్ !" అన్నది విసుగ్గా

కాశీనాథం రెండు నిమిషాలు వూరుకుని — తన చొక్కాజేబులోంచి ఓ పొట్లాం పైకి తీశాడు.

"ఇదిగో వదినా !" అన్నాడు ఆమె ముందు వుంచి.

"ఏమిటిది ?"

తీసి చూపాడు.

ఆ వెన్నెట్లో తళతళా మెరిసింది గొలుసు.

"కాశీ !" అంది ఆశ్చర్యంగా — నమ్మలేనట్లు.

"నన్ను క్షమించు వదినా !" ఆమె చేతుల్లో ముఖం దాల్చాడు.

శిలా విగ్రహంలా కూర్చుండిపోయింది లలిత. గతమంతా ఆమె కళ్లముందు తెరలు తెరలుగా కదిలినయ్.

* * *

లలిత రాజారావుతో వైవాహిక జీవితాన్ని పంచుకోబోయేనాటికి కాశీనాథం వయసు ఆరేళ్లు. అప్పటికే మామగారు గతించారు. సరస్వతి ఆయనకు రెండో భార్య. చాలాకాలానికి వచ్చిన కానుపు అవడం వల్ల — ఆ కానుపులో జబ్బుచేసింది సరస్వతికి. దాదాపు మంచంలోనే వుండేది. రాజారావుకి సరస్వతిపై అంత సదభిప్రాయం లేకపోవడంవల్ల — వారిద్దరిమధ్య సఖ్యత కూడా అంతంతమాత్రమే. చీటికి మాటికి ఆమెను ఆడిపోసుకునేవాడు. కాశీని ఛీదరించుకునేవాడు.లలితకి అది అంతగా నచ్చేదికాదు. ఆమె సవతి తల్లి ... నిజమే. అంతమాత్రాన అంత హీనంగా ఎందుకు చూడాలో ఆమెకు మొదట్లో అర్థం కాలేదు. పైగా జబ్బుమనిషి కూడా ! లలిత కమెపై సానుభూతి కలిగింది. పసివాడైన కాశీ బాధ్యత తను సంతోషంగా పైనవేసుకుంది. తర్వాత .. తర్వాత రాజారావుని గురించిన నిజాలు తెలిసినాయి లలితకి.

తల్లిని పోగొట్టుకున్న రాజారావుని అతి గారాబంగా చూసుకునేవాడు తండ్రి. సరస్వతి ఆయనకి ద్వితీయ కళత్రంగా వచ్చేనాటికి—రాజారావు మొండిగా — పెంకెగా తయారయివున్నాడు. కొన్నాళ్లు సహించినా అతన్ని సంస్కరించబూనుకోవటంతో — సరస్వతి అటు భర్తకీ — ఇటు రాజారావుకి కూడా అయిష్టురాలయింది. అప్పుడు మొదలైన స్పర్థ రాజారావుతోపాటు పెరిగిందే కాని తరగలేదు. తండ్రి పోతూ, వున్న నాలుగెకరాలూ — ఇల్లూ రాజారావు కిచ్చి — సరస్వతిని జీవితాంతం పోషించే బాధ్యతను అప్పగించిపోయాడు.

అప్పటికి తాను గర్భవతినన్న విషయం ఆయన పోయాక తెలిసింది - సరస్వతికి. తెలిసినాక — ఆందోళనపడింది—పుట్టబోయే పసికందు — భవిష్యత్ ఏమిటి ? అని. 'రాజారావు ఎంత కర్కోటకుడైనా — తన తోబుట్టువుకు ఏదో ఒక దారి చూపించకపోతాడా ? అన్యాయం చేస్తాడా ?' అని తనకు తాను నచ్చచెప్పుకుంది. రాజారావు స్వభావానికి అనుకూలంగా సర్దుకుపోయి అతని ఇష్టాన్ని పొందాలని చూసింది. ఆమె సర్దుకుపోయే తత్వం రాజారావులో మరింత చిరాకును పెంచి — లోపాల్ని వెతికి మరీ చెండాడుకు తినేవాడు.


కాన్పు కష్టమై — ఆరోగ్యం చెడిపోయినప్పుడు — పసికందయిన కాశీని చూసి చాలా బెంగపడింది సరస్వతమ్మ. లేని ఓపిక తెచ్చుకుని పసివాడి ఆలనా — పాలనా చూసేది. ఆమె అట్లా అనారోగ్యంతో బాధపడుతున్నా — కాశీని దగ్గరకన్నా తీసేవాడు కాదు రాజారావు. తన దగ్గరకు అమాయకంగా పాక్కుంటూ వచ్చే కాశీని విదిలించుకునేవాడు. కాశీని చూసినప్పుడల్లా రాజారావుకి తన ఆస్తిలో వాటాదారుడిగానే కన్పించేవాడు. దానితో అతని మనసు అసహనంతో కుంచించుకుపోయేది.


తండ్రి పోవడం — తను సంపాదనపరుడవటం, ఆస్తి కూడా చేతికి రావడంతో రాజారావుకు ఫ్రెండ్స్ — పార్టీలు, పేకాటలు అన్నీ అలవడినాయి. ఆ సమయంలోనే లలితను చూడటం, ఇష్టపడి పెళ్లి చేసుకోవడం జరిగింది.

చాలా రోజుల వరకు లలిత రాజారావు అలవాట్లను తెలుసుకోలేకపోయింది. అప్పుడప్పుడు రాత్రిళ్లు ఆలస్యంగా రావడానికి కారణం ఆఫీసులో పని వొత్తిడి అనుకుంది. శలవు రోజుల్లో పూర్తిగా స్నేహితుల ఇళ్లల్లో గడిపి వొస్తే — 'అతను స్నేహం అంటే ప్రాణం ఇస్తాడు కాబోలు' అనుకుంది. కాని తనతో — ఒక సరదా అయిన మాట — తన చుట్టూ తిరగకపోయినా — ఒక నెల రోజులకయినా తన్ని తీసుకుని ఒక సినిమాకయినా వెళ్లని అతని మనస్తత్వంపట్ల అసంతృప్తి ఏర్పడింది.అప్పుడప్పుడు తాగి వచ్చి తన దగ్గరకొచ్చినప్పుడు — ఆ వాసన భరించలేక దూరంగా నెట్టేసేది. పట్టరాని కోపంతో రాజారావు చెయ్యి చేసుకున్నప్పుడు ప్రపంచం తల్లక్రిందులైనంతగా తల్లడిల్లింది. క్రమంగా అతను ఆమె మనసులో స్థానాన్ని దూరం చేసుకున్నాడు. రాజారావు పట్ల అసహ్యం అప్పుడే ఆమెలో అంకురమయింది.

లలితకు రాజారావు ఇంటికి రానంతవరకు 'రాలేదే !' అన్న దిగులు. వచ్చాక 'ఎందుకొచ్చాడా !' అన్పించేది. లలిత చేసిన వంటకు వంకలు పెట్టేవాడు. కాశీని అకారణంగా కసిరి కొట్టేవాడు. జోక్యం చేసుకున్న లలితపై చెయ్యి చేసుకునేవాడు. సరస్వతమ్మ ఇవన్నీ చూసి మరింత కృశించిపోయింది. కాశీ భవిష్యత్ గురించిన దిగులుతోనే కన్ను మూసింది.

సవతి తల్లి అయినా — తన్ను కొంత కాలం సాకిందన్న అనుబంధమన్నా — రాజారావు కళ్లల్లో







కార్యసాధకులకు
సంతృప్తి
అద్భుతమైన రుచి దానికదే సాటి
సిజర్స్ ఎప్పుడూ
సంతృప్తి నిస్తుంది.
ప్రశస్తమైన పొగాకు రుచిని సంపూర్ణమైన
సంతృప్తితో సిజర్స్ ఒక్కటే యివ్వగలదు. లక్షల
కొలది పొగ త్రాగేవారు సిజర్స్‌తోనే వుండేందుకు
ఎంచుకోవడంలో ఆశ్చర్యం లేదు
WD & HO WILLS
SCISSORS
Diamond Jubilee
చట్టబద్ధమైన హెచ్చరిక
సిగరెట్ తాగడం
ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING
CIGARETTE SMOKING
IS INJURIOUS TO HEALTH

నీరు తెప్పించలేకపోయింది — ఆమె పోయినప్పుడు. లలిత అచ్చెరువు చెందింది — అతని వైఖరికి.

పసివాడైన కాశీని ఓదార్చి — తన గుండెల్లో దాచుకుంది. తల్లిని మరపించి తానే తల్లయింది. కాశీని అట్లా లలిత దగ్గరకు తీయటం రాజారావుకి యిష్టం వుండేది కాదు. ఎన్నోసార్లు వాడ్ని దూరంగా వుంచమని, నెత్తి కెక్కించుకోవడం మంచిదికాదని హెచ్చరించాడు. పసివాడిపైన ఈ అకారణ ద్వేషం నచ్చని లలిత అతని మాటలు ఖాతరు చేయలేదు. ఆ కోపంతో ఎన్నో హింసలు పెట్టేవాడు రాజారావు.

రాజారావు మనస్తత్వమేమిటో లలితకు అంతు పట్టలేదు. 'తనని ఇష్టపడే చేసుకున్నాడు. మొదట్లో కాస్త అభిమానంగానే వుండేవాడు. ఇప్పుడతనికున్న పేకాట - తాగుడు లాంటివి చాలామంది మగాళ్లలో వున్న అలవాట్లే. అంత మాత్రాన వాళ్లంతా ఇంట్లో భార్యలపట్ల, ఇట్లాగే ప్రవర్తిస్తున్నారా? ఇట్లా చీటికి మాటికి ఛీదరించుకుని — ఎదుటి మనిషిని గాయపరచటం, అంతా తన ఇష్టప్రకారమే — తన చెప్పుచేతల్లో వుండాలనుకోవటం ఇవన్నీ ఏమిటి? మగవాడినన్న అహంకారమా? లేక ఏదైనా మానసిక జాడ్యమా?' ఈ విధమైన ఆలోచనలు లలితను కృంగదీసేవి. తనలోని భయాలు, ఎట్లాంటి సంసార జీవితం తను కోరుకుంటూందో — అతనితో చెప్పాలని ఎన్నోసార్లు ప్రయత్నించింది రాజారావుకి ఎదుటి మనిషిని అర్థం చేసుకునే అలవాటు లేకపోవడంవల్ల ఆమె ప్రయత్నాలేమీ సాగలేదు. లలిత కెంతో ఒంటరితనంగా — దిగులుగా వుండేది. తల్లి — తండ్రికి చెప్పుకుందామా అన్పించింది. కానీ దానివల్ల ఎట్లాంటి పరిణామాలు సంభవిస్తాయో అని భయం. తల్లి ఆవేశపరురాలు రాజారావు ముఖాన్నే అన్నీ కడిగేయగలదు. దానివల్ల తన సంసారానికి ముప్పు వాటిల్లినా ఆశ్చర్యం లేదు రాజారావు అంతటి మూర్ఖుడు కూడా. అయితే అట్లాంటి మూర్ఖుడితో కలిసి కాపురం చేయకపోతేనేం? అన్పించవచ్చు. ఇంకా లలితలో అట్లాంటి విప్లవ భావాలు కలుగకపోవడానికి—పసివాడైన కాశీనాథంపై కరుణ, మమతలు కారణం. తనలోని అశాంతిని మరిచిపోవడానికి కాశీతో కలిసి అల్లరి చేసేది — ఆటలు ఆడేది. పాటలు పాడేది. పాఠాలు అర్థం

గొలుసు

కానివి విప్పి చెప్పేది. కాశీని తీర్చిదిద్దటంలో మానసికోల్లాసాన్ని పొందేది.

కాశీ 'వదినా!' అని పిలుస్తుంటే 'అమ్మా!' అని అన్నట్లే అన్పించేది. దానికితోడు గర్భం రావడమే ఆలస్యంగా రావడం, అది నిలవకపోవడం, అట్లా నాలుగుసార్లు జరిగాక ఆమె తల్లి అయే యోగ్యతను కోల్పోవడం జరిగింది.

కాశీనాథానికి పదిహేను ఏళ్ళు వచ్చేసరికి — తల్లి — దండ్రి — గురువు అన్నీ తానే అయింది లలిత.

స్కూలుకి వెళ్లటం — చదువుకోవడం తప్పించి మిగతా టైము లలితకు ఇంటి పనులలో సాయం చేయడం, స్కూలు కబుర్లు చెప్పడంలో గడిపేవాడు కాశీ. అన్నగారి కోసం అర్ధరాత్రిదాకా ఎదురుచూసే లలితను చూస్తే కాశీకి దుఃఖం, జాలి కలిగేవి. ఆమె ఓర్పుకి — సహనానికి మనసంతా గౌరవంతో నిండిపోయేది. ఎప్పుడైనా విసిగి ఆమె కళ్లల్లో తడి మెరిసినప్పుడు రాజారావును తన్నాలన్నంత ఆవేశం కలిగేది. ఆమె కన్నీళ్లు తుడిచి 'నీకు నేనున్నాను వదినా!' అని చెప్పాలనిపించేది.

కాశీనాథం పదవ తరగతి మంచి మార్కులతో పాసయినప్పుడు లలిత ఆనందానికి అంతేలేదు. రాజారావు విని వూరుకున్నాడు — తనకు సంబంధించినది కానట్టు. అప్పటినుంచి ఇంట్లో కలతలు— సమస్యలు మరింత జటిలమయినయి.

బలంగా — పొడుగ్గా ఎదిగి తనవంక నిర్లక్ష్యంగా చూసే కాశీ అంటే ద్వేషం పేరుకుపోసాగింది రాజారావులో. కాశీ కాలేజీలో చేరుతానన్నప్పుడు ససేమిరా వీలులేదన్నాడు. లలిత రాజారావుకి నచ్చచెప్పాలని ఎంతగానో ప్రయత్నించింది.

"కాశీ తెలివైనవాడు. చదివిద్దామండీ!"

"చదివింది చాలు. ఎక్కడో అక్కడ ఉద్యోగం చూసుకోమను. నా దగ్గర డబ్బు లేదు!"

"మనకూ పిల్లలు లేరు. వాడిని చదివించటం అంత కష్టమా?"

"ఏం? నీ దగ్గరేమన్నా ముల్లె వుందా? చెప్పు."

"నా దగ్గర వున్నదేమిటో మీకు తెలుసు. ఎందుకీ వాదనగానీ కాశీ చదువుకు భంగం కలుగటానికి వీల్లేదు. అవసరమైతే ఈ ఇల్లు అమ్మయినా..."

"నోర్మూసుకోవే! ఇల్లు అమ్ముతావా? ఎక్కడుంటావు తర్వాత?"

"ఇప్పుడు కాకపోయినా — ఎప్పటికయినా మనం చెట్టుక్రిందకు మారాల్సినదేగా. ఫర్వాలేదు." అన్నది నిర్భయంగా.

"అంటే నీ ఉద్దేశ్యం ఏమిటి? నేనీ కొంపను కూడా మిగల్చకుండా తగలేస్తాననా?" అన్నాడు మండిపడుతూ.

"నా నోటితో చెప్పడమెందుకు? మీకు తెలియకపోతేగా?" అన్నది శుష్కహాసం చేస్తూ.

అంతే! ఆమె చెంప అదిరిపోయింది. కొంచెం సేపు ఏమీ కళ్లకు కన్పించలేదు. శబ్దాలు విన్పించలేదు. తానే పరిస్థితిలో వుందోకూడా లలితకు అర్థం కాలేదు. తిరిగి చుట్టూ వున్న ప్రపంచం కాస్త కాస్త కన్పించేసరికి రాజారావు లేడు గది గుమ్మంలో నిలబడి దిగాలుగా చూస్తున్న కాశీనాథం కన్పించాడు.

"అన్నయ్య ఏరి?" అన్నదతన్ని ఉద్దేశించి.


"వెళ్లిపోయాడు."


"నిన్ను కాలేజీలో చేర్పించమన్నారు కాశీ!" అన్నది తడబాటుని కప్పిపెట్టుకుంటూ.

"అంతా విన్నాను. అతని కిష్టంలేకపోయినా సరే నేను చదివితీర్తాను." అన్నాడు పట్టుదలగా. అన్నట్లుగానే కాలేజీలో చేరాడు. అప్పటికి లలిత తన గాజుల జత అమ్మి ఆ డబ్బు ఉపయోగించింది.

తన ఇష్టానికి వ్యతిరేకంగా కాశీ కాలేజీలో చేరగానే — ఇంటి ఖర్చులకు డబ్బు ఇవ్వడం మానేశాడు రాజారావు. లలిత కది కష్టంగానే వుంది. పట్టుదలా పెరిగింది. వీధి గది అద్దెకిచ్చింది. మరీ కటకటగా వున్నప్పుడు తండ్రికి రాసి సహాయం తీసుకోసాగింది.

తను చదువు వొద్దన్నప్పుడు — మానివేయక పోగా — వెక్కిరించినట్టు తనముందే — తనతో ప్రమేయం లేకుండా కాశీనాథం చదువుకోవటం, ఇంట్లో యధావిధిగా అన్ని అవసరాలు తీరడం రాజారావుకు తల కొట్టేసినట్లు అన్పించింది. లలితను మాటలతో చిత్రహింస మొదలుపెట్టాడు





ఆమె వంటిపై వున్న మిగతా నగలన్నీ వొలిచి ఇమ్మని వొత్తిడి చేయసాగాడు. ఇంక ఆ నగలు తనకు దక్కవని లలితకు అర్థమైంది. తన పుట్టింటివారు పెట్టిన రెండు పేటల చంద్రహారం తీసి రాజారావుకు తెలియకుండా భద్రపరచింది. మిగతావి తీసి అతని దోసిట్లో పోసింది. అయినా రాజారావుకు ఇంకా ఆమె దగ్గర డబ్బు వుందని అనుమానం. 'లేకపోతే ఇల్లు ఎట్లా గడుపుతోంది?' అనుకున్నాడు. అందుకే - "డబ్బు కావాలి ఓ వంద వుంటే ఇవ్వు!" అన్నాడు.

"నా దగ్గరెక్కడిది? సంపాదించేది మీరు!"

"వాడినెట్లా చదివిస్తున్నావు? వాడా - నేనా మొగుడు?"

"నోటికెంతొస్తే అంతా అనొద్దు. దానికీ హద్దుంది." అన్నది అసహ్యంగా చూస్తూ.

"నోర్మూయ్! నాకు నీతులు చెప్పకు. పెద్ద పతివ్రతవి!"

ఇంక అతనితో మాట్లాడటం వెకిలితన మనిపించింది. 'నిజమే! ఇంత నీచుడితో ఇంకా ఈ ఇంట్లో వుండటంకంటే హీనం ఏముంది? ఎంత వ్యసనపరుడైనా - క్రూరుడైనా ఇంకా తన 'భర్త' అన్న భావం వీడక మరో పురుషుడి వైపు కన్నెత్తి చూడని తన మనస్తత్వంపై చీదర కల్గింది మొదటిసారిగా. ఇదే బ్రతుకని రాజీపడిపోయిన తన జీవితంపై అసహ్యం పుట్టింది లలితకు.

"ఏం మాట్లాడవు?"

"నన్ను విసిగించక-మనిషిలా ప్రవర్తించండి!"

"అంటే? నేనిప్పుడు పశువునా?"

"అది నిర్ణయించుకోవల్సింది మీరు" అన్నది నిర్లక్ష్యంగా.


రాజారావు నిర్ఘాంతపోయాడు. అతడెప్పుడూ లలిత నుంచి ఇట్లాంటి తిరస్కారం ఊహించలేదు. అతనిలోని మృగం మండిపడింది తటాలున ఆమె జుట్టు పట్టుకుని గుంజుతూ కసిగా బాదసాగాడు. లలిత తన్ని కానట్లే నిర్లిప్తంగా శరీరాన్ని వప్పగించింది.


రాజారావు ఇట్లా అనేక తడవలు ఆమెను హింసించడం, లలిత నిశ్శబ్దంగా ఏడ్వడం కాశీ కళ్ల ముందే జరిగినా - లోలోపల పళ్ళు కొరుక్కోవడం తప్పించి రాజారావుతో ముఖాముఖీ తలపడలేదు. కానీ ఈ తడవ కాశీ తన్ను తాను నిగ్రహించుకోలేక పోయాడు లలితను రాజారావు చేతుల్లోంచి విడదీసి రాజారావును వెనక్కి బలంగా తోశాడు. తూలి గోడమీదకు పడ్డ రాజారావుకు కాసేపటిదాకా ఏమీ కన్పించక దిమ్మెరపోయాడు.

తన కళ్లముందు పుట్టి పెరిగిన కాశీ తనపై చెయ్యి చేసుకోడమా? అతని కళ్ళు నిప్పులు కక్కినయ్. విసురుగా లేవబోయాడు కానీ ఆ పడటంలో కాలు మెలికపడి బెణకటంతో లేవలేక పోయాడు.

లలిత చాలా ఆశ్చర్యంగా కాశీని ఎవరో కొత్త వ్యక్తిని చూసినట్లు చూడసాగింది

"జాగ్రత్త! ఇంకోసారి వదినపై చెయ్యి ఎత్తావంటే..." రాజారావును హెచ్చరిస్తూ లలిత వైపు చూసిన కాశీ ఆగిపోయాడు లలిత చూపుల్లో





ఏ భావం కన్పించిందో – నిశ్శబ్దంగా వెనుదిరిగి ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు.

'నా పెళ్ళాంరా... నా ఇష్టం... నువ్వెవడివిరా అడగటానికి ? నా పెళ్ళాన్ని నాకు కాకుండా చేసి నా పై తిరగబడ్తావా ? నీ రక్తం కళ్ళ చూస్తాన్రా. ఒరేయ్ ! నీకు సిగ్గు – లజ్జ వుంటే ముందు నా ఇంట్లోనుంచి బయటికి ఫో. రోషం వున్నవాడి వైతే నీ అంతట నువ్వు బ్రతుకు. నువ్వింకో క్షణం ఈ ఇంట్లో వుంటే నిన్ను – దీన్ని చంపి పాతరేస్తా...' రాజారావు కేకలు కాశీకి వినబడుతూనే వున్నాయి. అప్పటికే ఇరుగు – పొరుగువారు గుమ్మాల్లోంచి తొంగి చూస్తున్నారు వినోదంగా.

"అంతా నీ మూలకంగానే... నీ వల్లనేరా నా సంసారం నడివీధి కొచ్చింది. ఈ కొంపలో శనిలా దాపురించావు. ఆ ముసల్దానితోపాటే నువ్వూ పోయి వుంటే పీడ వదిలిపోయేది !" రాజారావు అరుపులు.

కాశీ ఆవేశం దిగజారి ఖిన్నుడైనాడు. నిశ్శబ్దంగా ఓ మూల కూర్చొని తన భవిష్యత్తేమిటో ఆలోచించుకోసాగాడు.

రాత్రి చాలా సమయం గడిచింది. ఎక్కడి వాళ్ళక్కడ అట్లాగే వుండిపోయార. ఎవరికీ భోజనాలు లేవు.

కాశీ కంటిమీద కునుకు లేదు. కళ్ళముందంతా భయంకరమైన చీకటి ! ఆ అంధకారంలో దిక్కు తోచని పరిస్థితి !

'తన మూలకంగా నేనా ? నిజంగా అదేనా ఈనాటి వదిన పరిస్థితికి కారణం ? తను లేకుంటే వదిన్ని బాగా చూస్తాడా ? ఇద్దరూ సంతోషంగా వుంటారా ? తను ఎక్కడికైనా వెళ్ళిపోతే... దూరంగా... చాలా దూరంగా...' కాశీకి మార్గం గోచరించినట్లయింది.

తెల్లారిన తర్వాత కాశీ లేదు !
లలిత దాచిన గొలుసూ లేదు !!

* * *

వెన్నెల తెల్లగా చల్లదనాన్ని వర్షిస్తూనేవుంది.

గూడు కట్టుకునివున్న నిశ్శబ్దంలోంచి ఇద్దరూ బైటపడలేనట్లుండిపోయారు.

"ఎంతపని చేశావు కాశీ ! ఇది నువ్వు చేసిన పని అంటే నమ్మలేకపోతున్నాను" అన్నది లలిత

గొలుసు

చివరికెట్లాగో గొంతు పెగల్చుకుని.

కాశీనాధం తనలో తాను కుంచించుకుపోతూ– "ఇది తప్పు అని నాకు తెలుసు వదినా ! కాని ఆ పరిస్థితిలో నాకు అంతకంటే మార్గం ఏముంది ? ఆవేశంలో అన్నయ్యమీద చెయ్యి చేసుకున్నాను. నువ్వు నిందాగర్భంగా చూశావు. ఆ రాత్రి నేను అనుభవించిన నరకం నీ కెట్లా చెప్పను ! అన్నయ్యకు క్షమాపణ చెప్పటం నా కిష్టంలేదు. ఇంట్లోంచి నేను దూరమైతే – మీరిద్దరైనా సుఖంగా అన్యోన్యంగా వుంటారేమో, నా వల్లనేకదా మీ ఇద్దరిమధ్య కలతలు ! అనుకున్నాను. నీకు ముఖం చూపించాలన్పించలేదు. నా భవిష్యత్ కేదో ఒక ఆధారం కావాలి. అది దొరికేదాకా బతకాలి. దానికి డబ్బు అవసరం ! నీ దగ్గరవుండదని నాకు తెలుసు. అందుకే ... ఈ నీచానికి పాల్పడ్డాను. నీ వస్తువు నాకు ఉపయోగపడకూడదా ! అనుకున్నాను. మళ్ళీ నీ వస్తువు నీకు పువ్వుల్లో పెటి ఇవ్వాలనే నిశ్చయంతోనే ఆ పని చేశాను. నువ్వు ఇంత బాధ

ధరను చెప్పే యంత్రం !

జపానులోని యాటో సేల్స్ కంపెనీ వారు క్రొత్తరకం తూకపు యంత్రాన్ని తయారుచేశారు. ఈ క్రొత్త యంత్రం వివిధ వస్తువుల తూకాలను, వాటి ధరలను నిర్ణయించి ఒక లేబిల్ పై ముద్రించడమేగాక, కస్టమర్లకు కూడా చెబుతుంది. దీనికోసం ఒక మిశ్రిత ఎలక్ట్రానిక్ స్వరాన్ని యీ కంప్యూటరుకు అమర్చారు. ధరలను నిర్ణయించి లేబిల్ పై ముద్రించే యంత్రాలు జపానులోను, యితర పారిశ్రామిక దేశాలలోనూ అతి సామాన్యమే. అయితే నోటితో చెప్పినట్లు కస్టమర్లకు వాటి ధరలను చెప్పే యీ యంత్రం మాత్రం అపూర్వం. అంతే గాక యీ యంత్రం అటు షాపువారికి, కస్టమర్లకు నమ్మదగినవిగా వుంటున్నాయి.

పడతావనుకోలేదు" నెమ్మదిగా–స్పష్టంగా అంటూ చివరి వాక్యం దెబ్బతిన్నవాడిలా అన్నాడు.

లలిత చివ్వున చూసింది. "నేనెందుకు బాధ పడుతున్నానో తెలిస్తే – నువ్విలా అనవు. అప్పుడు నీ మార్గం నువ్వు చూసుకున్నావు ! బాగుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసా ? ఒక విధంగా నేనిక్కడిట్లా వుండటానికి కారణం నువ్వే...నువ్వే! తెలుసా ?"

"నేనా ?"

"అవును ... నువ్వే ! నువ్వు తీసుకెళ్ళిన ఈ గొలుసువల్ల చాలా రాద్ధాంతం జరిగింది. ఆ రాత్రి గడిచాక నువ్వు లేవు. మీ అన్నయ్యలేరు. ఒంటరిగా నేను !! నువ్వేమయినావో అన్న దిగులు. తెలిసిన వాళ్ళందర్నీ అడిగాను. ఎవరూ చెప్పలేకపోయారు. ఎప్పుడూ నన్నొదిలి అంతికాలం వుండలేదు. ఆయనన్న మాటలకు ఏ అఘాయిత్యమన్నాచేయలేదు గదా ... అన్న అనుమానం. దానికితోడు గొలుసు లేదు. అది ఆయన పనే అనుకున్నాను. ఎన్నోసార్లు ఆ గొలుసు ఇవ్వమని అడిగినా ఇవ్వలేదు నేను. అది కూడా అమ్ముకుని తగలేస్తారని ! ఆ తర్వాత నాల్గు రోజులకు ఇంటికి వచ్చారు మీ అన్నయ్య. గొలుసు సంగతి అడిగాను.

"ఏం గొలుసు ?" అన్నారు ఏం తెలియనట్లు.

"నాకు మా వాళ్ళిచ్చింది. అది అమ్ముకోడానికి సిగ్గులేదూ ?" అన్నాను కోపంగా. ఆ గొలుసు నేనే ఎక్కడో అమ్మేసి నీకా డబ్బిచ్చి ఇంట్లోంచి పంపి వేశానని నానా మాటలూ అన్నారు. నాలో భరించ లేనంత వంటరితనం. విరక్తి ! 'ఛీ ఈ మనిషి ఇక ఇంతే !' అనుకున్నాను. ఇన్నాళ్ళూ ఎన్నోవిధాల మార్చాలని ఆయనపట్ల నాకున్న అయిష్టతను, అసహ్యాన్ని దిగమింగుకుని ప్రయత్నించి విసిగిపోయాను. ఆయన భార్యననే సంగతి విస్మరించలేక – తనలోని బలహీనతల్ని ఒప్పుకోలేక – ఒప్పుకోకుండా చేసే దేమీలేక రాజీపడి బ్రతికాను. ఇంక పోరాడలేనని పించింది. నాకు మనశ్శాంతి కావాలి. అందుకే వచ్చేసాను శాశ్వతంగా" కొంచెంసేపాగి మళ్ళీ అన్నది లలిత :

"నేనిప్పుడు మొగుడ్ని విడిచినదాన్ని – లోకం దృష్టిలో. అమ్మా–నాన్నలకు గుదిబండను. నా గురించి చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళుకావేమో అనివాళ్ళభయం.


వారెవ్వా! వహ్వా!
ఇదేమరి
గోల్డ్‌స్పాటింగ్ రోజు!



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

యోగుల ఉన్నతాశయాలు

తమ సాధన మూలంగా ఆత్మజ్ఞానాన్ని సంపాదించి తరించే యోగులకు లౌకికాలతో సంబంధం ఉండదు. అయినా లోకోపకార పరాయణులైన ఆ మహనీయులు ప్రజలకు ప్రబోధాలివ్వడమే కాకుండా ప్రజాహిత కార్యాచరణలో దీక్ష వహిస్తారు. తాము తరించడంతో తృప్తిపడి ఊరుకోరు. అలా ఊరుకుంటే అది స్వార్థం క్రిందికి లెక్క వస్తుందనే వారి అభిప్రాయం.

ఈ పద్ధతి మనకు ప్రాచీనకాలం నుంచీ వస్తూనే ఉన్నది. లౌకిక విషయాలతో సంబంధం లేని మహామునులు అడవులలో తపస్సు చేసుకుంటున్నా, దేశానికి ఏదైనా ఉపద్రవం కలిగినప్పుడు దానిని నివారించడం కోసం తగిన ప్రయత్నాలు చేసేవారు. తమ వద్దకు సలహాల కోసం వచ్చిన రాజులకు తగిన సలహాలిచ్చేవారు. అంతేకాని – "ఏది ఎలాపోతే మనకేమి ?" అనే విర్లిప్తభావంతో ఉండేవారు కారు.

ఈ కాలంలోకూడా వివిధ మత ప్రచారకులు కేవలం మత ప్రబోధంతోనే తృప్తిపడకుండా ప్రజోపయోగ కార్యాలను నిర్వహిస్తూ ఉండడం అందరికీ తెలుసు. స్వామి వివేకానందులు విదేశాలలో ఆధ్యాత్మిక ప్రబోధం చేసేటప్పుడు "భారతీయులకు మీరు సహాయం చేయదలిస్తే మత ప్రబోధం వల్ల ప్రయోజనంలేదు. ఉత్తమ మత సిద్ధాంతాలు మాకు సమృద్ధిగా ఉన్నవి అందులో దారిద్ర్యంలేదు. ఉన్న దారిద్ర్యం జీవనంలోనే. ఆర్థికంగా చేసే సహాయమే నిజమైన సహాయం" అని పాశ్చాత్యులకు తెలియజేశారు. ఆయన ప్రయత్నం వల్లనే భారతదేశంలో మాత్రమేకాక ప్రపంచంలోని పెక్కు దేశాలలో శ్రీ రామకృష్ణ మఠాలు వెలసి ఎనలేని ప్రజాసేవ చేస్తున్నవి. ఎన్నో వైద్యశాలలూ, విద్యాలయాలు స్థాపించబడినవి. క్రైస్తవ మత ప్రచారకులు చేసిన ప్రజాసేవ ప్రశంసించదగినది. మనదేశంలో విద్యా ప్రచారానికి పూనుకొన్నది ఆ మత ప్రచారకులే! వైద్యశాలలనుకూడా వారు ఎన్నో నెలకొల్పారు.

చెప్పవచ్చినదేమిటంటే – మనదేశంలోని సన్న్యాసులు నాటికీ, నేటికీ కూడా నిస్స్వార్థమైన ప్రజాసేవకు కంకణం కట్టుకున్న వారేకాని, తమ దారి తాము చూచుకొనే స్వార్థపరులు కారని. సన్న్యాసులే ఇలా ఉన్నప్పుడు ఉదారులైన గృహస్థులు కొంతవరకైనా ప్రజాసేవకు పాటుపడడం వారి ధర్మం. ★

గొలుసు

మీ అన్నయ్య ఆ ఇల్లు అమ్మేశారని – వేరే ఇంకొక ఆమెతో వుంటున్నారని తెలిసింది !" ఆగింది లలిత ఏదో సందేహించినట్లు.

"అవును. నిన్న ఏలూరు వచ్చినప్పుడే నాకా విషయం తెలిసింది. చివరికి నిన్నిట్లా చూస్తాననుకోలేదు వదినా ! నీ గొలుసు సంగతి తెలియబరచి నా సంగతులు రాద్దామని ఎప్పటికప్పుడు అనుకునేవాడిని. కాని... నా కాళ్ళమీద నేను నిలబడిన తర్వాత – ప్రయోజకుడిగా నీ కళ్ళకు కనపడి – నిన్ను ఆశ్చర్యంలో – ఆనందంలో ముంచాలనుకున్నాను. ఎన్ని కలలు కన్నాను ! నీ గొలుసు తాకట్టు పెట్టి ఆ డబ్బుతో గడుపుతూ వుద్యోగం కోసం ప్రయత్నాలు జరిపాను. నేను మంచి మార్కులతో ప్యాసు కావడంవల్ల ఎక్కువ శ్రమ పడకుండానే చిన్న వుద్యోగం దొరికింది. నా పట్టుదల విడిచిపెట్టకుండా – నువ్వు కోరుకున్నట్లు – రాత్రి పూట కాలేజీలో చదివి డిగ్రీ పూర్తిచేశాను. దానివల్ల నాకు ప్రమోషను కూడా వచ్చింది. ఇదంతా నీ ఆశీర్వాదంవల్లనే... నువ్వు చల్లని మనసుతో నన్ను చేరదీయకపోయివుంటే నేనేమైపోయి వుండేవాడిని వదినా ? నేను మీకు దూరమైపోతే మీ ఇద్దరిమధ్య నా గురించిన ఘర్షణలు వుండవు. ఆ విధంగానైనా నువ్వు సుఖపడతావనుకున్నాను. సరే ! జరిగిందేదో జరిగింది. నావల్ల పొరపాటే కావొచ్చు. చిన్నప్పుడు నా తప్పుల్ని క్షమించలేదూ ? ఈ గొలుసు విషయం కూడా అట్లాగే అనుకో ! ఇంక ఆ విషయాల్ని మరిచిపోయి నన్ను క్షమించి – నాతో వచ్చేయి వదినా ! ఇంక నువ్విక్కడ వుండటమెందుకు ? నేను తీసుకెళ్తాను."

"నీతోనా ?" అన్నది ఆశ్చర్యంగా.

"అవును ! ఇన్నాళ్ళూ కష్టాలూ – కన్నీళ్ళేగా నీకు ! అవన్నీ మరిచిపోయి నిశ్చింతగా వుందువుగాని ! నా ఋణం ఇట్లా అన్నా తీర్చుకోనీయి ! నువ్వు నా గురించి చేసిన త్యాగంలో కనీసం నూరోవంతయినా నన్ను ఋణం తీర్చుకోనివ్వు !" ఆర్ద్రంగా అన్నాడు.

లలిత ముఖం ఎర్రబడిపోయింది. భరించలేనంత ఆవేదన, కోపం కలిగినయ్.

"మీ ఇద్దరన్నదమ్ములూ చాలా సమర్థులు సుమీ ! మీ అన్నయ్య వ్యసనపరుడయితే – నువ్వు స్వార్థపరుడివి ! మీ ఇద్దరిమధ్య నలిగి నాశనమయింది నేను ! ఇంకా నన్ను ఏం చేయదల్చుకున్నావు ?" ఆమెకు ఆవేశంతో మాటలు రావడం లేదు.

కాశీనాథం లలిత ధోరణికి అదిరిపడ్డాడు.

"వదినా ! నువ్వేనా - ఇట్లా మాట్లాడేది?"

"ఆఁ ! నేనేనయ్యా ! ఏం ? ఆశ్చర్యంగా వుందా ? నిజాలు అట్లాగే వుంటాయి మరి ! మీ దృష్టిలో నేనొక మరబొమ్మను కదూ ? ఆయన పొమ్మంటే వచ్చాను. నువ్వు రమ్మంటే వస్తానవేగా నీ వుద్దేశ్యం ? ఏం ? నాకు వ్యక్తిత్వం, అభిమానం లేవనుకున్నావా ? నేనెవరిమీదైనా ఎందుకు ఆధారపడి వుండాలి ? నన్ను నేను పోషించుకోలేననుకుంటున్నావా? అక్కడినుంచి వచ్చాక ఇన్నేళ్ళూ ఎట్లా వుంటున్నాననుకుంటున్నావు ? నా కన్నవాళ్ళ పోషిస్తున్నారనుకుంటున్నావా ? ఇదిగో... విను కాశీ ! నేనూ ఆ కాలంలోనైనా కాస్త చదువుకున్నాను. నాకెవరి దయాదాక్షిణ్యాలు అవసరంలేదయ్యా !" తీవ్రంగా అంటూ చటుక్కున లేచి నిలబడింది.

"నా వుద్దేశ్యం అదికాదు వదినా ! నా మాట విను... నువ్వు నాతో వస్తే..." ప్రాధేయపూర్వకంగా ఏదో అనబోయాడు కాశీ.

"రాను కాశీ ! ఇంక నువ్వు నాకేం చెప్పనవసరం లేదు. తెల్లవారగానే నీ త్రోవను నువ్వెళ్లిపో ! ఏదీ ఆ గొలుసిట్లా ఇవ్వు !" అని తీసుకుని మెడలో వేసుకుంది. "ఇప్పుడు నీకు తృప్తిగా వుందా ? నా గొలుసు నాకిచ్చి నీ ఋణం తీర్చుకున్నావు. ఇంక నువ్వు ఋణగ్రస్తుడివి కావు కాశీ ! నువ్విక నిశ్చింతగా వెళ్ళొచ్చు !" రోషపడుతున్న మనసుని అదుపులోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ – నెమ్మదిగా – స్పష్టంగా అనేసి గిరుక్కున వెనుతిరిగి మెట్లవైపు వడివడిగా నడిచింది. 'ఋణం తీర్చుకుంటాడుట ! ఋణం !!' గొణుక్కుంది – పొంగివస్తున్న దుఃఖాన్ని అదిమిపెడ్తూ. తన మెడలోని గొలుసు ఆ క్షణంలో వెయ్యి టన్నుల బరువుగా తోచింది లలితకు ! ●





సంపూర్ణ పోషకాహారంలో వుండవలసినవన్నీ కలిసివున్న రుచికరమైన పదార్థం

సిరిలాక్®


ఇన్‌స్టెంట్ వీట్ మిల్క్ సీరియల్

ఇవ్వగలిగినంత కాలం మీ పాపకి చనుపాలు యివ్వండి—మీరు యివ్వగలిగిన మంచి ఆహారం అదే. 4 నెలల ప్రాయం వచ్చేసరికి పాపకి ఎక్కువగా పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకోడానికి పాప సిద్ధంగా వుంటుంది. సిరిలాక్ యివ్వడం వలన, పాలు యివ్వడం మానకుండా పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి.


మీ పాపకి సరిఅయిన పాళ్లలో పోషక పదార్థాలు అందించడానికి సిరిలాక్‌లో గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు మరియు చక్కెర ఉన్నాయి. పిండి పదార్థాలు మరియు క్రొవ్వు పదార్థాలు శక్తి నివ్వడానికి, మాంసకృత్తులు పెరుగుదలకి, విటమిన్లు మరియు ఖనిజాల లోపాల నుండి రక్షణ కలిగించడానికి దీనిలో ఉన్నాయి. సిరిలాక్—మీ పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.

సిరిలాక్-పాలు వుండనే వున్నాయి


దీనిని తయారు చేయడం చాలా సులభం.
—దీనితో ముందుగా మరగబెట్టిన గోరువెచ్చని నీరు చేర్చండి.



ముందుగా మరగబెట్టిన నీటితో సెరిలాక్ చేర్చండి




బాగా కలపండి



వెంటనే యిచ్చేందుకు తయారు

SAA/FSL/C/2258 TEL NESTLÉ


మధుర స్మృతులు కలిగించే ఆనందం...
రోజంతా నిలిచివుండే తాజాతనం
Pond's
మీరు ఎప్పుడూ

బోనులో పడ్డ ఎలుక

ఆర్.కె. కటారి



ఆశల తేజస్సుతో ఉదయించాడు సూర్యుడు.

అతడిని చుట్టుముట్టడానికి మబ్బులు ఓ మూలన సమాలోచనలు జరుపుతున్నాయి!

శ్రీనివాసరావునీ, అతడి కుటుంబ సభ్యుల్నీ ఆ ఉదయం, ఆశతట్టి నిద్రలేపి 'ఆనందం' బెడ్‌కాఫీ యిచ్చింది అదిసేవించిన వాళ్ళముఖాలు సూర్యుడిలా వెలిగిపోతున్నాయి! అది ప్రసరించిన మరుక్షణానికి వాళ్ళ ఆలోచనలు సూర్య కిరణాల్లా పరుగెడుతున్నాయి!

రాజేష్ : 'ఈ రోజెంత మంచి రోజు! గురుడు స్కాచ్ కొట్టుకొచ్చాట్ట. ఆ మజాకి తోడు నూ బూటే 'లెజ్'! ఓహ – స్కాచే కాంబినేషన్ ఖర్చుకాస్త ఎక్కువే అయినా నాన్న నా ఫిక్షన్ రాజీగా వప్పేశాడు. డబ్బు యివాళే యిచ్చేస్తా నన్నాడు. అదృష్టం అంటే యిదీ! ఇలా కలిసి రావాలి. ఈ రోజు ఆనందలోకాల అవధులు తాకి రావాలి!'

శైలజ : 'డైమండ్ నోస్‌రింగు చేయించుకోడానికి నాన్న ఈ రోజే డబ్బిస్తా నన్నాడు. ఇప్పటికే ఆలస్యమైందేమో! ఇవాళే ఆర్డరివ్వాలి, లేకపోతే నా ఫ్రెండ్స్ అడ్వాన్సయిపోతారు. అలా కానివ్వకూడదు, 'ఫ్యాషన్ క్వీన్' బిరుదు పోగొట్టుకోకూడదు. కాలేజీలో చదివినంత కాలం ఆ టైటిల్ నిలుపుకోవాలి!'

మోహన్ : 'టెన్త్ క్లాస్‌కి రాగానే సైకిల్ కొనిస్తానన్నాడు నాన్న, ఇంతవరకు కొనివ్వలేదు. ఇవాళ సగం డబ్బులిస్తానన్నాడు. నా దగ్గరే వుంచుకోమన్నాడు మిగతాది వచ్చే నెల జీతం రాగానే ఇస్తా నన్నాడు ఇంకొక్క పది రోజుల్లో హాయిగా సైకిల్‌మీద ఎక్కాడికైనా రైడ్‌కెళ్ళి పోవచ్చు!'

సునీత : 'అమ్మ నాకు లాకెట్ చేయిస్తా నంది ఇంకా డబ్బులు కొరవైనాయంట. అవి నాన్న యీరోజు యిస్తానన్నాడు. ఇక అమ్మ లాకెట్ చేయిస్తుంది, ఎంచక్కా స్కూలుకి పెట్టుకుపోవచ్చు గొప్ప!- తనకే లాకెట్ వుందని సురేఖకి పెద్ద పోజు! నా లాకెట్ చూసి కుళ్ళుకుంటుంది. అంతే కావాలి!'

కమల : 'కమ్మలు మరీ పాతవై పోయాయి. బజార్లోకి కొత్తకొత్త ఫ్యాషన్లవి వస్తున్నాయి. వీటిని కరిగించి యింకాస్త బంగారం పట్టినా వెడల్పాటివి– కామేశ్వరి చేయించుకున్న వాటి కన్నా మంచివి– చేయించుకోవాలి! ఆవిడకన్నా నే నెందులో తీసిపోయాను? ఆయన యివాళే డబ్బిస్తా నన్నాడు. సాయంత్రం. కోటాచారిని పిలిపించి ఒకేసారి నా కొత్త కమ్మలకి, శైలజ ముక్కుపుడక్కి, సునీత లాకెట్టుకి ఆర్డరివ్వాలి.'

శ్రీనివాసరావు : 'ఈ పార్టీ ఎవడోగాని డబ్బంటే లెక్కచేసే ఘటంలా లేడు! కూరగాయల బేరం చేయకుండా, పని వెంటనే చేస్తే అడిగినంతా యిస్తా నని సూటిగా చెప్పేశాడు. ఇవ్వక చస్తాడా? పని యింత త్వరగా జరిగితే వాడికి బోలెడంత లాభం! పని రాత్రే పూర్తయింది కదా. ఇచ్చిన మాట ప్రకారం అతనొచ్చేలోగ కాగితాలు టైపు చేయించి రెడీగా వుంచాలి. వసగాళ్ళు ఎంత మందొస్తే ఏం లాభం? ఇలాంటి కేసులు పది తగిలితే పంట పండినట్టే!'

* * *

వస్తున్న మొత్తం తలుచుకుని శ్రీనివాసరావు మనసు సంతోషంతో తెప్పలా తేలిపోతున్నా, వచ్చిన డబ్బంతా యీ రోజు ఇంట్లోవాళ్ళ కోర్కెలు తీర్చటానికే సరిపోతుందేమోనన్న చింతతో అతని హృదయం

బోనులో పడ్డ ఎలుక

బరువెక్కిన బండిలా భారంగా మూలిగింది. ఆ చింతలోంచి ఇంట్లో వాళ్ళమీద చికాకు, కోపం కూడ ముంచుకొచ్చాయి!

'వీళ్ళ కోర్కెలతో నా ప్రాణం తీస్తున్నారు! నా కోర్కె మాత్రం వెనకపడి పోతూంది ఇదీ యింకొక్క కేసుదీ కలిపితే నేననుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్స్ పూర్తవుతాయి! అవి పూర్తయితే యిక నిశ్చింతగా వుండొచ్చు! ఆ తర్వాత దేవుడు మేలుచేస్తే హౌస్ కన్‌స్ట్రక్షన్‌కి ప్లాన్ వెయ్యాలి! కానీ వీళ్ళ దర్జాలు చూస్తుంటే నలుగురు నోళ్ళల్లో నానేటట్టున్నాను! చిన్న పిల్ల అంటే పోనీ చాలా కాలం నుంచి అడుగుతున్నారు వాళ్ళ కోర్కెలు తీర్చడం సమంజసమే కాని మిగతా వాళ్ళదే మిడిమేళంగా వుంది శైలజకి ఫాషన్ల మోజు ఎక్కడెక్కడి ఫాషన్లూ తనకే కావాలి వాడేమో ఎప్పుడూ ఫ్రెండ్సు, పిక్నిక్ లంటాడు ఇంటిపట్టున ఉండడు. వీళ్ళు చదువులెలా వెలగబెడుతున్నారో! ప్రయోజకులౌతారో నా పరువుతీస్తారో! వీళ్ళ చదువుల గురించి పట్టించుకోడానికి నాకేమో తీరికుండదు నా ధ్యాసతోనే నాకు సరిపోతోంది అవును మరి! దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోమన్నారు. ఇదంతా వాళ్ళ కోసమే గదా?... అసలింట్లో ఆడదానికి కుండాలి యిలాంటివాటిమీద శ్రద్ధ మగవాడికి బయట సవాలక్ష పనులు తను నిక్రమంగా అఘోరిస్తే కదా, పిల్లల్ని అదుపులో పెట్టటానికి! సగం దీని అలుసే పిల్లలకి. సంపాదిస్తున్నాడని అందరూ అనుకోకుండా గుట్టుగా కాపురం నడుపుకోవాలన్న జ్ఞానమే లేదు. చెప్పినా అర్థం కాదు. హోదాకి తగట్టు వుండొద్దా అంటుంది దానిహొంద! అడ్డమైన గడ్డీ కరవటం హోదాలో భాగమే ననుకుంటోంది గాబోలు! దానికి రకానికొక నగ వుంది! డజనుకి పైగా పట్టుచీర లున్నాయి! ఇంకా పట్టు చీరలమీద, నగలమీద భ్రాంతి పోలే! ఎప్పుడూ పాతనగలు చెడగొట్టించటం, కొత్తవి చేయించటం! సంపాదనలేకపోతే ఏం చేసేదో?...'

"నాన్నా! మేం స్కూలుకు వెళ్తున్నాం" అంటూ మోహన్, సునీత గదిలోకిరావటంతో శ్రీనివాసరావు ఆలోచనలు ఆగిపోయాయి.

స్కూలుకి వెళ్తున్నామని చెప్పటాని



బోనులో పడ్డ ఎలుక!

కొచ్చినా, వాళ్ళ రాకలోని ఆంతర్యం గ్రహించి నవ్వుకొని "నాకు గుర్తుంది లెండర్రా! సాయంత్రం ఆఫీసునుంచి రాగానే మీకు డబ్బు లిస్తాను. వెళ్ళి రండి" అంటూ వాళ్ళతోపాటు హాలులోకొచ్చాడు

అక్కడ రాజేష్, శైలజకూడ పుస్తకాలు పట్టుకొని నిల్చొని వున్నారు వాళ్ళని చూసి కూడా నవ్వొచ్చి "మీ విషయమూ నాకు గుర్తుంది. వెళ్ళిరండి" అన్నాడు.

కాని వాళ్ళు కదలలేదు.

"మధ్యాహ్నం కాలేజీకి వెళ్ళినప్పుడే యివ్వాలి నాన్నా వాళ్ళకి డబ్బు!" అన్నాడు రాజేష్ అవసరమనట్టుగా.

"అవున్నాన్నా! సాయంత్రం మీ రెవ్వ డొస్తారో ఏమో! నేను కాలేజీ నుంచి రాగానే గోల్డ్‌స్మిత్‌ని పిలిపించి ఆర్డరివ్వాలి మరి గోల్డ్‌కి ముందే డబ్బివ్వాలిగా?" అంది శైలజ కూడా.

"మరెలాగమ్మా? నే నొచ్చేది సాయంత్రమే గదా!" వాళ్ళ ఉద్దేశమేమిటో అర్థంకాక అడిగాడు శ్రీనివాసరావు

"మధ్యాహ్నమోసారి ఇంటికొచ్చి వెళ్ళండి" అంటూ వంట గదిలోంచి వచ్చింది కమల.

భర్తకి దగ్గరగా వచ్చి చెవిలో చెప్పింది. "ఉదయమే డబ్బు వస్తుందన్నారుగా! మీ రొచ్చేదాకా అంత డబ్బు దగ్గరుండటం మంచిది కాదు!"

భార్య సలహా ఉచితంగా తోచిందతనికి.

"సరే! ఎలాగో వీలు చూసుకొని మధ్యాహ్న మోసారి వస్తాలే. మీరు వెళ్ళండి— టైమైంది!" అని వాళ్ళని సాగనంపాడు.

వాళ్ళ ముఖాల్లో ఫ్లడ్‌లైట్స్ వెలిగి కాలేజికి కాళ్ళు సాగాయి.

* * *

మధ్యాహ్నం పిల్లలందరి భోజనాలయ్యాయి. మోహన్, సునీత స్కూలుకి వెళ్ళారు. రాజేష్, శైలజ తండ్రి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు ఒక పక్క కాలేజికి టైం అవుతున్నా శ్రీనివాసరావు యింకా రాలేదు.

విసుక్కుంది శైలజ "ఏమిటే! కాలేజి టైం అవుతున్నా నాన్న యింకా రాలేదు?" అని

మరికొద్ది నిమిషాలు చూసి యిక ఉండ

బట లేక "అమ్మా నాన్నగారి దగ్గర మనీ తీసుకొని వుంచు లాస్ట్‌పీరియడ్‌లో ఏందుకు లే అంటారు ఒప్పుకోకు! నాకు లాస్ట్ పీరియడ్ లేదు. త్వరగా వచ్చేస్తాను" అని లోపల వున్న తల్లికి బిగ్గరగా చెబుతూ కాలేజికి పరుగెత్తింది.

రాజేష్ మాత్రం కాలేజి పోయినా ఫరవా లేదన్నట్టుగా తాపీగా కూర్చున్నాడు.

కమలకి కూడా ఆశ్చర్యంగా వుంది! 'పిల్లలు కాలేజికి వెళ్ళే టైం తెలుసు కదా! ఏందుకు ఆలస్యం చేశాడబ్బా?' అనుకుంటూ తనూ బయటి గుమ్మం దగ్గరకు వచ్చి ఎదురు చూస్తూ నిల్చుంది.

ఓ పదినిమిషాలు ఎదురు చూసి లోపలికి రావటానికి వెనుదిరిగేటంతలో ఇంటి ముందు జీప్ ఆగిన శబ్దమై వీధిలోకి చూసింది. జీప్ నిండా జనం వున్నారు, భర్తని కూడ గుర్తించింది. ఆలస్యమైంది గనుక ఆఫీసు జీప్‌లో వచ్చాడనుకుంది.

భర్తతోపాటు జీప్ నుంచి అంతా దిగుతుంటే 'వీళ్ళంతా ఎవరు!' అనుకుంది, ఆశ్చర్యంగా. 'ఒక్కడే రాకుండా యింత మందితో వచ్చాడెందుకు? ... ఇదేమిటి! తనతోపాటు అందర్నీ లోపలికి తీసుకొస్తున్నాడు, కొంపదీసి వీళ్ళందరికీ భోజనం పెట్టమనడు గదా' అని ఆమె మరింత ఆశ్చర్యపడుతుండగా, శ్రీనివాసరావుతోపాటు వాళ్ళందరూ యింట్లోకి ప్రవేశించారు.

వచ్చినవాళ్ళు వాళ్ళంతటవాళ్ళే కుర్చీలు లాక్కొని కూర్చుంటూ వుంటే ఆమెకింకా అయోమయంగా వుంది. భర్త పక్కకి వెళ్ళి నెమ్మదిగా "ఎవరండీ వీళ్ళంతా?" అని అడిగింది. అతను పలకలేదు.

అతని ముఖంలో జీవకళ లేదు. ఏ భావమూ వ్యక్తం కావటంలేదు. నిరామయమైన చూపులతో ఏదో కొత్త లోకంలోకి వచ్చినట్టుగా చూస్తున్నాడు.

అతని వాలకం ఆమెకి కంగారు పుట్టించింది.

ఆగంతకులలో గంభీరంగా కనిపిస్తున్న వ్యక్తి, భర్తకి మరో ప్యాంటు తెచ్చివ్వమని ఆమెకి చెప్పి శ్రీనివాసరావుని తొడుక్కున్న ప్యాంటు విప్పమన్నాడు.

దాంతో ఆమెకి ఆందోళన అధికమై ఉద్రేకానికి తట్టుకోలేక భర్తని గట్టిగానే అడిగింది "ఎవరండీ వీళ్ళు! ఏమిటి దంతా?"

శ్రీనివాసరావుకి బదులు ఆ వ్యక్తి సమాధానం చెప్పాడు.

"చూడమ్మా, నువ్వేం కంగారుపడకు. మేము యాంటి కరప్షన్ బ్యూరో -- అంటే అవినీతి నిరోధకశాఖ అధికార్లం. మీ వారు ఆఫీసులో లంచం తీసుకుంటుంటే పట్టుకున్నాం - ఇల్లు సోదా చెయ్యటానికి వచ్చాం. అతనికి ప్యాంటు తెచ్చివ్వు" అని చెప్పి ఇంటిని పరిశీలనగా చూడసాగాడు.

ఆ మాటలు వినగానే ఆమె గుండెలో పిడుగులు పడ్డాయి! కాళ్ళలో వణుకు ప్రారంభమైంది! తడబడుతున్న నడకతో మరో ప్యాంటు తెచ్చి భర్తకిచ్చింది. అతను విప్పిన ప్యాంటును వాళ్ళు స్వాధీనం చేసుకున్నారు.

దుఃఖం ఉబికి వస్తూంటే గాద్గదిక స్వరంతో "ఒరేయ్, రాజా! మీ నాన్నగారి దగ్గరకి రా!" అని ఆర్తితో పిలిచింది తమకి ఆసరా అన్నట్టు.

బయటే నిల్చుని వున్న రాజేష్ ఆ అధికారి మాటలు విన్న మరుక్షణం నుంచే ముచ్చెమటలలో మునిగి తేలుతున్నాడు! ధైర్యం చేసి లోపలికి రాలేకపోయాడు!

"ఆ బీరువా తెరవండి!" ఆదేశించాడా అధికారి.

గజగజ వణికిపోతూంది కమల. ఏడుపు నాపుకోలేకపోతూంది, ఏం చేయాలో తోచక మిన్నకుండి పోయింది.

"మీరు ఆలస్యం చేస్తే లాభంలేదు, త్వరగా తెరవండి!" హూంకరించాడు అధికారి.

తత్తరపాటుతో తాళాలు తీసికెళ్ళి బీరువా తెరిచింది.

అధికారి బీరువా గాలిస్తుంటే గుండెలు కంపించాయి భార్యాభర్తలకి!

అన్ని అరలు వెతికి కొన్ని బ్యాంక్ పాస్ పుస్తకాలు, నగలు బయటికి తీసి వాటి వంక విజయగర్వంగా చూశాడధికారి.

అవి చూస్తూనే గొల్లుమంది కమల!

నగలను పరిశీలిస్తూ వ్యాఖ్యగా అన్నాడు అధికారి "ఏందుకమ్మా, యిప్పుడేడవటం? అవినీతి సంపాదనకి ఆశ పడకుండావే వుండవలసింది!"

పాస్ బుక్‌ల పేజీలు తిప్పిచూస్తూ "ఏమయ్యా శ్రీనివాసరావ్? ఆఫీసులో ఏదో బుకాయించావ్! యీ కొద్ది సంవత్సరాల్లోనే యిన్నివేలకి ఫిక్స్‌డ్ డిపాజిట్లా ... యిన్ని నగలు కూడ చేయించావా - అచ్చంగా నీ జీతం లోంచే?" అని ప్రశ్నించాడు.

అప్పటివరకు చైతన్యరహితంగా నిలబడిన శ్రీనివాసరావు కన్నీళ్ళు కారుస్తూ ప్రాధేయపడ్డాడు

"సార్! భూమి మీద వచ్చే ఆదాయం, దాంతో కష్టం మీద జీతంతో మిగుల్చుకున్నదీ కలిపి పిల్లల కోసం దాచాను సార్! ఆ నగలు దాని పుట్టింటి వాళ్ళు చేయించినవి ... నా ఉద్యోగం వుంటుందో వూడుతుందో! పిల్లలకి అన్నం పెట్టేన వాళ్ళవుతారు! పీటినన్నా





టి వి వి - యమ్మిగనూరు

నత్తివున్నవారు చిన్న పిల్లలతో ఎక్కువగా మాట్లాడితే పిల్లలకు కూడా నత్తి వస్తుందంటారు. నిజమా? నత్తి వంశపారంపర్యంగా సంక్రమిస్తుందా?

చిన్న పిల్లలు పెద్దవారిని అన్ని విధాలా అనుకరిస్తారు గనుక వారితో అస్తమానము "నత్తి"గా మాట్లాడటంవల్ల వారు అదే మామూలుమాట అనుకొని ఆ నత్తిమాటకే అలవాటు పడిపోవటం జరుగుతుంది. అంతే వారికి స్వతహాగా నత్తిరాదు. నత్తి వంశపారంపర్యంగా వచ్చే అవకాశంలేదు.

పి. ఆర్ - ధర్మవరం

నా వయస్సు 25 సం. లు. ఇంకా పెళ్ళికాలేదు. నాకు మూత్రంలో షుగర్ కొంచముగా ఉన్నది. దీనిని నివారించే మార్గం తెలుపండి. నేను పెళ్లి చేసుకొనవచ్చునా? ఎక్కువగా కష్టపడి పనిచేయవచ్చునా?

డయాబెటిస్ ఉన్నవారు ఆహార నియమాలను విధిగా పాటించాలి. ఆహారంలో పిండి పదార్థాలు, చక్కెర మొదలయిన వాటివాడకం తగ్గించాలి.

ప్రతిరోజూ మూత్ర పరీక్ష తనంతట తానుగానే చేసుకొని, ఆ పరీక్ష ఫలితాన్ననుసరించి ఇన్సులిన్ మోతాదును నిర్ణయించుకొని ఇంజక్షన్ రూపంలో తీసుకోవలసి ఉంటుంది. వైద్యుల సలహా ప్రకారం యాంటీ డయాబెటిక్ మాత్రలు వాడవచ్చును.

వివాహానికి డయాబెటిస్ ఏమాత్రం ఆటంకం కలిగించదు. మీరు కష్టపడి పనిచేయటంలో తప్పులేదుగాని ఎక్కువగా అలసట కలుగకుండా చూసుకోవటం అవసరం.

పి. హెచ్ గస్ ఎస్ ఆర్ తెనాలి

మా అబ్బాయి వయసు 7సం.లు. వానికి కాళ్లకి, చేతులకి గజ్జి, దురదలు ఎప్పుడూ ఉంటాయి. పెన్సిలిన్ ఇంజక్షన్‌లు ఇస్తుంటే తగ్గి మరల పది రోజులలో తిరిగి వస్తున్నవి. వీటికి శాశ్వత నివారణకు ఏమి చేయవలెను?

గజ్జి కురుపులనబడే 'స్కేబీస్' ఒక పెన్సిలిన్ ఇంజక్షన్లు చేసినంత మాత్రాన తగ్గే అవకాశం లేదు. ఈ రోగం అకారస్ స్కేబియై అనే క్రిమి వల్ల వస్తుంది. ఈ రోగం పూర్తిగా పోవాలంటే చర్మాన్ని బాగారుద్ది స్నానం చేసిన తర్వాత 20 శాతం బెంజైల్ బెంజొయేట్— ముఖం మినహా శరీర భాగాలంతటికీ పై పూతగా పూయవలసిఉంటుంది. తిరిగి 12గంటల తర్వాత ఇంకొకసారి పూసి, మరలా 12 గంటల తర్వాత స్నానం చేయించాలి. మళ్లీ వారం తర్వాత ఇలా చేయవలసి ఉంటుంది. రోగి వాడే గుడ్డలు, దుప్పట్లు, గలీబులు, మొదలయినవి వేరే ఉంచి వాషింగ్‌సోడాతో బాగాఉడికించి తిరిగి వాడవలసి ఉంటుంది.

వి ఎస్ మ గషు

నావయస్సు 19 సంవత్సరములు, నాకు అప్పుడప్పుడూ రెండు పిరుదులకు మధ్య భాగమున అస్పష్టమైన బుడిపెలాంటిది వస్తూ ఉంటుంది. ఈ బుడిపెనుండి రక్తము కారదు. పిరుదుల మధ్య రాపిడి ఎక్కువయినపుడు బాధగా ఉంటుంది.

ఈ లక్షణం "సెంటినెల్" పైల్స్‌ని తెలియజేస్తుంది. అంటే ఇది చర్మంలో గుద స్థానానికి వెలుపల ఉండే చిన్నకాయవంటిదని అర్థం దీనికి సర్జన్ల సలహా పొంది గిశ్ర, చేయించుకోవలసి ఉంటుంది.

బోనులో పడ్డ ఎలుక

వదిలెయ్యండి సార్!" అంటూ అధికారి కాళ్ళమీద పడ్డాడు.

"ఛఛ! ఇదేంపనయ్యా? జరిగేదేదో జరుగుతుంది. ధైర్యంగా వుండాలి! లేలే!" అంటూ అధికారి అతనిని పైకి లేవదీశాడు.

ఏదో తెలిసి వచ్చినట్లుగా వెంటనే అందుకుంది కమల.

"అవునండీ! పిల్లలకు, నాకు అప్పుడప్పుడు మా పుట్టింటివాళ్ళు పెట్టిన ఏ గ ల ం డీ యివన్నీ! లేకపోతే మా కంత డబ్బెక్కడిది?"

ఆ మాటకి ఫక్కున నవ్వాడు అధికారి.

"అవునమ్మా! మీకు డబ్బెక్కడిదీ! ఈ సోఫాసెట్లు, గాడ్రెజ్ బీరువాలు, డన్‌లప్ పరుపులు, ఫ్రిజ్, టేప్‌రికార్డరు, లక్షాధికార్లు వేసుకొనే యీ కుర్చీలు ... మీ బీదరికాన్నే చాటుతున్నయ్! అలాగే! మీ పుట్టింటివాళ్ళెంత భాగ్యవంతులో, మీ కెన్ని భూములున్నాయో అన్నీ విచారించి మీ వస్తువులు మీకే అప్పగిస్తాం. చెప్పాను గదా కంగారేమీ లేదని, మీరు కాస్సేపు గమ్మునుంటే మా పని పూర్తిచేసుకుంటాం" అని చేతిలో వాటి వన్నిటినీ మరో అధికారి అందించాడు.

అధికారులు రిపోర్టు వ్రాసుకుంటున్నంత సేపూ శ్రీనివాసరావు పోధే గ పగ తూనే వున్నాడు వాటిని వదిలేయమని.

అప్పటికే చుట్టుపక్కల వాళ్ళు చాటు మాటుగా చూస్తున్నారు, ఆ తతంగమంతా అటు పరువూ పోయి, యిటు కూడబెట్టిన డబ్బు, నగలూ పోతున్నాయని వివశురాలై తల గోడకేసి కొట్టుకుంటూ ఏడుస్తోంది కమల.

రాజేష్ కారే కన్నీళ్ళని తుడుచుకుంటూ లోపలికి వచ్చి, తల్లిని వారిస్తూ నిల్చుకున్నాడు దిక్కుమొహంతో.


"ఏమమ్మా? ఇలా అల్లరి చేస్తూ మా పనికి ఆటంకం కలిగించకూడదు, పూరుకో!" అని మందలించాడు అధికారి

మరి కొంతసేపటికి రిపోర్టు పూర్తిచేసి, శ్రీనివాసరావుని సొంత పూచీకత్తు మీద వదిలిపెట్టి వచ్చిన వాళ్ళంతా జీపులో వెళ్ళిపోయారు.

బావురుమంటూ భర్తని చుట్టేసింది కమల!

అప్రతిభుడై వెళ్లినవాళ్ళ వంకే కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు శ్రీనివాసరావు.


బోనులో పడ్డ ఎలుకలా ఉంది అతనిస్థితి!



మనవి

మా కార్యాలయానికి వచ్చి కథలు, కార్టూన్లు యిచ్చేవారుకూడా వాటితో పాటు తగినన్ని తపాలాబిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి.

సం.



వింత వేడుక !

వెస్ట్‌బెంగాల్ బర్ద్వాన్ జిల్లాకు చెందిన కుర్మన్ గ్రామానికి చెందిన ఆటవికులు చైత్ర మాస ఆఖరి దినంలో వో విచిత్రమైన వేడుక జరుపుకుంటారట. ఆ రాత్రి వీరు ఉగ్ర ఈశ్వరుణ్ణి కొలిచి పూజలు చేస్తారట. అర్ధ రాత్రి వేళ ఒంటికి వెలి బూడిద పూసుకుని మెడలో దండలు వేసుకుని, వల్లకాటికి మానవ శిరస్సును చేత్తో పట్టుకు వెళ్తారట. పసిపిల్లాడి దయినా, పెద్ద వానిదయినా శిరస్సును ఖండించి ఆ శిరస్సుకు పసుపు పూసి, బొట్టు పెట్టి ఆ తలను చేత్తో పట్టుకుని, భయంకరంగా డమ్ములు, డోళ్ళు వాయించుకుంటూ వెళ్తారట. ఇంత నవనాగరికం దేశమంతా అల్లుకు పోయిందని అబ్బురపడే యీ రోజుల్లో కూడా యీ ప్రదేశంలో యీ నాటికి ఆ నెలలో ఆ తాండవ రుద్ర నృత్యం యీ రకంగా సాగుతూనే వున్నదట.

సహజత్వంకోసం !

బొంబాయిలో వో సినిమా నిర్మాత దారి దోపిడి దొంగల సీను ఒకటి తన సినిమాకు తీయనెంచి, కొంత మందినా సీనుకు ఎంచుకుని సహజత్వం కొట్టొచ్చినట్టుండడానికి ఆ ముఠా వారిని గుర్రప్పందాల టిక్కట్టు కలక్షను బూత్ మీద నిజంగా పిస్తోళ్ళు, గన్నులు తీసు కుని ఎగబడమని చెప్పారట. దోచింది తన కిచ్చెయ్యమని సలహా యివ్వలేదా !

పోస్టుబాక్సు దొంగ !

తమిళనాడుకు చెందిన పెరియప్ప పిళ్ళై ఆండార్ గ్రామంలో వుండే ఒకే ఒక పోస్టు బాక్సును ఎవరో ఎత్తుకు పోయారట. ఆ వూరిలో ఇహ వేరే తపాలు పెట్టె లేనందువల్ల జనులు విలవిల్లాడి పోయారట. పోయిపోయి పోస్టు బాక్సు పట్టుకు బోయేం చేసుకుంటాడు బాబూ ఆ దొంగ!



రిటయిరయ్యాక రాజకీయాలు !

నేను సినిమాల నుంచి రిటైరయ్యాక నిశ్చయంగా రాజకీయ రంగంలో దిగుతాను. మనిషికి ఏదో ఒక వ్యాపకముండాలి కదా! పైగా రాజకీయాలయితే దేశ సేవ చేయవచ్చు. దేశంతో సంబంధమూ కలిగి వుండవచ్చును అని అన్నారట మళయాళ నటుడు ప్రేమ్‌నజీర్. ఈయన ఐదు వందల యాభయి చిత్రాలలో నటించి ప్రపంచ నటీనట ప్రపంచాన్నే దద్దరిల్లింప చేశారట.

హత్యా ? ఆత్మహత్యా ? !

అడయాంపట్టి (తమిళనాడు) కు చెందిన సామినాధన్ అనే అతని భార్య 37 ఏళ్ళ లక్ష్మికి గత అయిదేళ్ళుగా మాదయ్య అనే అతనితో రహస్య సంబంధం వున్నదట. సామినాధన్ దంపతులకు యిద్దరు పిల్లలూ, ఇద్దరు ఆడపిల్లలూ నట. ఈ సంబంధాన్ని సామినాధన్ ఒప్పుకోక అప్పుడప్పుడు భార్య లక్ష్మితో తగూ పెట్టు కునే వాడట. చివరికి కుదరక భార్యను వదిలేసి ఆ వూరే వదిలేసి కాళప్పనాయకన్ పట్టిలోవుండ నారంభించాడట. మొన్న 18 వ తేదీ లక్ష్మి శవం వురితాడులో వేళ్ళాడుతూ వున్నదట. ఈ విషయం తెలిసిన సామినాధన్ ఆ వూరు వెళ్ళి పోలీసులకు, రిపోర్టు ఇస్తూ, తన భార్యకున్న అక్రమ సంబంధం కూడా విన్నవించాడట. ఇంతకు ఆ లక్ష్మి హత్య చేయబడిందా, ఆత్మహత్య చేసుకున్నదా అన్న విషయం పోలీసులకు తేల లేదట.

పోలీసు స్టేషన్ పై విరుచుకుపడ్డ వానరసైన్యం !

ముజాఫర్‌నగర్ మీద వున్నట్టుండి వానర సైన్యం విరుచుకు పడ్డదట. వూరి పోలీసులంత తైయ్యాని గంతులు వేస్తూ ఆగడం చేస్తున్న ఆ కోతుల నరికట్టడానికి విశ్వయత్నం చేసి, కుదరక, కాల్పులు సాగించారట. అసలాకోతులు ముందో పోలీసు వానిని పరామర్శించి, ఆనక పోలీసు స్టేషను మీద విరుచుకు పడ్డాయట. వాటికి పోలీసుల మీదెందుకంత కోపం వచ్చిందో !

దారుణ హత్య !

తమిళనాడు జలకంటాపురంకు చెందిన కట్టాయనాయకన్ పట్టిలో 21 ఏళ్ళ విజయ అనే అమ్మాయికి 30 ఏళ్ళ మణికి పెళ్ళయి నాలుగేళ్ళయిందట. ఏణ్ణర్ధం కొడుక్కూడా వున్నాడట. విజయ తరుచుగా తన పుట్టింటికి పోయి, రాత్రిళ్ళు అక్కడ గడిపి పొద్దున్నేవచ్చేదట. దీంతో మణికి ఆమె శీలం మీద అనుమానం పుట్టిందట. ఈ అనుమానానికి కొన్ని ఆధారాలు దొరికి, దాంతో అతనికి ఆవేశంవచ్చి, పుట్టింట్లో వున్న తన భార్యను ఏదో సాకుతో తనింటికి పిలిచి, దార్లో కల్లు తాగించి ఆ మైకంలో వుండగా రాళ్ళు పగలేసే అలుగు పెట్టి ఆమె పొట్టలో పొడిచామెను చంపి పారి పోయాడట.

భర్త మరణం - భార్య ఆత్మాహుతి !


తిరునల్వేలిలో 47 ఏళ్ళ మాయాండి నాడార్ చనిపోతే ఆయన భార్య 40 ఏళ్ళ అళగు రతి అనే ఆమె ఆ మర్నాడు 20 వ తేదీన మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకు ఆత్మాహుతి చేసుకున్నదట.

టైపు మిషన్ల దొంగలు !

ఢిల్లీ నగరంలోని దొంగలలో కొందరు వుమ్మడిగా చేరి ఇహ మీద అవీ యివీ దొంగతనం చెయ్యరాదనీ, కేవలం టైపు మిషన్లే దొంగిలించాలనీ, అవీ ప్రభుత్వ ఆఫీసులలో నుంచి మాత్రమే ననీ ఒట్టేసుకున్నారట. తత్ఫలితంగా వారు లక్షా డెబ్బయి వేల కిమ్మత్తు చేసే 32 టైపు మిషన్లు కాజేశారట.


ఆఘాయిత్యపు పెళ్లి కొడుకు !

ఢిల్లీలో మంగళ వాద్యాలతోనూ, పరివారం తోనూ యధాశాస్త్రం గుర్రం మీద వూరే గింపుతో పోతున్న వో పెళ్ళి కొడుకు మధ్యమార్గములో తన ఆజన్మ విరోధిని చూసి, ఎగిరి గుర్రం మీంచి దుమికి, చేతిలోని కత్తితో ఆ విరోధినొక్క పోటు పొడిచాడట. ఈ సందర్భంగా అతని పట్టుకున్న పోలీసులు ఆ శుభముహూర్తం అయ్యే వరకూ అతన్ని వదలి, మూడు ముళ్ళు పడగానే అరెస్టు చేసి, పట్టుకు చక్కా పోయారట. పోరా మరి !



దేవుడా! చట్టానికి కళ్లివ్వు!

కుమారి ఎ.వి. శేషారత్నం



యువరానర్ !'

డిఫెన్స్ లాయర్ గర్వంగా గొంతు సవరించుకున్నారు కోర్టునిండా కిట కిట లాడుతూ ఇసకవేస్తే రాలనంత జనం. ఊపిరి బిగబట్టి వింటున్నారు ప్రేక్షకులంతా.

'ముద్దాయి సాగర్ నిర్దోషి అని చెప్పడానికి ఈ ఒకే ఒక్క పాయింటు చాలు.'

జడ్జితో సహా కోర్టంతా ఊపిరి పీల్చడం మరిచిపోయింది. అందరి చెవులూ నిక్కబొడుచుకొని డిఫెన్స్ లాయర్ వైపే ఉన్నాయి.

ఈ కేసు మొదట్నుంచీ ఇంట్రస్టింగ్‌గానే ఉంది. పాతికేళ్ళ స్త్రీని మానభంగం చేసి దారుణంగా హత్య చేసాడని సాగర్ పై ఆరోపణ బలమైన సాక్ష్యాధారాలతో.

"నేను నిర్దోషిని, నాకీ హత్యతో సంబంధం లేదు" – ఎన్ని ప్రశ్నలేసినా ముద్దాయి సాగర్ నోటి నుండి అదొక్కటే మాట.

ప్రత్యక్ష సాక్షుల కధనం పకడ్బందీగా ఉంది సాగర్ కెటూ ఉరిశిక్ష తప్పదనుకుంటున్నారంతా ఇటువంటి సమయంలో, కేసు ముగుస్తున్న సమయంలో డిఫెన్స్ లాయర్ మాటలు పెద్ద సంచలనాన్ని కలిగించాయి కోర్టులో.

అమూల్యకి చెమటలు పోసేసాయి. సాగర్ వైపు చూడానికి భయం వేసింది. తను చేసింది తప్పు కాదు కదా! అతని ప్రాణం నిలబెట్టేందుకు తనకు మిగిలిన ఆయుధం ఇదొక్కటే అదే నా ఆఖరి క్షణంలో తన మెదడులో మెరిసింది.

అంతే! లాయర్ వద్దకి పరిగెత్తింది. ఆయన తెల్లబోయాడు

కానీ సాగర్ నెదుర్కోవడం ఎలా?

ఈ దెబ్బతో సాగర్ నిరపరాధి అని నిరూపించబడక తప్పదు. కానీ సాగర్ మొహం చూడడం ఎలా?

"అమూల్యా! ఇంతకంటె నన్ను ఉరి కంబం ఎక్కనిస్తేనే సంతోషించే వాడినికదా! పరువు పోయాక బ్రతికి ఏం లాభం? ఎంత పని చేసావు అమూల్యా! నీ మాంగల్యం చూసుకున్నావ్ గానీ నా పరువు ఆలోచించలేకపోయావా?" – సాగర్ మొహం కప్పుకుని భోరుమంటున్నట్టు భావన

అందుకే కోర్టులో అతనికేసి చూడలేకపోతోంది.

'కోర్టువారనుమతిస్తే ముఖ్యమైన ఆ పాయింటు చెప్పగలను.

కోర్టు అనుమతించింది.

'హంతురాలిని అంటే భావనను ముద్దాయి మానభంగం చేసి చంపినట్టు కదా ఆరోపణ, కాని ముద్దాయి సాగర్ మానభంగం చెయ్యలేదనడానికి ముఖ్యమైన కారణం ...

అందరికీ టెన్షన్ పెరిగిపోతోంది

'ముద్దాయి సాగర్ ఇంపొటెంట్.' సంసార జీవితానికి పనికిరాడు. ముద్దాయి ఫామిలీ డాక్టర్ సాక్షి'

ముద్దాయిపై కేసు పెట్టిన మున్సబు బృందం కళ్ళు పలి కాయల్లా తెరుచుకుపోయాయి. జడ్జిగారు ఊపిరి పీల్చడం మానేసారు.

ప్రేక్షకుల్లో ఒక్క క్షణం – సూది పడితే వినిపించేంత నిశ్శబ్దం. సాగర్ గొంతు నుండి పీలగా వినిపించింది ఎవరికీ వినిపించనంత నెమ్మదిగా 'అమూల్యా!' అని.

అమూల్య నిటారుగా అయింది దుఃఖోద్వేగాన్ని ఆపుకోలేకపోయింది కోర్టంతా మరునిమిషం గుసగుసలతో నిండిపోయింది.

అవమానంతో ఎర్రబడిపోయిన ముఖం - సాగర్ ముఖం చూడలేక తల దించుకున్నారు జడ్జి సుందరలాల్.

* * *

'అంకుల్ అయిపోయిందంకుల్! అంతా అయిపోయింది' – రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని రోదిస్తున్న అమూల్య తలపై నిమిరారు సుందరలాల్.

'నా చేతులతో నేనే మరింత బిగించాను వారి ఉరి తాటిని.' – కదిలి కదిలి ఏడుస్తోంది అమూల్య సుందరలాల్ కళ్ళు చెమర్చాయి.

'అంకుల్! వారికి ఉరి తప్పదా? నన్ను కూడ చంపెయ్యండి అంకుల్!'

'ఊరుకోమ్మా అమూల్యా! మన చేతుల్లో ఏముంది అంతా దైవలీల. ఆ నాడు డిఫెన్స్ లాయరు మాటలకు నేనూ చకితుడినయ్యాను. సాగర్‌కి అవమానకరమైన విషయమైనా ఒక నిరపరాధి రక్షించబడతాడు కదా అని ఎంతో సంతోషించాను. కాని డాక్టర్ సాక్ష్యం విని ప్రక్కలో బాంబు పేలినట్టయింది.'

'నాకిప్పుడర్థమయింది అంకుల్, హ

దేవుడా! చట్టానికి కళ్ళియ్యి!

ఈజ్ ఎ రియల్ లవ్వర్ నాకోసం ఎంత త్యాగం చేశాడో తెలిసింది అటువంటి త్యాగమూర్తికి నేనెలాంటి ప్రతిఫలమిచ్చానో చూశారా?

అమ్మా నాన్న లక్ష్యం లేకుండా నేను పెళ్ళి చేసుకుంటున్నందుకు అతడు భయపడలేదు. కాని ఇప్పుడు సాగర్ మొహం ఎలా చూడను అంకుల్?

మా పెళ్ళయి ఐదేళ్ళయింది, పిల్లలంటే నాకు విపరీతమైన ఇష్టం, కానీ సాగర్ కదేం పట్టలేదు తల్లిలేక తన తమ్ముళ్ళను చెల్లెళ్ళను చూపి 'వీళ్ళే మన పిల్లలు' అనేవాడు, నీ కంతగా సరదా తీరకపోతే 'అనాధాశ్రమాల్లో బోలెడు పిల్లలు, ఎవరినైనా పెంచుకుందామనేవాడు!

'ఊరివాళ్ళ పిల్లలు మన పిల్లలెలాగవుతారు? పదండి డాక్టర్ దగ్గరకి వెడదాం' అనేదాన్ని.

'అంటే నా మీద నమ్మకం లేదా'-కోపం వచ్చేది సాగర్‌కి

అతని కోపానికి భయం వేసినా పిల్లలమీద నాకుగల మమకారం నన్నూరుకోనివ్వలేదు. సాగర్ కిష్టం లేకపోయినా డాక్టర్‌ని సంప్రదించి తీరాలని పట్టుబట్టాను. కానీ నాకేం తెలుసు అతని మరణానికి అప్పటి మంచే విత్తనం వేశానని?

నల్లబడిపోయిన మొహంతో అవమానాన్ని దిగమింగుతూ నా చేతిలో రిపోర్టు - డాక్టర్ రిపోర్టుంచాడు సాగర్

నాకు కళ్ళు చీకటు కమ్మాయి, మూడు గంటల వరకూ స్పృహ రాలేదు నాకు.

'ఆక్సిడెంట్‌లో వెన్నెముక దెబ్బతిన్న సాగర్‌కి...'

'అంతే నాకు ప్రపంచం లేదు, బిడ్డల మీద నాకున్న మమకారం, కోరిక నాలోనే అణగారి పోయాయి అలా.

సాగర్ నాకెందుకూ దూరంగా ఉంటున్నాడో అర్థం చేసుకున్నాను. నాగార్జునసాగర్‌కి వెళ్తూ ఇద్దరం ఆక్సిడెంట్‌కి గురయ్యాం. భగవంతుడంతకన్న నా ప్రాణం తీసుకుంటే పోయేది. జీవితాంతం గొడ్డాలుగా బతకమని నా నుదుట వ్రాసాడు' అనుకున్నానే గాని ఆ రాతకు నేనే కారకురాలినని ఆ నాడు

తెలియలేదు. మాతృత్వానికి నోచుకోని జీవితమొక శాపం!

సాగరెంత ప్రేమగా చూపినా నాలో నాకే తెలియని ఏదో వెలితి ఏర్పడింది 'మోడులా ఎందుకిలా బ్రతకాలో అర్థం కాలేదు. 'భగవంతుడు సాగర్‌కి వేసిన శిక్షను నాకే వేస్తే హాయిగా సాగర్‌ను మరో పెళ్ళికి ఒప్పించి కనీసం అతనయినా జీవితంలో సుఖపడేలా చేద్దును'అనుకున్నాను విన్నిసార్లో? కాని అతని త్యాగం గుర్తించలేక పోయాను.' —హృదయ విదారకంగా ఉంది ఆ ఏడుపు!

*　　*　　*

తల దించుకున్నాడు సాగర్

దయగా చూశారు సుందరలాల్, ఆయన హృదయం ఆర్ద్రమైపోయింది. తను న్యాయానికి చట్టానికి తల అమ్ముకున్న వాడు.

'అమూల్య ఆ రోజు కోర్టులో అలా ... నేను కలలో కూడ ఊహించలేదు సర్! అవమానంతో అక్కడే ప్రాణం పోయినట్లయింది. ఆమెపై విపరీతమైన కోపం వచ్చింది, కాని వెంటనే విపరీతమైన జాలి కలిగింది. నా మెట్నా బిగుసుకున్న ఉచ్చు నుంచి నన్నెవరూ రక్షించలేరని తెలుసు. నేనెటూ తప్పించుకు పోలేనంతగా బిగించాడు మునసబు. పగబట్టిన త్రాచు వాడు మా దురదృష్టం ఇంకా వెంటాడుతుండ బట్టే ఆ ఊరు వెళ్ళాం, ప్రతి విషయంలోను చుక్కెదురే మునసబుకీ నాకూ, డబ్బుతో లొంగదియ్యాలనుకున్నాడు నన్ను. అతను చేసిన అన్యాయాలకు అంతులేదు. ఎందరో కన్నెపిల్లల జీవితాలు కాలరాసాడు. ఎందరి పొలాలో తన ఆస్తిలో కలుపుకున్నాడు అన్యాయంగా. ఎదిరించిన వాళ్ళ ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా గాలిలో కలిపాడు.

కాలసర్పం వంటి వాడని శ్రేయోభిలాషులు చెప్తున్నా నా యువక రక్తం ఊరుకోలేదు. అడుగడుగునా నా సవాల్ భరించలేక పోయాడు. చివరికి ఎలక్షన్లలో ఆ ఊరి యువజన సంఘం నాకు మద్దతు నిచ్చేసరికి నన్ను కాలయముడి కర్పించదల్చుకున్నాడు.

కాని అతడు పన్నిన ఉచ్చులో ఇంతగా చిక్కుకు పోతాననుకోలేదు. నా వాళ్లే నాకు వ్యతిరేక సాక్షులవుతారనుకోలేదు.

భావన-అన్నెం పున్నెం ఎరుగని అమాయకురాలు-వాడు, ఆ నీచుడికీ బలయిపోయిందనే నా బాధ, భావనకి నాకూ పరిచయం ఉంది తప్పితే అంతకుమించి మా కిద్దరికీ ఏలాంటి సంబంధం లేదు.

'అమూల్య ... నాకు పనికి రాకపోయినా నేనంత నీచుడిని కాదు సర్. కాని నా కొక్కటే బాధగా ఉంది. కాని ... నేనే రహస్యమయితే అమూల్యకు జీవితాంతం తెలియకూడ దనుకున్నానో అది ఇంత ఘోరంగా ... మాట పెగలలేదు సాగర్‌కి. గద్గదమైపోయింది కంఠం.

అమూల్యని నేనెంతగా ప్రేమించానో ఎవరికీ తెలియదు. కాని అమూల్య కూడ నన్నెంత గాఢంగా ఆరాధిస్తోందో నాకు తెలిసింది ఆ నాడు కోర్టులోనే. నా ప్రాణం కోసం నా సాహచర్యం కోసం తన పరువును కూడ త్యాగం చేస్తున్నానని ఆ నాడు గుర్తించి ఉండదు!

'సాగర్! అమూల్యకి అబద్ధం ఎందుకు చెప్పావు?— అదే నువ్వు సంసారానికి పనికి రానని...' ఆ పైన మాటాడలేక పోయారు జడ్జిగారు.

ఒక్కక్షణం జవాబివ్వలేదు సాగర్.

''అమూల్యకోసమే సర్, ఆమె నా ప్రాణం. ఆమె మనసుకి కష్టం కలిగితే నేను భరించలేను. కాని పిల్లల కోసం అమూల్యపడే తాపత్రయంచూస్తే నిజం నా నోటి వెంబడి ఎప్పుడు వచ్చేస్తుందోనని ఇంటికి రాకుండా తప్పించుకున్న రోజులున్నాయి. కాని 'డాక్టర్ దగ్గరకి వెళదాం' అనే అమూల్యని ఎన్నాళ్ళు ఆపగలను కాని డాక్టర్ దగ్గరకెళ్తే నిజం తెలిసి అమూల్య తట్టుకోగలదా?''

'ఏమిటా నిజం?'

'నాగార్జున సాగర్ ఏక్సిడెంట్‌లో దెబ్బ తిన్నది అమూల్య గర్భకోశం సర్'

మ్రాన్పడిపోయారు జడ్జిగారు.

'అవును సర్! ఆమె గర్భవతి కాకూడదన్న విషయం తెలిసి నేనెంతో క్రుంగిపోయాను. కాని ... అమూల్య బలవంతంతో డాక్టర్ దగ్గరకెళ్తే ...' ఆమె తట్టుకోలేదు నాకు తెలుసు.

అందుకే ఆమెకి శాశ్వతంగా నిజం తెలియకుండా ఉండేందుకు దొంగ రిపోర్టు సృష్టించాను. అమూల్య పరిస్థితి, మనస్థితి తెలిసికున్న డాక్టర్ అంగీకరించారు అప్పట్లో.

మొన్న కోర్టులో ఆమె చెప్పింది అదే, కాని ...

కన్నీరు ఆగలేదు సుందరలాల్ గారికి.

'సాగర్! అపూర్వమైన జంట బాబూ మీ యిద్దరిదీ. భగవంతుడే పక్షపాతంతో ఓర్వలేకపోతున్నాడు. నిజంగా మీ కన్యాయమే జరుగుతోంది. అమూల్యకే సంగతి, ఈ

నిజం తెలిస్తే, ఆ నాడు కోర్టులో నిష్ప్రయోజనమైన ఆ విషయం చెప్పేదే కాదు'

'తను సంతానానికి అర్హురాలను కానని తెలిస్తే నాకు మరో పెళ్ళి చేస్తుందని భయపడ్డాను. కాని ఇంత త్వరలో మృత్యువుతో నా పెళ్ళి...'

ముఖం చూపించలేక వెనుదిరిగారు జడ్జిగారు,

* * *

'అంకుల్! మీ చట్టం ఈ త్యాగశీలిని రక్షించలేదా?'

సిగ్గుతో తలదించుకున్నారు సుందరలాల్.

'లేదమ్మా! చట్టానికి చెవులేగాని కళ్ళు లేవు. అన్ని సాక్ష్యాలూ అతనికి వ్యతిరేకంగా వున్నాయి. పైగా మొన్న డిఫెన్సు లాయర్, డాక్టర్ చెప్పిన విషయాలవల్ల భార్యకి తెలియకుండా భావనతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టు మరీ ఋజువయింది. పైగా అంత క్రూరమైన హత్య నేనెప్పుడూ వినలేదు.'

'అంకుల్! మీ చట్టంవల్ల అమాయకుల ప్రాణాలు ఇలా బలి కావల్సిందేనా? నాన్నగారి స్నేహితుడిగా నాకీ సాయం...'

సమాధానం చెప్పలేనట్టు ముఖం తిప్పుకున్నారు జడ్జిగారు. 'ఒక నిరపరాధిని హత్య చేస్తున్న చట్టానికి శిక్ష నేను వేస్తానంకుల్!'

* * *

జైలులో తెల్లారింది. సాగర్ బ్రతుకు కూడా తెల్లారబోతోంది మరో గంటలో.

'ఉద్దేశపూర్వకంగా దారుణమైన పగలో భావనను క్రూరంగా హత్య చేసిన కారణంగా ముద్దాయి సాగర్‌కి సెక్షన్ 302 ఐ పి సి. ప్రకారం ఉరిశిక్ష విధించడమైనది.'— జడ్జిగారి తీర్పు చెవిలో గింగురుమంటోంది. అమూల్య కోర్టులోనే స్పృహ తప్పి పడిపోయింది.

కోర్టంతా గోల గోలయిపోయింది.

వైరాగ్యంగా నవ్వుకున్నాడు సాగర్.

నిన్న సాయంత్రం అమూల్యని పట్టలేక పోయాడు. జన్మ జన్మలకీ వియోగం భరించలేని వారిలా చేతులు పట్టుకునే కూర్చున్నారు జైలర్ హెచ్చరించేదాకా.

'అంకుల్‌కి కూడా దయలేకపోయిందండీ'—అమూల్య నోటికి చెయ్యి అడ్డు పెట్టాడు.

'తప్పు అమూల్యా! ఆయన దోషం ఏమీ లేదు. చట్టానికి అమ్ముడుపోయినవాడాయన. ఆ స్థానంలో మరెవరున్నా ఆఖరికి నా తండ్రి వున్నా చేయగలిగిందేం లేదు కాని నా కొక్కటే తృప్తి మన డాక్టర్ అబద్ధం చెప్పలేదు'

'కాని అతను నేను కలిసినప్పుడు...'

'అమూల్యా! మనం అతన్ని కలుసుకున్న మరో గంటకే నన్నిక్కడ కలిసాడు నా ఇష్టంమీదే కోర్టులో నిజం చెప్పాడు'

'ఆ!..'

'టైమయిపోయింది, మీరింక వెళ్ళాలి'— జైలర్ హెచ్చరికతో ఆఖరి వీడ్కోలు చెప్పింది అమూల్య. నోటితో చెప్పలేని ఎన్నో భావాలు ఆ యిద్దరి కళ్ళల్లో— ఊహకందని భావాలు.

* * *

'మిస్టర్ సాగర్!' — ఎదురుగా జైలు సూపరింటెండెంట్. ఆర్ ఎమ్ ఓ

'బ్లాక్ వారంట్ వినండి'

ఎలాంటి భావోద్వేగం లేదు సాగర్ ముఖంలో. మౌనంగా— 'మీ తుది కోరిక ఏమిటి?' అడిగారు మేజిస్ట్రేట్

'నా బంధువులెవరినీ చివరికి భార్యను కూడ ఉరి ప్రదేశానికి అనుమతించకండి.'

నల్లని దుస్తులు! నల్లని ఉరికంబం! మృత్యువు నలుపు! చీకటి నలుపు! పాపం నలుపు! పాపిగా పరిగణింపబడే అపరాధికి నల్లని దుస్తులు.

కొయ్య వేదికనెక్కగానే ముఖంపై నల్లని గుడ్డ. అంతా చీకటి.


ఉదయ కిరణాలు లోకానికి పంచుతున్న కర్మసాక్షి సాక్షిగా జీవితానికి కారు చీకటు

జైలు సూపరింటెండెంట్ ఆదేశం అక్షరాలా అమలు జరిగింది ఆ క్షణాన — లైసెన్స్‌డ్ మర్డర్!

ఉరికంబం భోరున విలపించింది పుణ్యాత్ముని మొయ్యలేక. మరో గంటకు మృత్యుబావినుండి బయటకు తీసిన సాగర్ చేతిలో పచ్చబడిపోయిన చేతిలో అక్షరాలు చదివాడు జైలు ఆర్. ఎం. ఒ. "దేవుడా చట్టానికి కళ్ళియ్యి."

* * *

సరిగ్గా అదే క్షణాన, "వదినా! త్యాగశీలే వదినా! మనం జైలుకి వెళ్ళాలి అన్నయ్యని మరి చూడలేం" భోరున ఏడుస్తున్న మరిది రవి, మిగిలిన పిల్లలు కిటికీలోంచి చూసి కెవ్వున అరిచారు 'వదినా' అంటూ లోపల ఏ స్వార్థమూ లేకుండా ఎవరూ విధించని శిక్షను తనకు తానే విధించుకుంది అమూల్య దూలానికి నిర్జీవంగా వేలాడుతూ— తన పసుపు తాడుకి అన్యాయంగా ఉరిత్రాడు బిగించిన చట్టాన్ని నిరసిస్తున్నట్టు!



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర


ఆంధ్రకేసరి 25 వ వర్ధంతి :

1928లో సైమన్ కమిషన్ మద్రాసుకు వచ్చినప్పుడు, ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు కమిషనుకు ఎదిర్చి గుండెలొడ్డిన చోట ప్రకాశం స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయిస్తామని మే 20వ తేదీన రవీంద్ర భారతిలో జరిగిన ఆంధ్రకేసరి 25వ వర్ధంతి సభ ముఖ్య అతిథి ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రాంఅన్నారు. ప్రకాశం గారిపై చలన చిత్రం తీస్తున్న శ్రీ విజయచందర్‌కు, వార్తా చిత్రం సిద్ధపరుస్తున్న శ్రీ గిడుతూరి సూర్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయ ప్రోత్సాహాలుంటాయని ముఖ్యమంత్రి అన్నారు. విరుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం అధ్యయన సంస్థకు మంజూరు చేసిన లక్ష రూపాయల గ్రాంటును విడుదల చేస్తాననికూడా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ వర్ధంతి సభను ప్రకాశం అధ్యయన సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఏర్పాటు చేశాయి. సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ ఐ. రామకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. డాక్టర్ దాశరథి, డాక్టర్ సి.నారాయణరెడ్డి, శ్రీయుతులు ముదిగొండ వీరభద్రమూర్తి, ఓత్సం సత్యనారాయణాచార్య, డాక్టర్ సి. తిరుమలరావు ఆంధ్రకేసరిపై కవితాగానం చేశారు. కుమారి శ్రీ రంగం గోపాలరత్నం భక్తి గీతాలు పాడారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీఅంజయ్య ప్రసంగిస్తూ, తన హయాంలో ప్రకాశంగారి జన్మదినాన్ని గ్రామ స్వరాజ్య దినంగా ప్రకటించామని, కొత్తగా కడుతున్న అసెంబ్లీ హాలుకు ప్రకాశంపేరు పెట్టడానికి నిర్ణయించామని, ప్రకాశంఅధ్యయన సంస్థ ద్వారా ప్రకాశం స్మారక గ్రంథాలయం నెలకొల్పాలని నిర్ణయించామని అన్నారు. శ్రీయుతులు ఈశ్వరరెడ్డి(తాత్కాలిక అసెంబ్లీ స్పీకరు), కొవ్విడి లింగరాజు, భాట్టం శ్రీరామమూర్తి, శ్రీమతి పెన్నుపాటి విద్య (ఎం. పి), ప్రసంగించారు రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ ప్రకాశంగారిపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనం ప్రేక్షకులను బాగా ఆకర్షించింది.

బ్రిడ్జి క్రీడానిపుణుడు

కప్పగంతుల కృష్ణమూర్తి :

క్రికెట్, హాకీల వంటి ప్రేక్షకుల క్రీడకాదు బ్రిడ్జి. క్రికెట్, హాకీల వంటి క్రీడలలో శరీరకమైన అంగ విన్యాసకర విన్యాసాలకు ఎక్కువగా అవకాశం ఉన్నందున ప్రేక్షకులు చూచి ఆనందిస్తారు. బ్రిడ్జి చదరంగంలాగ మేధకు సంబంధించింది. కనుక దానిలో శారీరక చేష్టలకు ఎక్కువగా అవకాశం లేదు. అందువల్ల సామాన్య ప్రేక్షకులు చదరంగాన్నిగాని, బ్రిడ్జినిగాని చూచి ఆనందించలేరు. ఒకపావు జరుపడానికో, ఒకపేక ముక్క వేయడానికో గంటల తరబడి క్రీడాకారుణి మనస్సులో జరిగే మధనను సామాన్య ప్రేక్షకుడు తెలుసుకోలేక విసిగెత్తి పోతాడు. ఈ కారణంగా మేధా ప్రధానమైన బ్రిడ్జి ఆటను కొందరే హర్షించగలరు. అంతేకాక ఈ ఆట హాకి, క్రికెట్‌లాగ క్రీడాకారులకు పెద్ద మొత్తాలు రాబడి కలిగించేదికూడా కాదు. తక్కిన ఆటలే వృత్తిగా గలవారూ ఉన్నారు. కాని బ్రిడ్జినే నమ్ముకుని బతికేవారు మనదేశంలో లేరు. విదేశాలలో ఉన్నారు. అమెరికాలో డల్లాస్ ఏసస్ అనే బ్రిడ్జి జట్టు వుంది. దానికొక గొప్ప పారిశ్రామికుడు పోషకుడు. ఈ జట్టులోని ఆటగాళ్ళకు ఆ పారిశ్రామికుడు నెలకింత గౌరవభృతి ఇచ్చి సంవత్సరంపాటు పోషించాడు. ఆ జట్టు, దానిలోనివారు విడివిడిగాను పెక్కు అంతర్జాతీయ పోటీలలో ప్రథములుగా వచ్చారు. విదేశాలలో ఈ ఆటకు నిరంతర శిక్షకులూ వున్నారు. క్రికెట్, హాకీల లాంటి ఆటలలో పాల్గొని గెలిచే వారికి ఇతర దేశాలోనే కాక మన దేశంలోను పెద్దగా రొక్కం, బహుమతులూ ఉన్నాయి. కాని బ్రిడ్జి ఆటకు ఇలాటి రొక్కం బహుమతులులేవు. ఇలాటి లోపాన్నితీర్చడానికి ఢిల్లీలోని బెన్నెట్‌కోల్‌మన్ కంపెనీ ఆఫ్ ఇండియా బ్రిడ్జి చాంపియన్‌షిప్ రమాజైన్ ట్రాఫీని ఈమారు ఢిల్లీలో ఏర్పాటు చేసి, క్రీడాకారులకు పెద్దమొత్తాన్ని బహుమానంగానిర్ణయించింది. ఇది యుగళ క్రీడ--- పేర్-ఈవెంట్ గనుక, మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 7500లు, మూడవ బహుమతి3500లు, నాలుగవ బహుమతి 1500లు, ఐదవ బహుమతి 800లు, ఆరవ బహుమతి400లు నిర్ణయించారు. బ్రిడ్జి ఆటకు ఇంత పెద్ద మొత్తాన్నిఏర్పాటు చేయడం భారత దేశంలో ఇదే తొలిసారి. ఈ తొలి పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రారంభపు రమాజైన్ ట్రాఫీని గెలిచి 15 వేల రూపాయిల ప్రథమ బహుమతిని సంపాదించింది. ఈ జట్టు (యుగళం) శ్రీయుతులు కప్పగంతుల వెంకటకృష్ణమూర్తి, మినాజుల్‌హసన్ ఉన్నారు. ఈ పోటీ మే 22, 23 తేదీలలో ఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్‌లో జరిగింది. బహుమతులను బెన్నెట్‌కోల్మన్ అండ్ కంపెనీ చైర్మన్ శ్రీ అశోక్‌జైన్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ జట్టు క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ జట్టులోని శ్రీ మినాజుల్‌హసన్ ప్రముఖ న్యాయవాది. వయసు 53సంవత్సరాలు. శ్రీ కృష్ణమూర్తి వయస్సు 30 సంవత్సరాలు, సుప్రసిద్ధ ఆంధ్ర సంస్కృత విద్వత్కవి, శ్రీ కీర్తిశేషులు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ద్వితీయ పుత్రుడు. శ్రీ కృష్ణమూర్తి పది సంవత్సరాలుగా బ్రిడ్జి ఆడుతున్నారు. 1975లో బాంగ్‌కాక్‌లో జరిగిన ఫోర్ నేషన్స్ బ్రిడ్జి ఛాంపియన్‌షిప్ పోటీలో భారత



రవీంద్ర భారతిలో మే 20న జరిగిన ఆంధ్ర కేసరి 25వ వర్ధంతి సభలో ఉపన్యసిస్తున్న శ్రీ కొవ్విడి లింగరాజు, శ్రీయుతులు భాట్టం శ్రీరామమూర్తి, ఎ. ఈశ్వర రెడ్డి, డా॥ సి. నారాయణరెడ్డి, ఐ. కృష్ణంరాజు, ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ గార్లని చిత్రంలో చూడవచ్చు.



శ్రీ కె వి. కృష్ణమూర్తి

నిధిగా పాల్గొన్నారు. 1976లో బొంబాయిలో
న నేషనల్ ఛాంపియన్‌షిప్ ప్రథమ స్థానం
ంచిన జట్టులో శ్రీ కృష్ణమూర్తి ఉన్నారు.
ంవత్సరమే జరిగిన నేషనల్ పెయిర్ ఈవెంట్‌లో
ముడుగా వచ్చారు. ఈ యుగంలో ఇతని
్యమి శ్రీ అశోక్‌కుల్కర్ణి. ఈయన ఇంజనీరు.
7లో కలకత్తాలో జరిగిన ఆల్ ఇండియా
ుషన్ బ్రిడ్జ్ చాంపియన్ షిప్‌లో గెలిచిన
ులో శ్రీ కృష్ణమూర్తి ఉన్నారు. 1978లో
ో జరిగిన నేషనల్ బ్రిడ్జ్ చాంప్‌పియన్‌షి
ఎమ్యాచ్‌లో ప్రథమంగా వచ్చిన జట్టులో
్నరు. 1980లో దుబాయిలో జరిగిన
ర్జాతీయ బ్రిడ్జ్ టోర్నమెంటులోఆడి అక్కడి
ముఖుల, పత్రికల మన్ననలు పొందారు. పెక్కు
ెక మండల, జాతీయ బ్రిడ్జి టోర్నమెంటుల్లో
్యకంగా బహుమతులు సంపాదించారు. ఎప్పటి
అంతర్జాతీయ బ్రిడ్జ్ టోర్నమెంటులో
ుడుగా వచ్చి, భారత దేశానికి, ముఖ్యంగా
ధ్రప్రదేశ్‌కు గౌరవం కలిగించాలని కృష్ణ
ర్తి వాంఛితం. ఇది భాగస్వాములతో ఆడే ఆట
ుక సహజీవన భావన బాగా ఏర్పడి, జీవితంలోను
ర్దుబాట్లకు, ఆలోచనకు అవకాశమిస్తుందనిఅతని
భిప్రాయం. ఇది ఛాలెంజింగ్ గేమ్. కనుక బుద్ధికి
పరిశ్రమ ఎక్కువ. గెలుపోటములకు అలవాటయి
జీవితంలో నిజమైన వేదాంతిలాగ ప్రవర్తింప
జేస్తుంది ఈ ఆట— అంటాడు కృష్ణమూర్తి.
బ్రిడ్జ్ ఆటగాళ్లలో గొప్ప రచయితలు, ఆలోచనా
పరులు పలువురున్నారు. విదేశాలలోలాగే మనదేశం
లోను దీన్ని ధనవంతులు బాగా ప్రోత్సహిస్తే, ఈ
క్రీడాకారులు నిశ్చింతగా ఈ ఆటను అభివృద్ధి చేసే
అవకాశం ఉంది. ఈ ఆటలో అదృష్టానికి గాని,
ఛాన్స్‌కుగాని ఆస్కారంలేదు. బుద్ధికి చాల పదును
పెట్టవలసివుంటుంది — అంటాడు కృష్ణమూర్తి.
హైజైన్ ట్రోఫీ సంస్థాపకులు తొలిసారిగాదేశంలో
ద్దమొత్తం ప్రథమబహుమతి పెట్టారు గనుక,
ాలలోలాగే కోచింగ్ ఏర్పాట్లుమున్నగునవికూడా
చేయగలరని ఆశిస్తున్నానని కూడా కృష్ణమూర్తి
శిస్తున్నారు. ఈ ఆట ఒక వ్యసనమై పోయి,
డాకారులను పతితులను చేయదా ? అనడిగాను.

డబ్బు పెట్టి ఆడే వ్యసనానికి దారితీసే ఆటలువేరని, ఇది కేవలం మేధాక్రీడ గనుక వ్యసనం కాదని ఆయన అన్నాడు. కృష్ణమూర్తికి ఇంకా డెబ్బయి సంవత్సరాలు ఎదుట వున్నాయి. ఉజ్వలభవిష్యత్తు కూడా వుంది.

శ్రీరంగదేవరాయల సమాధి :

మహా పురుషుల కాంస్య విగ్రహాల పైన, శిలా విగ్రహాల పైన కాకులు గద్దలు రెట్ట వేస్తుంటే చూడ ఘోరంగా వుంటుంది. మరి అలాటివారి సమాధులను నక్కలు, కుక్కలు తోడి వేస్తుంటే నా మట్టుకు నాకేమో గుండెలను ఎవరో తోడుతున్నట్లుగానే వుంటుంది. తోసుకుని వస్తున్న భారత సంస్కృతి శత్రువులను అరికట్టి వారిని వెనక్కు నెట్టి భారత సంస్కృతిని దక్షిణాపథములో చెక్కు చెరగకుండా నిలిపిన విశాల విజయనగర సార్వభౌములలో చివరి వాడన దగిన శ్రీరంగ దేవరాయల (పరిపాలనకాలం— 1572—85) సమాధికి కలిగిన దుర్గతిచూస్తే ఎవరికైనా దుఃఖం కలుగుతుంది. మైసూర్ పబ్లిక్ వర్క్స్ శాఖలో అసిస్టెంటు ఇంజనీరుగా పని చేసి ప్రస్తుతం బెంగుళూరులో వున్న శ్రీ మద్దిబండ శ్రీనివాస శేషాచార్యులు గారిని ఇటీవల నేను కలుసుకొన్నప్పుడు "తెలుగు వారు ప్రాచీన సంస్కృతి ఎడల గౌరవం కలవారు. పురాతత్త్వ శాస్త్రజ్ఞులు కూడా ప్రాచీన వాస్తు శిల్పాలరక్షణలో శ్రద్ధాళువులుగదా! శ్రీరంగరాయల సమాధి విషయములో ఎందుకింత అశ్రద్ధగా వున్నారు? ఆ సమాధి రాత్రిళ్ళు నక్కలకు, తోడేళ్లకు, పగళ్ళు కుక్కలకు, గాడిదలకు నెలవయింది. పాపం! ఆ చక్రవర్తి ఆత్మ ఎక్కడ ఉందో? అన్నారు దొడ్డ బళ్లాపురం రోడ్డులో పెనుకొండలో ఉంది. పెనుకొండ పౌరులు గాని, పురాతత్త్వ శాఖ అధికారులు గాని, సంస్కృతి పై గౌరవమున్న ఇతరులు గాని దానిని రక్షించడం అవసరం. పూర్వం మహా పురుషుల సమాధులు దేవాలయాలుగా, స్థూపాలుగా పూజలందుకుంటున్నాయి. పతంజలి సమాధియే చిదంబరంలోని నటరాజ దేవాలయమన్నారు. శిఖ్ఖుల స్వర్ణ మందిరం (దర్బార్ సాహబ్) గురునానక్ సమాధి అని, ఔరంగాబాదులోని హుజూర్ సాహబ్ దశమగురువైన గురు గోవిందసింహుని సమాధి అని అంటారు. తాజమహల్, బీబీకా మక్‌బరా సంగతి చెప్పనక్కర లేదు. కృష్ణరాయల సమాధి ఎక్కడ ఉందో మనకు తెలీదు. మనకు తెలిసిన రాజాధిరాజ, రాజపరమేశ్వర శ్రీ రంగరాయల సమాధినైనా మనం భద్రంగా రక్షించుకోవచ్చుగదా!

ఉపశ్రుతి :

ఏంసార్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్‌లో మళ్లీ వాళ్లే వచ్చారే ముఖ్య మంత్రులుగా! అనడిగారొకరు నన్ను. "అవునవును, ఈడ్చు కాళ్ళ, ఏడ్పు మొగం, ఇల్లరికపు టల్లుడు ఈయ నేనండీ—! అన్న సామెతగా" అన్నారు పక్కనున్న ఒక పెద్ద మనిషి.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

సీరియల్స్

28.5.82 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం ఏమంత బాగోలేదు! ఈ వారంతో ముగించిన శ్రీమతి హజారా గారి సీరియల్ 'తార' ముగింపు వరకూ రచనా శైలితో మమ్మల్ని ఎంతగానో ఆకర్షిం చింది.

అక్కరాజు ప్రఫుల్ల చంద్ర, శ్రీమతి రామ శకుంతల, ఎల్. సత్యనారాయణరావు, రఘు, ఫణి, నాగమణి, శ్రీదేవి (ధర్మవరం)

* * *

28—5—82 శాంతికృష్ణ ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక లోని తార సీరియల్ ముగింపు చాల బాగుంది. రచయిత్రి శ్రీమతి హజారా గారికి నా అభినందనలు.

డి. ఆర్. లక్ష్మి (ఇచ్ఛాపురం)

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన తార సీరియల్ 1948వ సంవత్సరములో జరిగిన పోలీసు దమనకాండ గురించి ఏమాత్రము తెలిసిన వారికైనను హృదయము కదిలించక మానదు. ఇటువంటి సీరియల్ ఏ పత్రికలోను ప్రచురణ కాలేదని ఘంటాపథంగా చెప్పవచ్చును.

మోటూరు రంగారావు (సిర్పూర్ కాగజ్‌నగర్)

28—5—82 నాటి ముఖచిత్ర కృష్ణ చాల అందముగా, చూడముచ్చటగా తార సీరియల్ ఇంత త్వరగా అయిపో అనుకోలేదు. చాలా బాగా వున్నది. ర శ్రీమతి హజారా గారికి నా ధన్యవాదాలు.

సి. రాజేశ్వరి (నందికొట్కూ

* * *

ఈ వారం 28.5.82 ఆంధ్ర సచి పత్రికలో 'తార' సీరియల్ మేమూహించని రీతిలో ముగిసి పో యింది. చదివామన్న తృప్తి మిగిల్చింది. తార, పాత్రలు చాలాకాలం వరకు మరువలేం.

జి. శివశంకర్‌రావ్ (గొల్లప్రో

కథలు

28.5.82 సంచిక సర్వాంగసుం ఉంది. ముఖచిత్రం ఆకర్షణీయంగా కదలలో ది బెగ్గర్స్ సందేశాత్మకంగా రచయిత మిత్రర్ గారికి మెనీ మెనీ థాం

వెల్లంకి అన్నాప్రసాద్, శేఖర్, రవి, (కలవపా

* * *

28.5.82వ తేదీ "శాంతికృష్ణ" ముగా వెలువడిన ఆంధ్ర సచిత్ర వారప కేవిస్వేగారు వ్రాసిన "రాయి" కథ చాలా బ రచయితగారికి మా ధన్యవాదాలు,

కడియాల సుభద్ర, నూతలపాటి పద్మ (మం

* * *

28.5.82 నాటి పత్రిక శాంతికృష్ణ చిత్రం సహజంగా ఉంది.

నావిగాద కంస్లెంటు రాయూరా దీన్ బాగుంది. కొత్త పరవడిలో సాగిన ఆలోచింపజేసేదిగా ఉంది.

కడియాల చంద్రుడు (మహబు

విజ్ఞప్తి

మేము మా అభిమాన నటుడు ఎన్. టి గారి 60వ జన్మదినోత్సవ సందర్భంగా ఆ టి. ఆర్. ఫ్యాన్స్ అసోసియేషన్స్ డైరీ ప్ర నాము. దీనిని అందరికి ఉచితముగా పంప కావలసినవారు తపాలాఖర్చుల నిమిత్తం 5 పోస్టు స్టాంపులను క్రింది చిరునామాకి పొందవచ్చు.

డా. ఎన్. టి. ఆర్ ఫ్యాన్స్ అసోసియే బి. సమ్మయ్య, ఫాన్‌షాప్ అండ్ బుక్ (పి.ఒ) జ్యోతినగర్—505215, ఎన్.టి.పి.సి. కాలనీ, కరీంనగర్ (జి.)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao St., Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.